సమావేశము – III
వాల్యూము – II
నెం.2

వెల : రూ. 9–50
18 మార్చి, 2015
బుధవారము,
(శక సం. 1936,
ఫాల్గుణం – 27)

# తెలంగాణ శాసన పరిషత్ కార్యకలాపాలు

## అధికార నివేదిక

### విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వా(గూప సమాధానములు | ... | 1 |
| 2. | ప్రత్యేక ప్రస్తావన | ... | 14 |
| 3. | ప్రభుత్వ ప్రతిపాదనలుః | ... | 17 |
| | 1. “ 2015-2016: ప్రభుత్వ లెక్కల సమితి, ప్రభుత్వ అంచనాల సమితి మరియు ప్రభుత్వ రంగ సంస్థల సమితి సభ్యులుగా నలుగురు సభ్యుల చొప్పున ఎన్నుకొనుట” – గురించి | ... | 17 |
| 4. | ప్రకటన | ... | 18 |
| | 2. “ 2015-2016: ప్రభుత్వ లెక్కల సమితి, ప్రభుత్వ అంచనాల సమితి మరియు ప్రభుత్వ రంగ సంస్థల సమితి సభ్యులుగా నలుగురు సభ్యుల ఎన్నిక షెడ్యూల్” – గురించి | ... | 18 |
| 5. | ప్రభుత్వ తీర్మానం | ... | 18 |
| | “కొత్తగా ఏర్పడిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు హైదరాబాదులోని ఉమ్మడి హైకోర్టు న్యాయస్థానాన్ని తక్షణం విభజించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుట” – గురించి | ... | 18 |
| 6. | 2015-2016 సంవత్సరపు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చకు ఆర్థిక మంత్రి సమాధానం | ... | 18 |

# తెలంగాణ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | ః | శ్రీ స్వామిగౌడ్ |
| డెప్యూటి ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | ః | డా.వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి యస్. నాగమణి |

*****

# తెలంగాణ శాసన పరిషత్తు

## అధికార నివేదిక

## (మూడవ సమావేశము – ఎనిమిదవ రోజు)

## బుధవారము, మార్చి 18, 2015

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

మిస్టర్ ఛైర్మెన్ : నమస్కారం. ప్రశ్నోత్తరాల సమయం. ప్రశ్న నెం.573.

### నిజామాబాద్ జిల్లాలో ట్రామా కేర్ సెంటర్ల ఏర్పాటు

ప్రశ్న నెం.573 (30) సర్వశ్రీ ఉల్లోళ్ళ గంగాధర్ గౌడ్, బోడకుంటి వెంకటేశ్వర్లు ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా;

(అ) జాతీయ రహదారులపై ప్రమరాదాలకు గురైన పేషెంట్ల సహాయానికి రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ట్రామా కేర్ సెంటర్ల జిల్లా వారి వివరాలేమిటి ;

(ఆ) ఈ కేంద్రాలను ఏర్పాటు చేయడం కోసం నిర్దిష్టపరిచిన నియమాలేమిటి ;

(ఇ) నిజామాబాద్ జిల్లా గుండా వెళ్లే 44వ జాతీయ రహదారిపై ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన ట్రామా కేర్ సెంటర్ల సంఖ్య ఎంత?

గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ సి. లక్ష్మారెడ్డి.

(అ) (4) ట్రౌమా కేర్ సెంటర్లను నిజామాబాద్ జిల్లా కామారెడ్డి ఏరియా ఆసుపత్రి, మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రి, ఆదిలాబాద్‌లోని రిమ్స్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులలో ఏర్పాటు చేయడమయింది.

(ఆ) జాతీయ/రాష్ట్ర రహదారులపై దిగువ పేర్కొన్న నియమాల ఆధారంగా సౌకర్యాలను గుర్తించడమవుతుంది.

– రెండు రాజధాని నగరాల అనుసంధానం.

– రాజధాని నగరాలు కాకుండా ప్రధాన నగరాల అనుసంధానం.

– ఓడరేవుల నుండి ప్రధాన నగరాల అనుసంధానం

– రాజధాని నగరంతో పాటు పారిశ్రామిక టౌన్‌షిప్‌ల అనుసంధానం.

(ఇ) ప్రస్తుతం ఎటువంటి ప్రతిపాదనలు లేవు.

శ్రీ ఉల్లోళ్ళ గంగాధర్ గౌడ్ (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, నేను మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యంగా మా నిజామాబాద్ జిల్లా, జాతీయ రహదారి నెం.44 మీద నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. సరైన వైద్యం, సకాలంలో అందకపోవడం వల్ల, గాయపడిన వారు చనిపోవడం కూడా జరుగుతున్నది. ముఖ్యంగా బసవాపూర్ నుండి బాల్కొండ వరకు ప్రమాదాలు జరుగుతున్నాయి. కామారెడ్డి లో ట్రామా కేర్ సెంటర్ ఉన్నమాట వాస్తవమే. ఇందర్‌వాయిలో ఉన్న ట్రామాకేర్ సెంటరును గత ప్రభుత్వం అన్యాయంగా నిజామాబాద్ జిల్లాకు తరలించడం జరిగింది. ఈ హైవే మీద కామారెడ్డి నుంచి ఆర్మూరు వరకు రోజుకు కనీసం రెండు, మూడు ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. నిజామాబాద్ నుంచి ఇందర్‌వాయి 30 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడిన వారిని అక్కడికి తరలించే సమయంలో, మధ్యలోనే వారు ప్రాణాలు కోల్పోతున్నారు. కాబట్టి ఇందర్‌వాయిలో ట్రామాకేర్ సెంటరును ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ప్రమాదం జరిగిన వారిని తక్షణమే ట్రామా కేర్ సెంటరుకి తరలించినట్లయితే వారు బ్రతికే అవకాశం ఉంటుంది. అదే విధంగా అక్కడ నవయుగ వారి టోల్ ప్లాజా ఉంది. వారి దగ్గర మంచి

సదుపాయాలు, వసతి కూడా ఉంది. అక్కడ డాక్టరు ఉండటానికి నివాస వసతి నిర్మించడం జరిగింది. టోల్ ప్లాజా దగ్గర ట్రామా కేర్ సెంటరుని పెడితే, వారు వసతులు కల్పించడానికి అంగీకరించారు. కేవలం ఒక నలభై, ఏభై లక్షల వ్యయంతో మనం అక్కడ ట్రామా కేర్ సెంటరుని నడిపించుకునే అవకాశం ఉంది. కాబట్టి ఈ విషయాన్ని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. నిజామాబాద్‌లో కూడా సరైన వైద్య సౌకర్యాలు లేవు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత అక్కడి ఆసుపత్రిని మెడికల్ కళాశాలకి అప్పగించారు. ఇప్పుడు కనీసం ఇందర్‌వాయిలో, ప్రస్తుతం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు కూడా లేని పరిస్థితి ఉంది కాబట్టి, ట్రామా కేర్ సెంటర్‌ని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. గతంలో ముఖ్యమంత్రిగారు సమీక్ష జరిపినప్పుడు, అధికారులను ఈ విషయంలో ఆదేశించడం జరిగింది. సూత్రప్రాయంగా ఆమోదం తెలియచేయడం జరిగింది కాబట్టి, ఈ విషయంలో చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, దురదృష్టకరం. ఈ రోజు పొద్దున్నే రోడ్డు ప్రమాదంలో నల్గొండలో ఐదుగురు మరణించడం జరిగింది. ప్రధానంగా వరంగల్లు హైదరాబాద్ హైవే మీద మొన్ననే రఘునాథపల్లి దగ్గర ప్రమాదంలో ఎనిమిది మంది చనిపోవడం జరిగింది. కావున తమరి ద్వారా మంత్రివర్యులకి విజ్ఞప్తి చేస్తున్నది ఏమిటంటే జనగామలో ఒక ట్రామా సెంటరుని ఏర్పాటు చేసే ఆలోచన ఉన్నదా అని అడుగుతున్నాను.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు(స్థానికసంస్థలు-హైదరాబాద్) : అధ్యక్షా, నేను అనుకుంటాను బహుశా మంత్రిగారు తమ జవాబులో వారి జిల్లా ఆసుపత్రి గురించి చెప్పి ఉంటారు. నిజామాబాద్, ఆదిలాబాద్ ఇవన్నీ జిల్లా ఆసుపత్రులు. ట్రామా సెంటర్లనేవి జిల్లా కేంద్రంలో కాదు, హైవేలకి దగ్గరలో ఉండాలి. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలు కాబట్టి, accessibility ఉండాలనే ఉద్దేశ్యంతో, ఈ ట్రామా సెంటర్లని హైవేలకి సమీపంలో ఏర్పాటు చేస్తారు. ఈ ట్రామా సెంటర్స్ ఉన్న చోట కూడా నిపుణులైన వైద్యులు ఉండాలి. ఎంబిబిఎస్ డాక్టర్లు ఉంటే సరిపోదు. A doctor has to undergo training specially for Trauma Centres. ఇంకొక విషయం. అక్కడ డాక్టరుంటే అనస్థీషియన్ ఉండడు, అనస్థీషియన్ ఉంటే ఫిజీషియన్ ఉండడు. ఫిజీషియన్ ఉంటే ఆర్థోసర్జన్ ఉండడు. న్యూరో సర్జను కూడా ఉండాలి. అందుకని ఖచ్చితంగా ట్రామా సెంటర్నుని పెట్టి, దానిని అభివృద్ధి చేయాలి. సపోర్టింగ్ స్టాఫ్‌ని ఇవ్వాలి, నిధులు కేటాయించాలి. ఈ విషయాలపై చర్య తీసుకోవలసిందిగా నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సి. లక్ష్మారెడ్డి (ఆరోగ్య శాఖామాత్యులు): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ట్రామా సెంటర్లు ఏర్పాటు చేయడం అనేది చాలా అత్యవసరం. నిజానికి ప్రతిరోజూ ఏక్సిడెంట్లు జరుగుతూ ఉండడం మనం ప్రతి రోజూ చూస్తున్నాం. నేను చెప్పినవి ఆసుపత్రులు కావు. ప్రభాకర్ గారు చెప్పిన విషయం గురించి చెప్పేది ఏమిటంటే కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసినవి, గత ప్రభుత్వం పట్టించుకోక పోవడం వల్ల, పెండింగ్‌లో ఉన్నాయి. అవి ఇప్పటికి నిర్మాణ స్టేజీలో మాత్రమే ఉన్నాయి. పూర్తి కాలేదు. అన్ని రహదారులు, ముఖ్యంగా ఎక్కువ ప్రమాదాలు జరిగే చోట్ల ట్రామా సెంటర్లని నెలకొల్పాలన్నది మా ప్రభుత్వం యొక్క ఆలోచన. 108 Services ప్రస్తుతం 337 నిర్వహించ బడుతున్నాయి. ఈ సేవలను 506కి పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. అన్ని రహదారుల పైన ట్రామా సెంటర్లని నెలకొల్పడానికి చర్యలు తీసుకుంటాము. కామారెడ్డి, నిజామాబాద్‌లో ఇంకా నిర్మాణం పూర్తి కాలేదు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ (శాసనసభ నియోజకవర్గం) : ఛైర్మన్ ద్వారా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారిని కోరేదేమంటే కామారెడ్డిలో ట్రామా సెంటర్ మీ ప్రభుత్వమే మంజూరు చేసినారని మీరు చెప్పారు. అవునూ, మా ప్రభుత్వమే మంజూరు చేసింది. అక్కడ ప్రాబ్లం ఏమిటంటే భూమి అందుబాటులో లేనందువల్ల, వేరే రెండు చోట్ల స్థలాన్ని గుర్తించినప్పటికీ, కొన్ని సాంకేతిక సమస్యల వల్ల పెండింగ్‌లో పడిపోయింది. అందువల్ల చేయలేక పోయాము. కాని ఏ ప్రభుత్వమైనా ఇది సాధారణమే. మీరు వస్తారు, మేము పోతాం, కాని నేను అనేది వాళ్ళు, వీళ్ళు అనకుండా, కొత్త రాష్ట్రం తెచ్చుకున్నాము. మేము కూడా గత మూడేళ్ళుగా ఉద్యమం చేసాం. మా సొంత ముఖ్యమంత్రితో మేము కలవలేక పోయాము. ఆయన ఇటు నమస్తే పెడితే మేము అటు నమస్తే పెట్టాము. అలాంటి పరిస్థితులలో అభివృద్ధి కుంటుపడిన మాట వాస్తవం. కాబట్టి ఇప్పటికైనా ఈ విషయంలో చర్యలు అవసరం. అవసరమైతే మీ ఛాంబర్‌లో మీటింగ్ ఏర్పాటు చేయండి. నేను కూడా వస్తాను. నా దగ్గర ఉన్న సమాచారం మీకు అందచేస్తాను. అధికారులను కూడా పిలిచి మాట్లాడండి. ఎలా చేయగలుగుతాం, ల్యాండ్ ఎక్కడనుంచి తీసుకుందాం వంటి విషయాలు పరిష్కరించాల్సి ఉంటుంది. పక్కన ఒక హాస్పిటల్ ఉంది. దాన్ని acquire చేసి, దీనికి ఇవ్వగలుగుతావూ, ఏం చేస్తే బాగుంటుందనే దానిపై, దయచేసి, మీరొక మీటింగ్ పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఫారూక్ హుస్సేన్ (నామినేటెడ్) : మంత్రిగారిని కోరేది ఏమిటంటే చార్మినార్ యునాని హాస్పిటల్‌లో దాదాపు ఆరు

సంవత్సరాల నుంచి ఒక్క సర్జన్ కూడా లేడు. కావాల్సినంత మేరకు నర్సులు కూడా లేరు. అది పాత బస్తీలో ఉన్నటువంటి బీదవాళ్ల హాస్పిటల్. నారాయణగుడాలో ఉన్న యునాని హాస్పిటల్ ఇరవై పడకల హాస్పిటల్. దాన్ని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసే విషయం ఆరు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంది. కెటిఆర్ గారు కూడా ఇక్కడే ఉన్నారు కాబట్టి, ఈ విషయమై పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సి. లక్ష్మారెడ్డి ః అధ్యక్షా, గౌరవ షబ్బీర్‌గారు చెప్పినట్లు కామారెడ్డిలో ట్రామా సెంటరు గత ప్రభుత్వంలో శాంక్షన్ అయి, ప్రస్తుతం పెండింగ్‌లో ఉంది. వారి సూచనలు తప్పకుండా తీసుకుని, అధికారులతో మాట్లాడి, తగు చర్యలు చేపట్టడం జరుగుతుంది. అలాగే ఫరూక్‌గారు ప్రస్తావించిన విషయం, ఈ ప్రశ్నతో సంబంధం లేకపోయినా, గతంలో కాకుండా, ఆరోగ్య విషయంలో ఈ ప్రభుత్వం చాలా శ్రద్ధ తీసుకుంటుంది. ప్రభుత్వ హాస్పిటల్స్‌ని ప్రైవేటు హాస్పిటల్స్ స్థాయికి పెంచి, పేద ప్రజలకు వైద్యం అందించే ఆలోచనలో ఉన్నాము. తప్పకుండా అన్ని రకాల చర్యలు చేపట్టడం జరుగుతుంది అధ్యక్షా.

శ్రీ పాతూరి సుధాకర రెడ్డి (ఉపాధ్యాయుల నియోజకవర్గం–మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్) ః అధ్యక్షా, ఈ రోజు జాతీయ స్థాయిలో ఉత్తమ లక్షణాలతోటి, విశ్వాసంగా, సేవాతత్పరతోటి, అహింసాయుతంగా, ఎంతో చిత్తశుద్ధితో, పద్నాలుగు సంవత్సరాలు పోరాటం నిర్వహించి, అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చి, ఎన్నికలలో గెలిచి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినటువంటి మహనీయుడు, పోరాటయోధుడు అయినటువంటి శ్రీ కె.సి.ఆర్. గారిని ఉత్తమ నాయకుడిగా ఇవ్వాళ దేశమంతా గుర్తించింది అధ్యక్షా. అందుకొరకు మన శాసన పరిషత్తు వారికి ధన్యవాదాలు చెబుతూ, ఒక తీర్మానం చేయవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

## ఎ.పిఎస్.ఆర్.టి.సి. విభజన

ప్రశ్న నెం. 385 శ్రీ పాతూరి సుధాకర రెడ్డి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులు రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది విషయం తెలిపెదరా:

అ) ఎ.పి. పునర్వ్యవస్థీకరణ చట్టం దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విభజనను ప్రతిపాదించడమయినదా?

ఆ) అయినచో ఆ వివరములు.

ఇ) ఎప్పటిలోగా ఆ ప్రక్రియ పూర్తి కాగలదు?

(రవాణా శాఖ మంత్రి శ్రీ పట్నం మహేందర్ రెడ్డి)

అ) అవునండి.

ఆ) వివరాలు . ఎ.పి. విభజన చట్టప్రకారం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది.

ఆర్.టి.సి. బోర్డు సమావేశం తేదీః 15.5.2014 నాడు జరిగిన సమావేశంలో ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.ని విభజించి, ఉమ్మడి ప్రభుత్వానికి పంపింది. అప్పటి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విభజన కొరకు శ్రీమతి షీలాభిడే, ఐఏఎస్, అధ్యక్షతన ఒక కమిటి ఏర్పాటు చేసింది. కమిటి విభజన ప్రణాళికను చర్చించి, తగిన ఆస్తుల సంపకం కోసం తేదీః 27.8.2014న నివేదికను పంపింది. ఆ నివేదిక ఆర్.టి.సి. బోర్డు ఆమోదం పొందవలసి ఉంది. అలాగే షీలాభిడే కమిటి కూడా ఆ నివేదికను పరిశీలించవలసి ఉంది. 1.4.2013 నుండి 1.6.2014 వరకు పద్నాలుగు నెలల అకౌంటును ఆమోదించవలసి ఉంది. తదుపరి బోర్డు సమావేశం జరగవలసి ఉంది.

ఇ) విభజన ప్రక్రియ రెండు నెలలకి పూర్తవుతుందని ఆశిస్తున్నాము అధ్యక్షా.

శ్రీ పాతూరి సుధాకర రెడ్డి ః అధ్యక్షా, దేశంలో ఎక్కడా లేనటువంటి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ మన ఆర్. టి.సి. 1956 కంటే ముందు నిజాం పరిపాలనలో, తెలంగాణ ప్రాంతంలో మన ఆర్.టి.సి. నిర్వహించబడుతూ ఉండేది. అటువంటి మహత్తరమైన సంస్థ, ఉమ్మడి రాష్ట్రంలో నిర్వీర్యమైపోయి, నిధులన్నీ కూడా ఆంధ్ర ప్రాంతానికి తరలించబడి, తెలంగాణ వెనుకబాటుతనం కేవలం ఉమ్మడి రాష్ట్రం యొక్క ముఖ్యమంత్రులు, ఆ ప్రాంతానికి తరలించారనడానికి నిదర్శనమే మన ఆర్.టి.సి. కాబట్టి అందుకొరకైనా మా మంత్రిగారిని కోరేది ఏమిటంటే మొన్న జరిగిన బోర్డు సమావేశంలో defer కావడం చాలా దురదృష్టకరం. ఇంకా మమ్మల్ని ఇబ్బంది పెట్టాలి, తెలంగాణలో privatisation జరిగేటట్లు చూడాలి అనేటటువంటి సంకల్పంతోటే జరుగుతున్నది. ఇంకా రెండు నెలల సమయం అనేది మేము భరించే పరిస్థితిలో లేము. ముఖ్యమంత్రిగారు ఒకవైపు ప్రభుత్వ రంగ సంస్థలను పటిష్టం చేస్తామని చెబుతున్నారు, బలోపేతం చేసే దిశలో నిధులు కూడా విడుదల చేస్తున్నటువంటి పరిస్థితి నేడు కనిపిస్తున్నది. ఒకవేళ ఇప్పుడు విడుదల చేస్తున్న నిధులు కూడా ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నట్లయితే, బోర్డులో వారి ప్రాంతానికి తరలించే అవకాశముంది. అట్లా జరగకుండా తక్షణమే ఈ విభజన కార్యక్రమం పూర్తిచేసి, మన ఆర్.టి.సి.ని ఒక మహత్తర సంస్థగా తీర్చిదిద్దడానికి మా మంత్రిగారు తక్షణం చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ పట్నం మహేందర్ రెడ్డి (రవాణా శాఖామాత్యులు): అధ్యక్షా, కేంద్ర రవాణా శాఖ మంత్రిగారిని రెండు సార్లు కలవడం జరిగింది. వారు వెంటనే స్పందించి, రెండు రాష్ట్రాల ఛీఫ్ సెక్రటరీలతో మాట్లాడడం జరిగింది. ఈ సమావేశాల అనంతరం ఆంధ్రరాష్ట్ర రవాణ మంత్రిగారితో మరొకసారి సమావేశం కావలసి ఉంది. ముఖ్యమంత్రిగారు కూడా స్వయంగా కేంద్ర మంత్రితో మాట్లాడడం జరిగింది. ఆర్.టి.సి. విభజన త్వరలోనే పూర్తవుతుంది.

మిస్టర్ ఛైర్మెన్ : ప్రశ్న నెం. 603, 378, 611, 405 మరియు 538 సభ్యుల కోరిక మేరకు ఇప్పటికి వాయిదావేయడ మయినది.

**మహబుబ్‌నగర్ జిల్లా ఆసుపత్రిలో సిబ్బంది నియామకం**

**ప్రశ్న నెం.642 (27)** శ్రీ ఎస్.జగదీశ్వర రెడ్డి, ఎంఎల్‌సి.

గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రిని 250 పడకల నుండి 450 పడకల ఆసుపత్రిగా స్థాయిని పెంచిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఎప్పటిలోగా భవనాలను నిర్మించి, పూర్తిస్థాయిలో సిబ్బందిని రిక్రూట్ చేయడమవుతుంది?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ సి. లక్ష్మారెడ్డి.

(అ) 250 పడకల నుండి 350 పడకలకు ఆసుపత్రి స్థాయిని పెంచడమయింది.

(ఆ) 30-4-2015లోగా అదనపు భవనాల నిర్మాణం పూర్తి కావడమవుతుంది. రాష్ట్ర క్యాడర్ విభజన ఖరారు అయిన తర్వాత అదనపు సిబ్బందిని రిక్రూట్ చేయడానికి చర్యను తీసుకోవడమవు తున్నది.

శ్రీ ఎస్.జగదీశ్వర్ రెడ్డి (స్థానికసంస్థలు - మహబూబ్‌నగర్) : అధ్యక్షా, ఈ హాస్పిటల్ చాలా పురాతనమయినటువంటి హాస్పిటల్. మహబూబ్ నగర్ పట్టణ జనాభా, 50,000 ఉన్నప్పుడు నిర్మించబడినటువంటి హాస్పిటల్. ఈ రోజు అక్కడి జనాభా 2,50,000కి చేరుకుంది. అదనంగా చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాలు, మండలాల నుంచి వచ్చే పేషెంట్లు ఉంటారు. ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నటువంటి సమయంలో ప్రభుత్వం 250 పడకల నుంచి 350 పడకల స్థాయికి పెంచడం జరిగింది.

10.20 ఉ. దాని తర్వాత నేషనల్ హెల్త్ మిషన్ క్రింద మళ్లీ ఒక 100 పడకలు పెంచడం జరిగింది. Mother and Child Health ward గా దాన్ని గుర్తించడం జరిగింది. భవనం చాలా వరకు పూర్తయింది. ఇందులో డాక్టర్లు, నర్సుల నియామకం జరగవలసి ఉంది, అలాగే మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఇవన్నీ ఏర్పాటు చేసి, ఈ ఆసుపత్రి మీద ఆధారపడిన మహబూబ్‌నగర్ చుట్టుప్రక్కల ఉన్న ప్రజలందరికీ మెరుగైన వైద్య సదుపాయాలు అందించడానికి ఎప్పటిలోగా దీన్ని పూర్తి చేస్తారని అడుగుతున్నాను.

శ్రీ సభావత్ రాములు నాయక్ (నామినేటెడ్): అధ్యక్షా, ఆదిలాబాదు జిల్లాలో 72 ప్రైమరీ హెల్త్ సెంటర్లున్నాయి. అక్కడ అనేక అవకతవకలు జరుగుతున్నాయని చెబుతూ తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ యూనియన్‌వాళ్లు ఒక మెమోరాండమ్ ఇవ్వడం జరిగింది. కానీ ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. మీద్వారా మంత్రివర్యులకు కాపీ పంపిస్తున్నాను. ఆదిలాబాదు జిల్లాలో మారుమూల ప్రాంతాలలో మెడికల్ అండ్ హెల్త్‌కి సంబంధించిన కొంత మంది అధికారులు అవినీతికి పాల్పడుతున్నారు. ఇది పత్రికలలో కూడా రావడం జరిగింది. దీని మీద మంత్రిగారు తక్షణమే విచారణ జరిపించి తగు న్యాయం చేయాలి. మెడికల్ అండ్ హెల్త్ శాఖలో అవినీతికి పాల్పడుతున్న అధికారులను సస్పెండ్ చేయవలసిందిగా మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, తెలంగాణాలో అత్యంత వెనుకబడిన జిల్లా మహబూబ్‌నగర్ జిల్లా, దాన్నే పాలమూరు జిల్లా అని కూడా అంటారు. నేను 1972లో మహబూబ్‌నగర్‌లో బి.ఇడి చేశాను, ఒక సంవత్సరం పాటు నేను అక్కడ ఉన్నాను. ఆ సమయంలో నాకు అనారోగ్యం చేస్తే ప్రైవేటు హాస్పిటల్‌కి తీసుకుపోలేదు, ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుపోయారు. అక్కడ ఒక రోజు చికిత్స చేసి నాకు రోగం నయం చేసిన ఆసుపత్రి అది సార్. ఆరోజుల్లో బాగా గుర్తింపు ఉన్న ఆసుపత్రి అది. ఈరోజు ఆ ఆసుపత్రి పరిస్థితి ఏమిటి? పేదవాళ్లు అక్కడికి వైద్యం కోసం వస్తే డాక్టర్లు ఉండరు. డాక్టర్లు ఉంటే నర్సింగ్ స్టాఫ్ లేరు. ఇప్పుడు మన ప్రభుత్వం వచ్చింది కాబట్టి ఆ ఆసుపత్రిని ఇంప్రూవ్ చేయాలని ఆ జిల్లాకి చెందిన వ్యక్తిని మంత్రిని చేశాం. కనీసం 450 పడకలు కావాలంటే 350 పడకలని అంటిరి, దానికి కూడా ఒప్పుకున్నాం. కనీసం డాక్టర్లను, నర్సింగ్ స్టాఫ్‌నైనా మీ హయాంలో పూర్తిగా ఏర్పాటు చేస్తాం అనే హామీ ఇస్తారా? అని అడుగుతున్నాను.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు: అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ 250 పడకల ఆసుపత్రిని 350 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. చాలా సంతోషం. 350కి బదులు 500 పడకల

ఆసుపత్రి చేస్తే ఒక మెడికల్ కాలేజీ వచ్చే అవకాశం ఉంది. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రూల్స్ ప్రకారం ఏదైనా ప్రభుత్వ ఆసుపత్రిలో పడకల సంఖ్య 500 గానీ, అంతకంటే ఎక్కువ గానీ ఉన్నట్లయితే దానికి ఒక వంద సీట్లతో మెడికల్ కాలేజీ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఈ మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రిని 500 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పొట్ల నాగేశ్వరరావు(స్థానికసంస్థలు -ఖమ్మం): సార్, టిఆర్‌యస్ ఎలక్షన్ మేనిఫెస్టోలో ప్రతి మండలానికి 30 పడకల ఆసుపత్రిని ఇస్తామని, ప్రతి నియోజకవర్గానికి వంద పడకల ఆసుపత్రిని ఇస్తామని, జిల్లాకు ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ని ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఈ జిల్లాలలో ఆసుపత్రులు నెలకొల్పడానికి నిధులు కేటాంచడానికి మీరు ప్రయత్నం చేస్తారా? చేస్తే ఎప్పటిలోగా అది మొదలుపెడతారు?

శ్రీ అరికెల నర్సారెడ్డి(స్థానికసంస్థలు – నిజామాబాద్) : అధ్యక్షా, ప్రతి జిల్లాకి ఈ సమస్య ఉంది. హాస్పిటల్స్ కట్టాం, వంద పడకల ఆసుపత్రి, మూడు వందల పడకల ఆసుపత్రి, ఐదు వందల పడకల ఆసుపత్రి అని చెప్పుకోడానికి బాగానే ఉంది. మొన్ననే మేము అధికారంలోకి వచ్చామనే విషయాన్ని పక్కన పెట్టండి. డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది ఏ ఆసుపత్రుల్లో కూడా సరిపడ లేరు. జిల్లా హాస్పిటల్‌కు ఒక సమస్య, అదేమాదిరిగా ప్రైమరీ హెల్త్‌సెంటర్‌కి మరొక సమస్య. పిహెచ్‌సి లలో డాక్టర్లు లేక వైద్య పరికరాలు లేక పేదవాళ్లకు అన్యాయం జరుగుతోంది. దాని మీద శ్రద్ధ పెట్టండి. ఉన్న హాస్పిటల్స్‌ని వాడుకునే ప్రయత్నం చేయాలి. మౌలిక సదుపాయాలు కల్పించి వాటిని ఉపయోగంలోకి తీసుకురావాలి. డాక్టర్లు ఉంటే ఈ సమస్య ఉండదు, పేదవారికి వైద్యం అందించే అవకాశం ఉంటుంది. డాక్టర్లను నియమించే ప్రతిపాదన ఉందా? ఇప్పటికే తొమ్మిది మాసాలు అయిపోయింది. గత ప్రభుత్వంలో ఏమి చేశారో ఇప్పుడు అవసరం లేదు. మీరేమి చేస్తున్నారో చెప్పవలసిన బాధ్యత మీకుంది. కాబట్టి మేము ప్రస్తావించిన అంశాల మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సి. లక్ష్మారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగింది ఇంచుమించు ఒకటే. గౌరవ సభ్యులు సుధాకర్ రెడ్డిగారు మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రిలో తనకి చక్కటి ట్రీట్‌మెంట్ అందించారని చెప్పారు. ఆరోజులు మళ్లీ మేము తీసుకొస్తాం. గతంలో ఏమి జరిగిందో అందరికీ తెలుసు. గత పాలకుల నిర్వాకం వల్ల ఆసుపత్రులు ఎలా తయారయ్యాయో అందరికీ తెలుసు. టిఆర్‌యస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఉన్న పేదవారిని అన్ని రకాలుగా ఆదుకోవడానికి అనేక కార్యక్రమాలను మన ముఖ్యమంత్రిగారు చేపడుతున్నారు. ముఖ్యంగా వైద్య రంగంలో ఎప్పుడూ లేని విధంగా hospital based budget allocation చేయడం, అన్ని ఆసుపత్రుల స్థాయిని పెంచాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. మండల కేంద్రాలలోని ఆరు పడకల పిహెచ్‌సి లను 30పడలకి పెంచడం, నియోజకవర్గ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడం, జిల్లా ఆసుపత్రులను నిమ్స్ స్థాయి ఆసుపత్రులుగా అభివృద్ధి చేయడానికి ఆల్‌రెడీ నిధులు కేటాయించడం జరిగింది. ఎవరికీ అనుమానాలు అవసరం లేదు. త్వరలో అన్ని కార్యక్రమాలు మొదలుపెట్టి మా ప్రభుత్వం చేసి చూపిస్తుందని తెలియజేస్తున్నాను.

శ్రీ యస్.జగదీశ్వర్ రెడ్డి: నేను అడిగింది స్పెసిఫిక్ క్వశ్చన్. మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రి అప్‌గ్రేడ్ అయింది. అయితే పూర్తిస్థాయిలో దాన్ని ఎప్పటిలోగా చేయగలుగుతారు? మెడికల్ కాలేజీ ఆల్‌రెడీ గవర్నమెంటు పరిశీలనలో ఉందని చెప్పారు.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రి ప్రక్కన ఒక ప్రైవేటు టీచింగ్ హాస్పిటల్ ఉంది. దానికోసం ఈ ప్రభుత్వ ఆసుపత్రిని నిర్వీర్యం చేస్తున్నారనే ఆరోపణ ఉంది. దాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ ప్రభుత్వ ఆసుపత్రిని పటిష్టపరచవలసిన అవసరం ఎంతైనా ఉంది. డాక్టర్లు, నర్సులను నియమించి వాళ్లు ఖచ్చితంగా అక్కడే ఉండేలా చర్యలు తీసుకోవాలి. ప్రైవేటు హాస్పిటల్ కంటె ప్రభుత్వ జిల్లా స్థాయి హాస్పిటల్ ఘనంగా పని చేస్తోందనే ఖ్యాతి వచ్చేలా చేస్తారా? మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పొట్ల నాగేశ్వరరావు: ఇంకా మూడు బడ్జెట్లు పెట్టే అవకాశం ఈ ప్రభుత్వానికి ఉంది. ఏ బడ్జెటులో వాటికి కేటాయింపులు చేస్తారో, ఎప్పుడు మొదలు పెడతారో చెప్పండి. రెండేళ్లలో మొదలు పెడతారా, మూడేళ్లలోనా, నాలుగేళ్లలోనా? ఎప్పుడు మొదలు పెడతారో చెప్పండి. స్పష్టమైన సమాధానం ఇవ్వండి.

(అంతరాయం)

శ్రీ డి.శ్రీనివాస్ (శాసనసభ నియోజకవర్గం) : దీంట్లో ఎక్కువ తక్కువ డిస్కషన్ అవసరం లేదు. మంత్రిగారికి జిజీఛీఛ్చీఛ్చిఛ్చిఛ్చీ ఉంది. మహబూబ్‌నగర్ ఆయన సొంత జిల్లా. ఆయన చెప్పడం లేదు గానీ, అన్నీ చేసుకుంటూ ఇవన్నీ చేస్తున్నామని చెబితే వేరేవాళ్లు పరేషాన్ చేస్తారని చెప్పడం లేదు. సుధాకర్‌రెడ్డి గారూ, జగదీశ్వర్ రెడ్డి గారూ, మీరూ పదేపదే ఆయన్ని ఇన్‌సిస్ట్ చేయకండి. ఆయన అన్నీ చేసి పెడతాడు.

శ్రీ సి. లక్ష్మారెడ్డి: అధ్యక్షా, మా జిల్లా వెనుకబడిన జిల్లా. గత ప్రభుత్వాల పాలనలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురి కాబడ్డ జిల్లా మాది.

మా జిల్లాకి గొప్ప పేరు పెట్టారు, వలసల జిల్లా అని పేరు. ఆ వలసలు ఆపడానికి అవసరమైన కార్యక్రమాలు చేపడతామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ప్రాధాన్యత క్రమంలో మహబూబ్‌నగర్ జిల్లాని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుంది. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా 150 పడకలతో mother and child health centre ని ఏర్పాటు చేయడం జరిగింది. అది కన్‌స్ట్రక్షన్‌లో ఉంది, ప్లాస్టరింగ్ జరుగుతోంది. అది కంప్లీట్ అయితే, అవసరమైన వైద్య యంత్రాలు, పరికరాలు కొనుగోలు చేసి, డాక్టర్స్ మరియు నర్సింగ్ స్టాఫ్‌ని రిక్రూట్ చేయడం జరుగుతుంది. మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రిని నిమ్స్ కంటె ఎక్కువగా డెవలప్ చేయడానికి ప్రయత్నం చేస్తాం. ఆల్‌రెడీ బడ్జెటులో నిధులు కూడా కేటాయించడం జరిగింది. సభ్యులు పొట్ల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ, ఎప్పుడు మొదలు పెడతారని అడిగారు. ఆల్‌రెడీ మొదటి బడ్జెటులో, ఈ బడ్జెటులో కేటాయింపులు చేయడం జరిగింది. ఎవరికీ అనుమానాలు అవసరం లేదు. రెండు, మూడు సంవత్సరాలలో ప్రతి హాస్పిటల్ స్థాయిని పెంచి, ప్రైవేటు హాస్పిటల్స్ కంటె మెరుగైన వైద్యాన్ని పేదలకు అందించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

**రాష్ట్రంలో స్వైన్ ఫ్లూ కేసుల పెరుగుదల**

**ప్రశ్న నెం.684 (61)** సర్వశ్రీ సయ్యద్ అమీనుల్ హసన్ జాఫ్రి, సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వి ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా జిహెచ్‌ఎంసి ప్రాంతంలో స్వైన్ ఫ్లూ, వైరల్ జ్వరాల కేసులు పెరుగుతున్న విషయం వాస్తవమేనా ;

(ఆ) కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ద్వారా నియమింపబడిన త్రి సభ్య కమిటీ తెలంగాణ రాష్ట్రాన్ని సందర్శించి, రాష్ట్రంలో ఆరోగ్య సంరక్షణ రంగం నిర్వహణలో లోపాలను గుర్తించి ప్రత్యేకంగా పేర్కొన్న విషయం వాస్తవమేనా ;

(ఇ) ఈ విషయంలో ఈ సమస్యను నియంత్రించడానికి, తెలంగాణ రాష్ట్రంలో వైరాలజీ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడానికి తీసుకున్న చర్యలేమిటి ?

గౌరవనీయులైన ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సి. లక్ష్మారెడ్డి

అ) స్వైన్ ఫ్లూ కేసులు జిహెచ్‌ఎంసి తో పాటు అన్ని జిల్లాల లోనూ నమోదయ్యాయి. ప్రభుత్వం ప్రతీరోజూ పరిస్థితిని సమీక్షించి, అన్ని రకాలైన చర్యలను తీసుకుంటున్నది.

(ఆ) లేదండీ.

(ఇ) ప్రస్తుత సేవలకు అదనంగా క్రింది చర్యలను తీసుకోవడమైంది.

* నిఘా వ్యవస్థను పటిష్టపరచడమైంది.

* ఉచిత రోగ నిర్ధారణ సేవలను, ఉచిత మందులను సమకూర్చడమైంది.

* బోధన, జిల్లా, ఏరియా ఆసుపత్రులలో విడివిడిగా ఐసొలేషన్ వార్డులను ఏర్పాటు చేయడమయింది.

*బోధనాసుపత్రులన్నింటిలో క్రిటికల్ కేర్ సౌకర్యాలను పటిష్టపరచడమైంది.

* రోగ నిర్ధారణ పరీక్ష పరికరాల సామర్థ్యాన్ని విస్తరింపచేయడమైంది.

* సరిపోయేంత పరిమాణంలో మందులను, రోగనిర్ధారణ పరీక్షల కిట్లను లభ్యంగా ఉంచడమైంది.

* ఆరోగ్యశ్రీ క్రింద ఉచిత వైద్య సంరక్షణను సమకూర్చడమైంది.

* ప్రయివేటు ఆసుపత్రులలో చేరిన రోగుల కోసం కూడా ఉచిత హెచ్1 ఎన్1 పరీక్ష సౌకర్యాన్ని కల్పించడమయింది.

* అవగాహనను కల్పించడానికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ఐఇసి ప్రచార కార్యక్రమాలు.

* సలహాను, కౌన్సిలింగ్‌ను ఇవ్వడం కోసం 24 x 7 కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేయడమైంది.

* హైదరాబాదులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్‌లో తెలంగాణకు ఒక వైరాలజీ ల్యాబ్ ఉంది.

అధ్యక్షా, స్వైన్‌ఫ్లూ విషయంపై గౌరవ సభ్యులు ప్రశ్న వేయడం జరిగింది. మన రాష్ట్రంలో స్వైన్ ఫ్లూ మొదలు కాగానే మన ముఖ్యమంత్రి కెసిఆర్ గారు అధికారులతో రెవ్యూ మీటింగు ఏర్పాటు చేసి, ప్రధానమంత్రి గారితో, అలాగే కేంద్ర ఆరోగ్య శాఖామంత్రితో మాట్లాడడం జరిగింది. వాళ్లు వెంటనే యాక్షన్ తీసుకోవడం జరిగింది. దానికి అనుగుణంగా రాష్ట్రంలో స్వైన్ ఫ్లూ నివారణకి అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో అవగాహనా కార్యక్రమాలను చేపట్టి, 24x7 సెల్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. దీని ద్వారా కౌన్సిలింగ్, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఆల్‌రెడీ ఐపియంలో ఒకవైరాలజీ ల్యాబ్ ఉంది. ఫీవర్ హాస్పిటల్‌లో సెపరేటుగా ఒక ల్యాబ్ ఏర్పాటు చేశాం. ప్రైవేటు మరియు గవర్నమెంటు హాస్పిటల్స్‌లో ఉన్న రోగులకు ఉచితంగా రోగ నిర్ధారణ పరీక్షలు ఏర్పాటు చేయడం జరిగింది. స్వైన్ ఫ్లూ ని

ఆరోగ్యశ్రీ క్రింద చేర్చడం వల్ల పేదవాళ్లకు లాభం జరిగింది. టీచింగ్ హాస్పిటల్స్, ఏరియా హాస్పిటల్స్, డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌లో ఐసోలేషన్ యూనిట్లను ఏర్పాటు చేశాం. అక్కడ సరిపడ మెడిసిన్స్, వ్యాక్సిన్స్‌ని అందుబాటులో ఉంచాం. అన్ని పిహెచ్‌సి లలో అవసరమైన మెడిసిన్స్‌ని అందుబాటు పెట్టాం. స్వైన్ ఫ్లూకి సంబంధించి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టి కంట్రోల్ చేయడం జరిగింది. ఇది ఇప్పటికే తగ్గుముఖం పట్టింది. మిగతా రాష్ట్రాలతో పోలిస్తే ఇది తెలంగాణాలో పూర్తిగా నియంత్రణలో ఉంది. మరణాల శాతం 3.5 శాతం మాత్రమే ఉంది, మిగతా రాష్ట్రాలలో 11శాతం ఉంది. ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టి స్వైన్ ఫ్లూ ని కంట్రోల్ చేయడం జరిగింది.

SRI SYED HYDER ALTAF RAZVI(Assembly Constituency): According to the latest figures that are available right from January to till 16th March, 2015, the number of deaths which are reported due to swine flue is 73 and the tests which have been conducted through the Indian Institute of Preventive Medicine is about 6415 samples, out of which 2075 cases have been tested positive. What we have told is that the IPM has got certain limit to conduct the tests per day. It has come in the media about the kits for conducting the swine flue cases whether they were positive or negative. Those kits are also available in the open market, but I want to know from the Government that for the purpose of conducting the tests of such virus infringes, virology lab is required. It was published in the news paper that the Government is intending to come up with the latest technology on a par with the Pune Virology Lab in Pune. But I would like to know from the Government that as to when it will be materialized because as summer progresses, the virus of swine flue will eventually die and go away. I want to know from the Government that as to how many swine flue cases are reported positive out of the total number of tests which were conducted till 16th March, 2015. It is understood that on an average 45 to 50% of the cases tested are positive and we don't see any decline in the number of cases, but the Minister concerned is stating that everything is under control. With the same tone and tenor, I would like to say that Government is not properly giving publicity and conducting awareness programmes on the consequences of the spread of the swine flu virus. Even either in news papers or in the T.V. channels that there are no advertisements regarding precautions to be taken to prevent the swine flu. When we go to the doctors, they are stating that they are giving wide publicity about the precautions to be taken to prevent the swine flu. Having been regretted with the little action of the Government, I would like to know from the Minister as to what measures and preventive action is being taken to caution the public at large and though it is too late, at least now itself, whether the Government can come forward with much wider publicity through various advertisements in the form of hoardings, ads in news papers and through T.V. channels. I also regret to submit that the Government has also not sanctioned the required funds to arrange to provide necessary infrastructural facilities to tackle swine flu cases which are being reported day in and day out in the Osmania and Gandhi Hospitals in the city of Hyderabad. Therefore, I would like to know from the Minister as to what steps and measures are being initiated and implemented to address the menace of the virus of swine flu as it is the serious concern of the citizens residing in Hyderabad.

جناب محمد سلیم (Janab Mohd.Saleem): چیرمین صاحب! Swine Flu کا جو مرض چل رہا ہے، اس سے کئی لوگ پریشان ہو رہے ہیں۔ عثمانیہ دواخانہ کا جو maintenance ہے وہ اتنا اچھا دواخانہ ہے، ہندوستان میں ویسا دواخانہ نہیں ہے۔ اگر اس کو ٹھیک طریقے سے استعمال کیا جائے تو اس کے سامنے corporate hospitals بھی کمزور پڑ جائیں گے۔ ہمارے منسٹر صاحب سے اپیل ہے کہ وہاں پر اچھے ڈاکٹرس کا تقرر کرکے اور neatness maintain کرکے وہاں پر کام کریں۔ مجھے امید ہے کہ ہمارے سی ایم صاحب جو اتنے اچھے کام کر رہے ہیں، ہمارے سی ایم صاحب کے directions پر ہمارے منسٹر صاحب بھی اگر چلیں گے تو اس کو بھی چار چاند لگنے کی امید ہے۔ گاندھی ہاسپٹل، عثمانیہ دواخانہ یہ جو سرکاری دواخانے ہیں، اتنا اچھا maintenance رکھتے ہوئے کیونکہ آج تک پچاس سال سے لاپرواہی کرتے ہوئے آئے ہیں دواخانوں کی مگر ہمارے کے سی آر صاحب کی حکومت میں اس کو اچھے سے اچھا maintenance کرکے جیسا کہ ہمارے سی ایم صاحب نے کہا کہ ان شاء اللہ جہاں جہاں بھی problems ہیں ان کو ہم sort out کرنے کا وعدہ کیا۔ میں سی ایم صاحب کا شکریہ ادا کرتا ہوں کہ اقلیتوں کے لئے اتنے اچھے اسکیمس لے کر آ رہے ہیں۔ آج تک کوئی بھی سی ایم اتنے اچھے اسکیمس لے کر نہیں آئے۔ کے سی آر صاحب یہ اسکیمس لے کر آئے، اس کے ساتھ خدا حافظ۔

10.40 ఉ. శ్రీ అరికెల నర్సారెడ్డిః అధ్యక్షా, పేషెంట్‌నుండి ఈ స్వైన్‌ఫ్లూ శాంపిల్స్ తీసుకున్న తరువాత ఎన్ని రోజుల్లో రోగ నిర్ధారన చేస్తారు? రాష్ట్రంలో ఉన్నటువంటి ఆసుపత్రుల్లో ఎన్ని ఆసుపత్రుల్లో పరీక్షలు చేసేటువంటి కిట్స్ ఉన్నాయి? గతంలో చెస్ట్ ఆసుపత్రి మినహా ఇతర ఆసుపత్రుల్లో లేనటువంటి పరిస్థితి ఉండింది. కానీ, ప్రతి జిల్లా ఆసుపత్రుల్లో టెస్ట్ కిట్స్ ఉన్నాయని గౌరవ మంత్రి వర్యులు చెబుతున్నారు. కానీ ప్రతి జిల్లా ఆసుపత్రుల్లో టెస్ట్ కిట్స్ ఉన్నాయని మాత్రం నేను అనుకోవడం లేదు. ఒకవేళ ఉన్నాయంటే నాకు సంతోషమే.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు ః అధ్యక్షా, మంత్రిగారు జవాబు అవాస్తవాలు ఇచ్చారు, నిజాలు ఇవ్వలేదు. మిగతా రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో స్వైన్‌ఫ్లూ చాలా తక్కువగా ఉందన్నారు. కానీ, highest number of deaths due to swine flu have occurred in Telangana State. దీనికి ముందు జాగ్రత్త చర్యలు ఏమీ

తీసుకోవడం లేదు. దానితో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. I will tell you one small incident, గాంధీ ఆసుపత్రికి రూ.100కోట్లు ఇచ్చామని చాలా గొప్పగా చెప్పుకుంటున్నాము. గాంధీ ఆసుపత్రిలో స్వైన్‌ఫ్లూ వార్డు 8వ అంతస్థులో ఉంది. అక్కడ మొత్తం మూడు లిఫ్టులకు గాను ఒకటే లిఫ్టు పని చేస్తుంది. ఈ స్వైన్‌ఫ్లూకి సంబంధించిన పేషెంట్లు టెస్ట్‌లు చేయించుకోడానికై అదే కామన్ లిఫ్టులో మిగతా వారందరితో తీసుకొని పోతున్నారు. ఒక స్వైన్‌ఫ్లూ భారిన పడినటువంటి రోగి మిగతా వారందరితో ఆ లిఫ్టులోనే వెళుతుంటే అది మిగతా వారికి కూడా వచ్చే ప్రమాదం చాలా ఉంది. మిగతా లిఫ్టులు పని చేయడానికి చర్యలెందుకు తీసుకోవడం లేదు. అక్కడున్నటువంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ గారిని అడిగితే లిఫ్టుల మరమ్మత్తుకై నిధులు లేవని తెలియజేస్తున్నారు. ఈరోజు ఒక టిఆర్ఎస్ నాయకుడి కూతురు స్వైన్‌ఫ్లూతో బాధపడుతూ అపోలో ఆసుపత్రిలో ఉంది. ముందు జాగ్రత్త చర్యలు ఏమి తీసుకుంటున్నారని ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను. ఇన్‌జక్షన్ తీసుకోమని అంటున్నారు. కానీ, ఇన్‌జక్షన్ ప్రభావం కేవలం 20శాతం మాత్రమే ఉంటుంది. ఇన్‌జక్షన్ తీసుకోవడం వల్ల మళ్లీ స్వైన్‌ఫ్లూ రాదని నమ్మకం ఏమీ లేదు.

శ్రీ సబావత్ రాములు నాయక్ ః అధ్యక్షా, స్వైన్‌ఫ్లూ ఎక్కువగా గిరిజన ప్రాంతాల్లో వస్తుంది. గిరిజన ప్రాంతాల్లో నివశిస్తున్నటువంటి వారు జ్వరం వస్తుందని అక్కడ ఉన్నటువంటి ఆర్ఎంపి డాక్టర్లను ఆశ్రయిస్తున్నారు. దాంతో వారు ఏదో ఒక ఇన్‌జక్షన్లు ఇవ్వడం జరుగుతోంది. కానీ, అది ఇన్‌జక్షన్లతో తగ్గకుండా స్వైన్‌ఫ్లూ అని తెలిసేసరికి మరణాలు సంబవిస్తున్నాయి. ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఈ వ్యాధి ఎక్కువగా ఉంది. ఎక్కడైతే గిరిజన ప్రాంతాల్లో గాని, ఏజెన్సీ ప్రాంతాల్లో గాని అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి, అక్కడున్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్వైన్‌ఫ్లూ టెస్ట్ కిట్‌లను ఏర్పాటు చేస్తే స్వైన్‌ఫ్లూ మరణాలను అరికట్టడం జరుగుతుంది. కాబట్టి గిరిజన ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్వైన్‌ఫ్లూ టెస్ట్ కిట్‌లు ఏర్పాటు చేయాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ సి.లక్ష్మారెడ్డి ః అధ్యక్షా, ఈ స్వైన్‌ఫ్లూ విషయంలో అన్ని రకాల చర్యలు చేపట్టి, ముందు జాగ్రత్త చర్యల గురించి కూడా తెలియజేయడం జరిగింది. కేవలం కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే ఈ జబ్బు ఒకరి నుండి ఒకరికి సోకకుండా ఉండేందుకు అవకాశం ఉంది. ఇప్పటికే చాలా తగ్గుముఖం పట్టింది. గత రెండు రోజులుగా చూసుకుంటే, 16వ తేదీన 103 మందికి టెస్ట్ చేయగా, వాటిలో 23 కేసులకు పాజిటీవ్‌గా వచ్చింది. 17వ తేదీన 102 మందికి టెస్ట్ చేయగా, వాటిలో 11 కేసులకు పాజిటీవ్‌గా రావడం జరిగింది. గౌరవ సభ్యులు శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు గారు మాట్లాడుతూ, తెలంగాణాలోనే ఎక్కువగా ఉంది, మిగతా రాష్ట్రాల్లో చాలా తక్కువగా ఉందని చెప్పడం జరిగింది, అది చాలా తప్పు. రాజస్థాన్‌లో 556 కేసులు పాజిటీవ్ వస్తే, అందులో 302 మంది చనిపోవడం జరిగింది, ఇది 5.12శాతంగా నమోదయింది. గుజరాత్‌లో 5236 పాజిటీవ్ కేసులకు గాను, 311 మంది చనిపోవడం జరిగింది, ఇది 5.09శాతంగా నమోదయింది. ఢిల్లీలో మాత్రం కొద్దిగా తక్కువగా ఉంది, అక్కడ 3354 కేసులు పాజిటీవ్‌గా వస్తే, అందులో 10మంది మాత్రమే చనిపోవడం జరిగింది. మహరాష్ట్రలో 2290మంది పాజిటీవ్ కేసులకు గాను, 196మంది చనిపోవడం జరిగింది, ఇది 8.5 శాతంగా నమోదయింది. తెలంగాణాలో 1699 మంది పాజిటీవ్ కేసులకు గాను ఇప్పటివరకు 61 మంది మాత్రమే చనిపోవడం జరిగింది, ఇది 3.5శాతంగా నమోదైంది. కర్ణాటక రాష్ట్రంలో కూడా మనదగ్గరిలాగే ఉంది. మధ్యప్రదేశ్‌లో చనిపోయిన వారి శాతం 13.7శాతంగా నమోదైంది. పంజాబ్‌లో 21.75శాతంగా, హర్యానాలో 11శాతంగా నమోదైంది. ఈరకంగా ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణాలో కొంత మరణాల సంఖ్య తక్కువగా ఉండడానికి కారణం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్నటువంటి చర్యలే అని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు (మైకు లేకుండా) ః అధ్యక్షా, స్వైన్‌ఫ్లూ టెస్టులకు గాను, ప్రైవేటు ఆసుపత్రుల్లో దాదాపు రూ.5వేలు వసూలు చేయడం జరుగుతోంది.

శ్రీ సి. లక్ష్మారెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ అరికెల నర్సారెడ్డి గారు అడిగిన దానికి ఈ యొక్క టెస్ట్ రిజల్టు 12 గంటల్లో వస్తుంది. దానికి సరిపోను అన్ని రకాల సౌకర్యాలు హైదరాబాద్‌లోని ఐపిఎంలో ఉన్నాయి. స్పేర్‌గా ఫివర్ ఆసుపత్రిలో కూడా ఉంచాము. జిల్లా ఆసుపత్రుల్లో మాత్రం ఇప్పటివరకైతే అవసరం లేదు. కానీ, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని జిల్లా ఆసుపత్రుల్లో ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. గౌరవ సభ్యులు శ్రీ ఎమ్.ఎస్. ప్రభాకర్ గారు ప్రైవేటు ఆసుపత్రుల్లో ఈయొక్క టెస్టులకు రూ.5వేలు వసూలు చేస్తున్నారని అంటున్నారు. ప్రభుత్వ పరంగా Institute of Preventive Medicineలో స్వైన్‌ఫ్లూ టెస్ట్‌లు ఫ్రీగా చేయడం జయగుతోంది. శాంపిల్స్ అన్నీ కూడా మాకు పంపీయండని అన్ని ప్రైవేటు ఆసుపత్రులకు సూచనలు చేయడం జరిగింది. ఉచితంగా చేస్తామని చెప్పాం, చేస్తున్నాము కూడా. దీనిలో ఎక్కడ అనుమానం అవసరం లేదు.

SRI SYED ALTAF HYDER RAZVI: Sir, the question has been asked by us and we are looking forward for a specific answer as it is an important subject. It is not the question of so many people died in the country, that is not the matter here. The problem is, we have asked a very specific question as to "Whether it is a fact that three members committee appointed by the Union Health Ministry visited Telangana State and pointed out deficiencies." The Hon'ble Minister simply replied 'No, Sir'.

I would like to point out that the Central Team that deputed had visited Gandhi Hospital and also made certain observations about hygienic conditions and that Committee consisted of Dr Ashok Kumar, Dr Pradeep. I think, the answer should be better prepared. Merely denying the visit of the Central Team is misleading answer. At the same time, what has happened they stated about the hygienic condition. Imagine how the condition was and the hygienic condition in the hospital has to be maintained at highest level and this has to be taken very seriously. Whatever shortcomings are there, the Government need to take care of them, especially in health sector. They should admit that this is the problem and rectify the same immediately, rather than covering up by saying that the Central Team did not visit Telangana State at all etc. At the same time, I have pointed out the conditions in the Government run big hospitals more particularly in Gandhi Hospital and Osmania General Hospital. All these hospitals lack in everything, bet it the hygienic conditions, medical equipments, Doctors and trained Nursing personnel. Everything is lacking in these hospitals and what is present are only dogs inside Osmania General Hospital. This is very disturbing situation. The patient who is affected with Swine Flue or other diseases goes to the Hospital, there is hardly any hope that he will come out safely.

Sir, through you, I request the Government, especially the Hon'ble Minister for Health who is here that he should visit these hospitals to know what are the deficiencies and from time to time if you visit and make the inspection, there won't be any problem. The Hon'ble Minister needs to visit the Hospitals regularly to know the factual conditions of the patients and he should also interact with the patients. I want the Government to communicate about the deficiencies, the number of staff and the present numbers of Doctors that are working in each Hospitals and how much strength should be there. If all these details are placed before the House, we could know what has been happening all these years. We are breathing in such an atmosphere, where we are not secured and our children too are not secured, so far as the health sector is concerned. This has to be taken seriously and I want the specific answer to this from the Hon'ble Minister, who is in the House.

శ్రీ సి.లక్ష్మారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు సెంట్రల్ టీమ్ పర్యటించిన దాని గురించి అడగడం జరిగింది. అది కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు సెంట్రల్ టీం ఒకసారి పర్యటించాలని కేంద్రాన్ని కోరిన మేరకే సెంట్రల్ టీం వచ్చి మన రాష్ట్రంలో పర్యటించడం జరిగింది. స్వైన్‌ఫ్లూ మీద రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల మీద వారు సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, overallగా అన్ని ఆసుపత్రులను తీసుకుంటే, కొంత అధ్వానంగా ఉన్నటువంటిది వాస్తవమే. అందుకే వాటిని అన్ని రకాలుగా అభివృద్ధి పరచడానికి ప్రభుత్వ పరంగా అన్ని రకాల చర్యలు చేపట్టడం జరుగుతోంది.

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, శాంపిల్ టెస్టులు 12గంటల్లో ఇస్తామని చెప్పారు. హైదరాబాద్‌లోనే టెస్ట్ కిట్స్ ఉన్నాయి. జిల్లా కేంద్రాలలో లేవని చెప్పినట్లుగా నాకు అర్థం అయింది. ఒకవేళ జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో లేకుంటే, 12 గంటల్లో ఎట్లా ఇవ్వడం సాధ్యం అవుతుంది, సాధ్యం కాదు. ఎందుకంటే, తండాల నుండి జిల్లా హెడ్ క్వార్టర్స్‌కి రావాలి. జిల్లా హెడ్ క్వార్టర్స్ నుండి హైదరాబాద్ రావాలి. మళ్లీ హైదరాబాద్ నుండి రిపోర్టు గ్రామానికి వెళ్లాలంటే నాకు తెలిసినంతవరకు కనీసం ఒక వారం రోజులు పడుతుంది. వారు 12గంటల్లో ఇస్తున్నామనేది అబద్ధమని నేను భావిస్తున్నాను. ఆరోగ్య శాఖకి వేల కోట్లు కేటాయిస్తున్నట్లుగా మాట్లాడుతున్నాము. జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో పెట్టడానికి తప్పు ఏముందో, దానికి వాస్తవంగా ఎంత ఖర్చవుతుందో తెలియదు. జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఖచ్చితంగా టెస్ట్ కిట్‌లు ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అసలైతే మేము రాబోయే రోజుల్లో ప్రాథమిక విద్యా కేంద్రంలో ఆ టెస్ట్ కిట్‌లు ఏర్పాటు చేయాలని కోరుతున్నాము. స్వైన్‌ఫ్లూ ఎక్కువగా వచ్చేది గ్రామీణ ప్రాంతాల్లో. శాంపిల్ ఇవ్వాలెప్పుడు, అది రిజల్టు రావాలెప్పుడు అప్పటివరకు రోగి మరణించే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఖచ్చితంగా టెస్ట్ కిట్‌లు జిల్లా ఆసుపత్రుల్లో ఉండేవిధంగా నిర్ణయం తీసుకోండి. రెండవది 12గంటల్లో రిపోర్టు ఏదైతె ఇస్తున్నామంటున్నారో అది కరెక్ట్ కాదని నా భావన. దానికి స్పెసిఫిక్‌గా సమాధానమివ్వాలని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు : అధ్యక్షా, ప్రజల్లో మంచి భరోసా రావాలంటే, మనందరం, గౌరవ సభ్యులందరం కలిసి ఆసుపత్రులు

పర్యటిస్తాము. మంత్రి గారు మాతో వస్తే, without any political affiliation, let us all visit Osmania General Hospital.

శ్రీ సబావత్ రాములు నాయక్ : అధ్యక్షా, మంత్రివర్యులు అన్ని జవాబులు చెబుతున్నారు. మంత్రి వర్యులు ఏజెన్సీ ప్రాంతాల్లో ఎటువంటి చర్యలు చేపడుతున్నారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ సి.లక్ష్మారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ అరికెల నర్సారెడ్డి గారు అడిగిన దానికి క్లియర్‌గా సమాధానమివ్వడం జరిగింది. శాంపిల్ ల్యాబ్‌కి వచ్చిన 12గంటల్లో దాని రిజెల్టు ఇవ్వడం జరుగుతోంది. కేవలం స్వైన్‌ఫ్లూనే కాకుండా ఇతర వైరల్‌కి సంబంధించిన జబ్బులు చాలా వస్తాయి. కాబట్టి, జిల్లా ఆసుపత్రుల్లో భవిష్యత్తులో టెస్ట్ కిట్‌లను ఏర్పాటు చేయడానికి ఆలోచన ఉంది. స్వైన్‌ఫ్లూ లక్షణాలు కనిపించిన వెంబడే ట్రీట్‌మెంట్ మొదలు కావడం జరుగుతోంది. తరువాత శాంపిల్స్ టెస్ట్‌లకు పంపుతారు, ఆ తరువాత రిజెల్టు వచ్చిన తరువాత కూడా ఆ ట్రీట్‌మెంట్ కొనసాగబడుతోంది. శాంపిల్స్ టెస్ట్ రిజెల్టు వచ్చేంతవరకు ట్రీట్‌మెంట్ మొదలు పెట్టకుండా ఉండము. స్వైన్‌ఫ్లూ ఉందేమో అనే అనుమానం ఉన్నటువంటి కేసుల శాంపిల్స్ మాత్రమే ఇక్కడికి పంపించి రోగులకు ట్రీట్‌మెంట్ చేస్తూనే ఉంటారు. శాంపిల్ రిజెల్ట్ వచ్చేంతవరకు ట్రీట్‌మెంట్ మొదలు పెట్టకుండా ఉండకూడదనేది ఏమీ లేదు. గౌరవ సభ్యులు సబావత్ రాములు నాయక్ గారు అడిగినట్లుగా కాకుండా వాస్తవానికి ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల్లో స్వైన్‌ఫ్లూ కేసులు చాలా తక్కువగా నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో 19కేసులు నమోదైతే, ఒక్కరు చనిపోవడం జరిగింది. ఖమ్మం జిల్లాలో 11కేసులకు గాను ఎవరూ మరణించలేదు. ఇలా అన్ని జిల్లాలతో పోల్చుకుంటే మిగతా జిల్లాలకంటే ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలో చాలా తక్కువగా ఉన్నాయి.

SYED AMINUL HASAN JAFRI(Local Bodies – Hyderabad): Chairman Sir, it is almost TWO months since the Central Team visited the State and the cases of Swine Flu are still occurring. The number is fluctuating everyday. Fatalities are continuing. I would like to know the reason as to why, swine flu is not coming under control? The temperatures are rising. Yesterday and today, the city witnessed about 37 Degrees temperature, which is abnormal for this period of summer. The swine flu cases are continue to persist in the State. Another thing which I would like to share is, that there is only one Laboratory is there and the condition of Gandhi Hospital and Osmania General Hospital is such that even the Junior Doctors have been contracted with the swine flu and they do not want to work in these hospitals. I want to know, what is the Government doing to improve the conditions atleast in the wards, where swine flu patients are being treated. It is observed that the Doctors and the Nursing personnel do not even have masks to cover-up their faces so as to protect themselves from the epidemics. There are also reports of pattern and instances of swine flu among the younger people that is causing threat and this could be due to mutation of the viral fever. What are the steps taken by the Government to contain all these disease and epidemics?

Another thing I would like to say that when the question was raised as to "Whether it is a fact that three members committee appointed by the Union Health Ministry visited Telangana State and pointed out deficiencies", the Hon'ble Minister should have answered in affirmative 'yes' and if he wanted to say that no deficiencies were pointed out, he could have elaborately answered. This answer appears to be inconsistent.

**11.00 ఉ.** శ్రీ సి. లక్ష్మారెడ్డి : సార్, గౌరవ సభ్యులు అడిగినదానికి వివరంగా సమాధానం చెప్పడం జరిగింది. వ్యాధులు ఇప్పటికే తగ్గుముఖం పట్టాయి. శ్రీ ప్రభాకర్‌గారు అడిగిన దానికి సమాధానం వారు కోరినట్లు అందరం కలిసి హాస్పిటల్స్ తప్పకుండా విజిట్ చేద్దాం. అంతేకాదు. వీడియో కూడా తీసిపెట్టుకుందాం. ఎందుకంటే ఇప్పుడు హాస్పిటల్స్ ఎలా ఉన్నాయి, భవిష్యత్తులో మేము అభివృద్ధి చేస్తే ఎట్లా ఉండబోతున్నాయి అనేది అందరికీ అర్థం కావాలి. తప్పకుండా మిమ్మల్ని తీసుకువెళతాం, రికార్డు చేసి పెడతాం. తప్పకుండా మా అభివృద్ధి కూడా చూపిస్తాం అధ్యక్షా.

## ఎమ్.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. బ్లాకుల కుదింపు

ప్రశ్న నెం.418 (29) సర్వశ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి,

ఎం.ఎస్. ప్రభాకర్ రావు ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) రాష్ట్రంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలవుతున్న బ్లాకుల జిల్లావారీ వివరాలేమిటి ;

(ఆ) ఈ పథకం క్రింద లబ్ధి పొందిన గ్రామాల వివరాలతోపాటు లబ్ధి పొందిన వ్యక్తుల వివరాలు ఏమిటి, ఈ పథకం క్రింద ఇప్పటివ రకు ఖర్చు చేసిన మొత్తం ఎంత ;

(ఇ) కార్యక్రమాన్ని అమలుపరచడంలో బ్లాకుల సంఖ్యను తగ్గించే ప్రతిపాదన ఉన్న విషయం వాస్తవమేనా ;

(ఈ) అయితే, ఆ వివరాలేమిటి ; ఈ విషయంల తీసుకున్న చర్య ఏమిటి ?

గౌరవనీయులైన పంచాయతీరాజ్, సమాచార సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి శ్రీ కె. తారకరామారావు.

(అ), (ఆ) ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకాలను రాష్ట్రంలోని 436 మండలాలలో అమలుపరచడమవుతున్నది. వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| వరుస సంఖ్య జిల్లా పేరు | మండలాల సంఖ్య | గ్రామ పంచాయతీల సంఖ్య | నివే దించిన గృహాల సంఖ్య | నివే దించిన వ్యక్తుల సంఖ్య | కల్పించిన వ్యక్తిగత ఉపాధుల సంఖ్య | మొత్తం వ్యయం రూ.కోట్లలో |
|---|---|---|---|---|---|---|
| | | | లక్షలలో | లక్షలలో | (లక్షలలో) | |
| 1. ఆదిలాబాదు | 52 | 870 | 4.3 | 9.5 | 1269.7 | 1,749.14 |
| 2. కరీంనగర్ | 57 | 1180 | 5.4 | 11.1 | 1026.9 | 1,424.91 |
| 3. ఖమ్మం | 41 | 677 | 4.4 | 9.4 | 972.4 | 1,225.02 |
| 4. మహబూబ్ నగర్ | 63 | 1308 | 6.1 | 13.2 | 1393.7 | 1,826.31 |
| 5. మెదక్ | 45 | 1021 | 4.1 | 9.2 | 975.0 | 1,398.91 |
| 6. నల్గొండ | 59 | 1175 | 6.2 | 13.1 | 1516.1 | 1,923.67 |
| 7. నిజామాబాద్ | 36 | 718 | 3.6 | 8.1 | 993.5 | 1,313.53 |
| 8. రంగారెడ్డి | 33 | 572 | 2.1 | 4.9 | 627.6 | 860.08 |
| 9. వరంగల్ | 50 | 996 | 5.6 | 13.6 | 1164.5 | 1,571.46 |
| మొత్తం | 496 | 8517 | 41.9 | 92.1 | 9939.4 | 13,293.04 |

(ఇ) లేదండీ.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, మొట్టమొదటుగా మీ ద్వారా మంత్రిగారికి, చాలా వివరంగా, ఫిగర్స్‌తో సహా సమాధానం ఇచ్చినందుకు ధన్యవాదాలు. కాని దీని ప్రాముఖ్యత గురించి అధ్యక్షా. మీ ద్వారా ఈ రాష్ట్రప్రభుత్వాన్ని నేను కోరుకునేది యుపిఏ ప్రభుత్వం ఇరవై ఐదు కోట్ల మందికి గ్రామీణ ఉపాధి హామీ చట్టం క్రింద ఫిబ్రవరి 2, 2006వ తేదీన మన ఉమ్మడి రాష్ట్రంలో అనంతపూర్‌లో, శ్రీమతి సోనియాగాంధీ గారి నాయకత్వంలో, అప్పటి ప్రధాని శ్రీ మన్మోహన్ సింగ్ గారి సమక్షంలో ఈ కార్యక్రమం మొదలుపెట్టారు. రూ.13,290కోట్లు ఖర్చు పెట్టిన సందర్భం అది. అనేక మండలాలు కవరయినాయి. ఇటీవల కేరళలో జరిగిన పంచాయతీ రాజ్ మంత్రుల సమావేశంలో మన మంత్రిగారు కూడా ఈ ఉపాధి హామీ చట్టాన్ని కుదించొద్దని ప్రొటెస్ట్ చేయడం జరిగింది. మన రెండు సభల్లో కూడా ఈ విషయమై వ్యతిరేకత తెలపడం జరిగింది. పని దినాలను, బ్లాకులను కుదించొద్దు అని చెప్పినటువంటి నేపథ్యం. నాకు తెలిసినటువంటి సమాచారం ఏమిటంటే కూలీలు, యంత్రాల వాడకం నిష్పత్తి గతంలో 60:40 ఉండేది, ఇప్పుడు కూలీలను 51కి కుదించారు అధ్యక్షా. యంత్రాల నిష్పత్తిని 49కి పెంచారు. ఇంకొక నిబంధన కూడా పెట్టారు. ఉపాధి హామీ పథకం కాకుండా, ఆ ప్రాంతంలో ఇంకెక్కడైనా పనిచేయవచ్చు. ఐదు కిలోమీటర్ల పరిధిలో పనిచేసే మరొక నిబంధన పెట్టారు. ఈ రకంగా పెట్టినటువంటి ఈ నిబంధనలు మన ప్రభుత్వానికి వర్తించినాయా, ఈ కుదింపు ఉన్నదా అన్న ప్రశ్నకి లేదని చెప్పారు. లేదంటే సంతోషమే. ఈ పథకానికి మహాత్మాగాంధీ పేరు పెట్టారు. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుందనే ఉద్దేశ్యం. ఇది ఎన్.డి.ఏ. చేసిందా, యుపిఏ చేసిందా, లేక టి.ఆర్.ఎస్. ప్రభుత్వం చేసిందా అన్నది కాదు. ఇది చాలా ప్రాముఖ్యత గల విషయం. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి వ్యక్తికి పని చేయడానికి అనువైన పరిస్థితి కల్పించాలి అనే ఉద్దేశంలతో అప్పటి యుపిఏ ప్రభుత్వం ఈ ఉపాధి హామీ చట్టం తీసుకురావడం జరిగింది. నేను ప్రత్యేకంగా అడిగేదేమంటే, ఉపాధి హామీ చట్టంలో మార్పులు జరిగినాయా, జరిగితే ఎంత మేరకు మన రాష్ట్రప్రభుత్వంలో effect అయింది? ఖమ్మం, ఆదిలాబాద్ లాంటి అనేక రూరల్ ప్రాంతాలలో ఇబ్బందులున్నాయి. అదే విధంగా స్వచ్ భారత్ ప్రోగ్రాంకి నిధులు ఏవైనా మళ్లిస్తున్నారా? ఇటీవలే కొన్ని వార్తలొచ్చాయి. స్వచ్ భారత్‌కి ఉపాధి హామీ నిధులు మళ్లిస్తున్నట్లుగా. అందులో వాస్తవం ఉందా, దయచేసి మంత్రిగారు మొదట ఎట్లయితే వివరంగా ఇచ్చారో, ప్రస్తుత పరిస్థితి ఏమిటి, మనం చెయ్యాల్సిన నేపథ్యం ఏమిటి, దీంట్లో ఉన్న seriousness ఏమిటి, ఒకవేళ కుదింపు జరుగుతూ ఉంటే, ప్రభుత్వం తీసుకుంటున్నటువంటి చర్యలు ఏమిటి? ఆ రకంగా అవసరమైతే మేమందరం కూడా కలిసివస్తాము. ఇది చాలా ముఖ్యమైన programme కాబట్టి, గౌరవ మంత్రిగారిని వివరంగా సమాధానం ఇవ్వాల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు (పంచాయతీరాజ్ మరియు ఐ.టి. శాఖామాత్యులు): అధ్యక్షా, ముందుగా నేను శాసన మండలి సభ్యులందరికి ధన్యవాదాలు చెప్పాలి. గతంలో ఎప్పుడైతే కేంద్ర ప్రభుత్వం ఒక ప్రతిపాదన రూపంలో ఈ కార్యక్రమాన్ని కుదించే ప్రయత్నం చేసిందో, వెనువెంటనే తెలంగాణ ప్రభుత్వంలోని రెండు సభలు కూడా తీర్మానం ప్రతిపాదించడం జరిగింది. అప్పుడు గౌరవ ప్రతిపక్ష నాయకుడు ఒక మాట అన్నారు. యుపిఏ ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ కార్యక్రమాన్ని అనే ఒక పదాన్ని చేర్చమన్నారు.

నేను కూడా వారి సూచన మేరకు ఆ పదం చేర్చడం జరిగింది. ఒక ప్రభుత్వం మంచి చేసినప్పుడు గుర్తించి, గౌరవించడంలో తప్పులేదు. అప్పటి యుపిఏ ప్రభుత్వం తెచ్చిన కార్యక్రమాల్లో ఈ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఒక మంచి పథకం. ఏ మాటకి ఆ మాట చెప్పుకోవాలి. దానివల్ల ఈ దేశంలో ఆకలి చావులు తగ్గిన మాట వాస్తవం. అయితే ఈ పథకాన్ని కొంత కుదించే ఆలోచన కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి మాట వాస్తవం. అప్పటి కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి నితిన్ గడ్కరీ గారు ఆ దిశగా కొన్ని చర్చలు, మాకు కొన్ని hints కూడా ఇచ్చిన మాట వాస్తవం. దానికి అనుగుణంగానే మనం ఆ నాడు స్పందించి, వెంటనే శాసన సభలో, శాసన మండలిలో తీర్మానం చేయడం, తరువాత దక్షిణాది రాష్ట్రాల గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రుల సమావేశం కేరళలో జరిగింది. అక్కడికి నేను ప్రత్యేకంగా వెళ్లడం, వెళ్లి, ఆ సమావేశాల వేదిక మీద, అప్పటికే మారిన కేంద్ర మంత్రి శ్రీ వీరేంద్ర సింగ్ గారి దగ్గర కూడా చాలా గట్టిగా మన నిరసన గళాన్ని వినిపించడం జరిగింది. ఏ పరిస్థితులలో కూడా, ఈ దేశంలో అతగారిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ వర్గాలకు బాగా ఉపయోగపడుతున్న ఈ కార్యక్రమాన్ని కుదించవద్దని చాలా గట్టిగా చెప్పడం జరిగింది. అలాగే మన గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఢిల్లీకి వెళ్లినప్పుడు కేంద్ర మంత్రిగారికి రెండు సభల తీర్మానాలను వారికి అందించి, ఇది తెలంగాణ ప్రజల మనోగతంగా చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. దానికి అనుగుణంగానే ఈ రోజు కేంద్ర ప్రభుత్వం ఆ ప్రతిపాదనను విరమించుకున్నది. మొన్న చూసిన కేంద్ర బడ్జెటులో కూడా చాలా పథకాలకు కోత పెట్టారు కాని, ఉపాధి హామీ పథకానికి ఎంతయితే అవసరమో అంత మొత్తాన్ని, అంటే రూ.34,000కోట్లు యథాతథంగా పెట్టారు. ఏ రకంగా కూడా ఈ బ్లాకుల కుదింపు జరగదు అని కేంద్ర మంత్రిగారు చెప్పారు. బడ్జెటు కేటాయింపులని బట్టి చూస్తే కేంద్ర ప్రభుత్వం ఆ ప్రతిపాదనను విరమించుకున్నదని మేము భావిస్తున్నాము.

వారు ఇంకొన్ని నిర్దిష్టమైన ప్రశ్నలు అడిగారు. ఒకటి 49:51 నిష్పత్తిలో material and labour component ని మార్చినారా అని అడిగారు. ఆ ప్రతిపాదన కూడా కేంద్ర ప్రభుత్వం చేసిన మాట వాస్తవం. ఎందుకంటే productive assets ఇంకా నిర్మాణం కావాలంటే , ఉదాహరణగా మేము మన ఊరు, మన ప్రణాళిక అనే కార్యక్రమం తీసుకున్నాము. ప్రతి గ్రామానికి సంబంధించి ఆ గ్రామంలో ఉండే ప్రజల వద్ద నుండి అభిప్రాయాలు సేకరించినప్పుడు మాకు ప్రధానంగా కొన్ని సూచనలు వచ్చాయి. అందులో ప్రధానంగా వారు కోరుకుంటున్నది అక్కడ రోడ్ల వ్యవస్థ బాగు కావాలని, మంచి నీరు, పారిశుధ్యం మెరుగుపడాలని, స్కూల్స్‌కి ప్రహరీ గోడలు, ఇతర మౌలికమైన సమస్యలు ఏవైతే ఉన్నాయో, వాటి గురించి ప్రజలు చెప్పారు.ప్రతి గ్రామానికి సంబంధించి మా దగ్గర సమగ్ర సమాచారం ఉంది. అయితే productive assets గనుక మనం తీసుకోవాలనుకున్నప్పుడు, 60:40 శాతం, అంటే 60 labour component, 40 material component గతంలో ఉన్నప్పటికి కూడా, ఒకవేళ కేంద్ర ప్రభుత్వం దాన్ని పెంచి 51:49 చెయ్యాలనుకుంటే కూడా మనం ఉపాధి కూలీలు తగ్గించనవసరం లేదు. పని దినాలు కూడా తగ్గవు. పైపెచ్చు ఇంకా assets create చేసుకునేదానికి కూడా అవకాశం ఉంది. కేంద్రం వద్ద ఆ ప్రతిపాదన ఉన్న మాట వాస్తవమే అయినా, ఇంతమటుకు రాష్ట్రాలకు అధికారికంగా communicate చేయలేదు. వారు స్వచ్ఛ భారత్ గురించి అడిగినారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం రెండు నిర్దిష్టమైన కార్యక్రమాలు రూపొందించింది. ఒకటి Individual House Hold Latrines (IHHL). వాటిని మీరు పూర్తిస్థాయిలో ఉపాధి హామీ పథకం క్రింద కట్టండి, లేదా నిర్మల్ భారత్ అభియాన్ క్రింద డైరెక్టుగా డబ్బులు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి మాకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలు ఏమిటంటే మీరు స్వచ్ఛ భారత్ ప్రోగ్రాం క్రింద మరుగు దొడ్ల నిర్మాణ కార్యక్రమం ఏదైతే ఉన్నదో దానిలో ఒక గ్రామాన్ని పూర్తిగా ఉపాధి హామీ పథకం క్రింద గాని, లేదా నిర్మల్ భారత్ అభియాన్ ద్వారా గాని take up చేయండని చెప్పడం జరిగింది. స్వచ్ఛ భారత్ ప్రోగ్రాం కూడా స్వచ్ఛ తెలంగాణ పేరిట వారోత్సవాలు కూడా నిన్ననే ప్రారంభం అయినాయి. మనకు ఎన్నికల కోడ్ ఉన్నందువల్ల మేము అధికారికంగా ప్రారంభించ లేదు. కాని తెలంగాణ అంతటా కూడా స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ పేరు మీద పారిశుధ్య వారోత్సవాలు ప్రారంభిస్తున్నాము. రాబోయే నాలుగు సంవత్సరాలలో అటు ఉపాధి హామీ, ఇటు నిర్మల్ భారత్ అభియాన్ (EGS and NBA) రెండు పథకాల ద్వారా తెలంగాణలో మరుగు దొడ్డి లేని ఇల్లు ఉండకూడదనే లక్ష్యాన్ని పెట్టుకుని ముందుకు పోతున్నాము. ఆ దిశలో EGS లో కేంద్ర ప్రభుత్వం సూచించినట్లుగా కొన్ని గ్రామాలు take up చేస్తాము. తప్పకుండా మరుగు దొడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చి, ముందుకు పోతామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి: అధ్యక్షా, నాకున్న సమాచారం ఏమిటంటే రూ.24,000కోట్లు మళ్లించడం జరిగింది. The spirit of EGS will be affected. ఒక్క మరుగు దొడ్డికి రూ. 12,000.

స్వచ్ఛ్ భారత్ కూడా ఇంపార్టెంటే. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మేము కూడా చేసాం. కాకపోతే కాస్త కలర్ వేసి, దానికి కొత్త పేరు పెట్టారు. మంచిదే. మన ప్రాంతం, మన ఇల్లు అంతా శుభ్రంగా ఉండాలి. కాని ఉపాధి హామీ పథకానికి నిర్దేశించిన నిధులని ఈ రకంగా మళ్లించడం చేస్తే, ఎట్లా? పథకం దెబ్బ తింటుంది. యాంత్రీకరణ చేస్తున్నారని మీ మాటల్లోనే చెప్పారు. దయచేసి specific గా చెప్పండి, ఈ మళ్లింపు వలన, ఉపాధి హామీ పథకం ఏమన్నా effect అవుతుందా? ఒక మరుగు దొడ్డికి రూ.12,000. దేశ వ్యాప్తంగా రెండు కోట్ల మరుగు దొడ్లు నిర్మించే కార్యక్రమం. కాబట్టి దాని మీద గౌరవ మంత్రిగారు specific గా జవాబు చెప్పాలని నేను కోరుతున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వర రావుః అధ్యక్షా, ఈ ఉపాధి హామీలో గ్రామాలలో internal roads వేయలేనటువంటి వాటికి, నేను చేస్తున్న సూచన ఏమిటంటే side walls వేస్తే, మట్టి కొట్టుకొని పోకుండా, protect అయి, ఎక్కువ కాలం వాటికి రిపేర్సు చేసే అవసరం ఉండదు. ఈ ఉపాధి హామీ నిధులను ఆ కార్యక్రమానికి మళ్లించి, రోడ్లు వేయలేని చోట, side walls ను నిర్మించి, రోడ్లని protect చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, ఈ పంచాయతీ రోడ్లు, గ్రామాలలో పొలాలకు వెళ్లే రోడ్ల విషయయంలో, ఈ జంగిల్ కటింగ్ చేయడం లేదు. రోడుఏ శాంక్షన్ అయినప్పుడే, జంగిల్ కటింగ్ చేసి, రోడ్డు వేయడం జరుగుతుంది. తరువాత రోడ్డు వేసి వదిలేస్తారు, వదిలేసిన తరువాత ఈ చెట్లన్నీ పెరిగి, రోడ్డు మొత్తం close అవుతుంది. ఇవి రెగ్యులర్‌గా తిరిగే రోడ్లు కావు. మేము అనేది ఈ ఉపాధి హామీ పథకం లోనే జంగిల్ కటింగ్ చేయవచ్చు కదా అని. అలా చేయడానికి గతంలో norms లేవని చెప్పారు. మరి ఈ విషయంలో ఏమన్నా మార్పు చేసారా, మన ప్రభుత్వం అలాంటి ప్రతిపాదన ఏదన్నా చేసిందా? ఎందుకంటే ఆ రోడ్లు బాగుండాలంటే ఈ పక్కల ఉంటే జంగిల్ కటింగ్ చేయవలసి ఉంటుంది. ఈ విషయంలో మంత్రిగారి సమాధానం మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ః అధ్యక్షా, నిజామాబాద్ జిల్లాలో ఉపాధి హామీలో గత సంవత్సరం గాని, ఈ సంవత్సరం గాని పనులు జరిగినటువంటి సందర్భంలో, మెటల్ కంపోనెంట్ క్రింద, ఎస్సీ, ఎస్టీ వాడలలో సి.సి. రోడ్ల నిర్మాణానికి ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగింది. కాని ఈ సంవత్సరం ఏమయిందంటే ఉపాధి హామీలో కొంత వెనుకబడిపోయి, ఆ ఇచ్చినటువంటి proceedings అమలు కాలేదు. Metal components improve కాకపోవడం వల్ల పనులు జరగకుండా ఆగిపోయినాయి. మీ ద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే ఈ మార్చి 31 లోపల ఆ పనులు చేసుకోవడానికి అనుమతి ఇచ్చినట్లయితే, వచ్చే సంవత్సరం compulsory గా ఈ ఉపాధి హామీలో labour component ని పెంచుకోవడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి దయచేసి ఆ ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో మంజూరు చేసినటువంటి పనులు ఈ పదిహేను రోజుల్లో చేపట్టి, ఆ బిల్లు పేమెంటు చేయడానికి ప్రభుత్వం ఏమన్నా చర్యలు తీసుకుంటుందా అని అడుగుతున్నాను.

శ్రీ ఎం. ఎస్. ప్రభాకర్ రావు ః అధ్యక్షా, ఈ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసే ఆలోచన ఏమన్నా ఉందా? ఎందుకంటే వ్యవసాయం చాలా ఇంపార్టెంటు కాబట్టి, ఈ రోజు రైతులంతా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంది కాబట్టి , పంటల ఉత్పత్తి దెబ్బ తింటుంది కాబట్టి, inter-link చేసే ఉద్దేశ్యం ఏమయినా ఉందా?

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, ముందుగా గౌరవనీయులు శ్రీ సుధాకర రెడ్డిగారు అడిగిన ప్రశ్నకి IHHL అంటే Individual House Hold Latrines లో మరుగు దొడ్ల నిర్మాణానికి సంబంధించి, ఒక వెసులుబాటు ఉంది. అది కొత్తగా ఎన్.డి.ఏ. ప్రభుత్వం ఇచ్చిన వెసులుబాటు కాదు. గతంలో యుపిఏ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా ఈ వెసులుబాటు ఉంది. నా నియోజకవర్గంలో, అలాగే వారి జిల్లాలో కూడా గతంలో చాలా వరకు ఉపాధి హామీ పథకంలో IHHL నిర్మాణం take up చేయడం జరిగింది. స్వచ్ఛ్ భారత్ కార్యక్రమంలో మనం ఉపాధి హామీని అనుసంధానం చేసుకోవాలా, వద్దా అనేది మనకు ఉన్న option. ఒకవేళ మనం తెలంగాణ రాష్ట్రంలో, ఏ ఇంట్లో కూడా, మరుగు దొడ్డి లేని ఇల్లు ఉండకూడదు అని ఒక Mission made లో రాబోయే ఐదేళ్లలో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి అనుకుంటే, తప్పకుండా మనం ఉపాధి హామీని మనం వాడుకోవలసి ఉంటుంది, at the same time Nirmal Bharat Abhiyan తాలుకు నిధులు కూడా వాడుకునే అవకాశముంటుంది. కాబట్టి గౌరవ సభ్యులు అది గమనించాలని కోరుతున్నాను. ఈ పథకం యొక్క స్ఫూర్తి దెబ్బతింటుందని వారన్నారు. దెబ్బతినదని ఎందుకుంటున్నానంటే, ఒకటి యాంత్రీకరణ పెరుగుతుందని వారు చెప్పారు. 51ః49 నిష్పత్తి గనుక మారినట్లయితే, దాని వల్ల మరిన్ని positive, productive assets పెరుగుతాయి. ఉదాహరణకి, పోట్ల నాగేశ్వర రావు గారు చెప్పారు, retaining walls కట్టాలని. అప్పుడు రహదార్లు పకడ్బందీగా ఉంటాయని వారు అన్నారు.

అలాంటి కార్యక్రమాలు గాని, లేదా జంగిల్ కటింగ్ కాని, ఇవన్నీ తీసుకునే దానికి అవకాశం ఉండాలి, machinery వాడేదానికి అవకాశం ఉండాలి అంటే ఆ నిష్పత్తి ఒక తొమ్మిది శాతం తగ్గినట్లయితే అప్పుడు మనం మరింత material component వాడుకునే అవకాశముంటుంది. వారికి నేను ఇంకొక విషయం కూడా విజ్ఞప్తి చేయదల్చుకున్నాను.

ఈ రోజు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వెసులుబాటులో మనం వంద రోజుల పని దినాలు మనం కల్పించడానికి అవకాశముంది. దానిని 150 రోజులకు కూడా పెంచబోతున్నారు. మరి ఈ పరిస్థితుల్లో, ఇప్పుడ. మన దగ్గరున్న data కనుక చూసినట్లయితే మనం ప్రస్తుతం ఉన్న లక్ష్యాన్నే చేరుకోలేక పోతన్నావు.చాలా జిల్లాలలో, అత్యుత్తమంగా ఉపాధి హామీని అమలు చేసిన జిల్లాలో కూడా కేవలం 89 రోజులు మాత్రమే మనం ఉపాధిని కల్పించాము. అంటే ఇంకా 11రోజులు అక్కడ కూడా తక్కువగానే ఉన్నాము. ఇక్కడ పాయింట్ ఏమిటంటే నిష్పత్తిని మార్చడం వల్ల, చట్టం యొక్క స్ఫూర్తి దెబ్బతింటుందనడం కరెక్టు కాదు. ఎందుకంటే ఇప్పుడున్న వంద రోజుల పని దినాల టార్గెట్‌నే మనం చేరుకోలేక పోతున్నాము. ఆ దిశగా మనం కార్యక్రమాన్ని వేగవంతం చేయవలసిన అవసరం ఉంది. ఆ ప్రయత్నంలో భాగంగా ఇప్పటికే ఎనిమిది జిల్లాలలో సమీక్షలు చేస్తున్నాము. ఒక్క వరంగల్ జిల్లాలో నిర్వహించవలసి ఉంది. ఆ దిశగా కూడా మా ప్రయత్నాలు పెంచుతున్నాము. శ్రీ నాగేశ్వరరావు గారు, శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ గారు అడిగిన దానికి రెండింటిని కూడా ప్రభుత్వం పరిశీలించడానికి సిద్ధంగా ఉంది, కాని ultimate గా ఇదొక భారత ప్రభుత్వ చట్టం. ఏవైనా కొత్త పనులు చేయాలనుకున్నప్పుడు కేంద్ర ప్రభుత్వం యొక్క అనుమతి, ఆ solf wareలో మార్పులు అవసరమవుతాయి. మనం ఇంపార్టెంట్ అనుకున్న విషయం వారి దృష్టికి తీసుకువెళ్లి, వెసులుబాటు కల్పించుకునే అవకాశం ఉంది.

చివరగా, వ్యవసాయానికి అనుసంధానం చేసే అవకాశం ఉందా అని గౌరవనీయులు ప్రభాకర్‌గారు అడిగినారు. వారికి నేను చేసే విజ్ఞప్తి మేము కేరళ రాష్ట్రంలో సమావేశం జరిగినప్పుడు కూడా మన రాష్ట్రానికి ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం సూచించింది అధ్యక్షా, ఉపాధి హామీలో, తెలంగాణ రాష్ట్రంలో కేవలం 56 శాతం మాత్రమే వ్యవసాయానికి అనుబంధంగా జరుగుతా ఉన్నాయి. ఉదాహరణకి చెరువులు గాని, కుంటల పునరుద్ధరణ గాని, ఇతరత్రా గాని, వ్యవసాయానికి సంబంధించిన కార్యక్రమాలు జరుగుతున్నాయి. మిగతావి కూడా take up చేయండని చెప్పారు. వారిచ్చిన సూచనకి అనుగుణంగానే మనము ఈ సంవత్సరంలో 181 వ్యవసాయ గోడౌన్లను నిర్మాణం చేసుకోబోతున్నాము. ఒక్కొక్క గిడ్డంగి దాదాపు 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఉంటుంది. ఒక్కొక్క యూనిట్ ఖర్చు నలభై లక్షల రూపాయలు ఉంటుంది. తప్పకుండా వ్యవసాయ అనుబంధమయిన పనులు ఏవైతే ఉన్నాయో, వాటిని ఉపాధి హామీకి అనుసంధానం చేయాలని, మిషన్ కాకతీయలో చేపట్టని, చిన్నచిన్న కుంటలు, చెరువులు ఏవైతే ఉంటాయో, వాటిని కూడా ఉపాధి హామీలో తీసుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. వ్యవసాయ అనుబంధంగా ఉపాధి హామీని మరింత ఉధృతంగా వాడుకోవాలని కూడా ఉంది. ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు ప్రారంభించిందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మెన్ : మిగతా ప్రశ్నలకు ఆయా శాఖల మంత్రులు సమాధానం ఇచ్చినట్లుగా భావించవలెను. ప్రశ్నా సమయం పూర్తయింది. కాబట్టి, ఎవరైనా సభ్యులు ప్రత్యేక అంశం క్రింద ప్రస్తావించినట్లయితే, నోట్ చేసుకోడానికి అవకాశముంటుంది. నిన్నటి వరకు ఉన్న ప్రశ్నలు తీసుకున్నాము కాబట్టి, మళ్లీ placemen ఇవ్వలేము కాబట్టి, ఈ రోజు ప్రశ్నలను వాయిదే వేసే అవకాశం లేదు. Posting కష్టం. అందువల్ల సమాధానం ఇచ్చినట్లుగా భావించవలెను. ఎవరన్నా స్పెషల్ మెన్షన్ క్రింద చెప్పేదుంటే రెండు వాక్యాల్లో చెప్పాలి.

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ పోట్ల నాగేశ్వర రావు : అధ్యక్షా, ఖమ్మం జిల్లా, జూలూరుపాడు మండలం, పాపటపల్లి గ్రామంలో ల్యాండ్ – ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తి కాలేదు. రెవిన్యూ సర్వే పూర్తి చేసి, ఏ, ఏ సర్వే నెంబర్లలో ఎవరు పొషేషన్‌లొ మరియు ఎంజాయ్‌మెంట్‌లో ఉన్నారనే విషయం తేల్చకపోవడం వల్ల, నాలుగు సంవత్సరాలుగా బ్యాంకు అధికారులు రైతులకి అప్పులు ఇవ్వడం లేదు. కావున దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి, ఆ జిల్లా అధికారులను ఆదేశించి, ఎంజాయ్‌మెంట్‌సర్వేని పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను.

11.20 ఉ. శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, దేశంలో ఎక్కడా లేని రీతిగా ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు 43శాతం ఫిట్‌మెంటుతో కొత్త పే స్కేల్స్ అమలులోకి వస్తున్నాయి. ఉద్యోగులందరూ సంతృప్తికరంగా ఉన్న సమయంలో – నిన్న ఈనాడు పేపర్లో చూశాను, జూన్ 02 నుంచి ఇవ్వవలసిన బకాయిలను నగదు రూపంలో చెల్లించకుండా ప్రభుత్వం బాండ్లు ఇస్తున్నట్లుగా వార్తాపత్రికలలో కథనాలు వస్తున్నాయి. తద్వారా ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఇంత మంచి ఫిట్‌మెంటు ఇచ్చిన తర్వాత ఈవిధంగా బాండ్లు జారీ చేస్తామనే విధానం సరైనది కాదు. కాబట్టి

దాని మీద సంబంధిత మంత్రిగారు ఒక స్టేటుమెంటు ఇస్తే మా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులందరూ కూడా హర్షించడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి మీరు సంబంధిత మంత్రిగారి ద్వారా స్టేటుమెంటు ఇప్పిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ (ఆర్థిక శాఖామాత్యులు): అధ్యక్షా, గౌరవ సభ్యులు సుధాకర్ రెడ్డి గారు చెప్పింది వాస్తవం. దేశ చరిత్రలో ఉద్యోగులకు 43శాతం ఫిట్‌మెంటు ఇచ్చిన చరిత్ర లేదు. రెండో ముఖ్యమైన విషయం ఏమంటే, Prospective గా ఇచ్చారే తప్ప ఎప్పుడూ retrospective గా ఇచ్చిన చరిత్ర లేదు. జూన్ 02, 20134 నుంచి ఫిబ్రవరి, 2014 వరకు ఉద్యోగులకు రావలసిన బకాయిలు ఏవైతే ఉన్నాయో దాని గురించి ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చించి, వారి సూచనలు, సలహాల మేరకు మాత్రమే ఆ అంశం పరిష్కారం అవుతుంది. ప్రభుత్వం ఒక మంచి ఉద్దేశ్యంతో ఉద్యోగ వర్గాలకు ఇది సమకూరిస్తే ఎవరో గిట్టని వాళ్లు, పడని వాళ్లు, ఇంత పెద్ద ఫలితం/క్రెడిట్ ప్రభుత్వానికి దక్కుతోందనే jealousy ఉన్న వాళ్లు ఇలాంటి కన్ఫ్యూజన్ క్రియేట్ చేస్తే చేయవచ్చు. ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో ఉద్యోగులకు న్యాయం జరగాలనే ఆలోచించిందే తప్ప ఏదో మెలికలు పెట్టాలనే దుర్బుద్ధి ప్రభుత్వానికి లేదు. ఇలాంటి మెలికలు పెట్టే వాళ్లు, కన్ఫ్యూజన్ క్రియేట్ చేసేది వాళ్లే తప్ప ఇంత చేసి మేము ఎందుకు అలా చేస్తాం? ఎమ్మెల్సీ ఎలక్షన్స్ దృష్ట్యా ఎలక్షన్ కమిషన్ నుంచి కూడా పర్మిషన్ అడిగితే మొన్న పర్మిషన్ కూడా వచ్చింది. ఈరోజే మా ఫైనాన్స్ డిపార్టుమెంటు నుంచి విధివిధానాలతో కూడిన జీఓలను జారీ చేయబోతున్నామని మనవి చేస్తున్నాను. ఎప్పుడూ ప్రభుత్వం మీద విశ్వాసం ఉంచే ప్రయత్నం చేయాలని ఉద్యోగులను కోరుతున్నాను. ఈ ప్రభుత్వం Employees friendly Govenment మాత్రమే కాదు, కాలికి ముళ్లు గుచ్చుకుంటే పంటితో పీకుతామని ఏదైతే కెసిఆర్ గారు చెప్పారో ఎల్లవేళలా అదే ప్రయత్నం ఉంటుందే తప్ప వేరే ఉండదని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, స్పెషల్ మెన్షన్స్‌లో మంత్రులు కేవలం నోట్ చేసుకుంటారని తమరి ఆదేశాలు. అయితే magnanimityతో పెద్దలు రిప్లై ఇచ్చారు. ఆవిధంగానే నేను ప్రస్తావిస్తున్న అంశం మీద కూడా గౌరవ ఆర్థిక శాఖామంత్రిగారు రెస్పాండ్ అవుతారని ఆశిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం తర్వాత ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లోకి బుల్డోజ్ చేయడం జరిగింది. ఆర్డినెన్స్ ద్వారా చేశారు. 132 గ్రామ పంచాయతీలను, 300 హ్యామ్లెట్స్‌ని మాత్రమే సూచించారు. ఎలాగైతే ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుకి సంబంధించి మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు జాయింట్ సర్వే చేసి, డిజైనులో మార్పుకి అవకాశం ఉందా, ముంపుని తగ్గించడానికి అవకాశం ఉందా అనే విషయాన్ని అధ్యయనం చేస్తున్నారో, అదే రకంగా ఈ ఏడు మండలాల గురించి కూడా ఆలోచించాలి. గౌరవ ఆర్థిక శాఖామంత్రిగారు సభలోనే ఉన్నారు, మీద్వారా ప్రభుత్వానికి చెబుతున్నాను. ఆ ఏడు మండలాలలో 3.5లక్షల మంది గిరిజనులు, గిరిజనేతరుల అరణ్య రోదన ఉంది. అందుకే గోదావరి బోర్డు, పొరుగు రాష్ట్రం, మీరు – ముగ్గురూ కలిసి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ఆ ప్రాంతంలో ముంపును తగ్గించే ప్రయత్నం చేయండి. గిరిజనుల హక్కుల ఉల్లంఘన జరిగింది, అటవీ హక్కుల ఉల్లంఘన జరిగింది, షెడ్యూల్–5 ఉల్లంఘన జరిగింది, పీసా చట్టం ఉల్లంఘన జరిగింది. ఇన్ని ఉల్లంఘనలు ఉన్న నేపథ్యంలో, సహృదయంతో రాజ్యాంగబద్ధంగా పని చేసే ప్రభుత్వాలని అనుకుంటున్నాం కాబట్టి సర్వే చేసే కార్యక్రమం తక్షణమే చేపట్టవలసిందిగా ఖమ్మం జిల్లా ప్రజాప్రతినిధిగా కోరుతున్నాను.

రెండు – అక్కడ పని చేస్తున్న ఉద్యోగులు – మేము తెలంగాణాలోనే పని చేస్తామని ఇప్పటికే ఆప్షన్ కూడా పెట్టుకున్నారు. ఇంత వరకు దీని మీద స్పెసిఫిక్‌గా డెసిషన్ తీసుకున్నట్లుగా లేదు. ఏడు మండలాలలో affected employees ఎవరైతే ఉన్నారో, వాళ్లు మన తెలంగాణ బిడ్డలు, వాళ్లని తెలంగాణాలో absorb చేసుకునే అవకాశం ఉందా?

మూడు – మొన్నటి వరకు సహృదయంతో తెలంగాణ ప్రభుత్వం కరెంట్ సప్లై చేసింది. టెక్నికల్‌గా అయితే ఇవ్వవలసిన అవసరం లేదు. నీళ్లు, కరెంటు కొంత వరకు ఇచ్చారు. నిన్నటి నుంచి ఎ.పి. ప్రభుత్వం – అది మా ప్రాంతం, మేము ఇస్తామంటున్నారు. అది వాళ్ల సబ్జెక్టు. అనేక రకాలుగా ఇబ్బందులున్నాయి. కాబట్టి వెంటనే సర్వే చేపట్టి, ముంపు ప్రాంతాల ప్రజల కష్టనష్టాలను తెలుసుకుని న్యాయం చేయండి. స్థానికతకి సంబంధించి మీరు 1956ని ప్రాతిపదికగా తీసుకున్నపుడు ఇబ్బందులకు గురైన నేపథ్యంలో, దయచేసి ఆ ఖమ్మం జిల్లా ప్రజల రెస్క్యూకి రండి. ఖమ్మం జిల్లా ఉద్యమాలకు గుండెకాయ వంటిది. 1969లో ఖమ్మం జిల్లా ఇల్లెందులో పుట్టింది. ఆనవాయితీగా కాకపోయినా magnanimity తో, ఈ సమస్య యొక్క గంభీరతని దృష్టిలో పెట్టుకుని మంత్రిగారు స్పందిస్తారని మీద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, ఈవిషయం మీద ఇప్పటికే యునానిమస్‌గా అన్ని పార్టీలతో కలిసి తీర్మానం కూడా చేసుకున్నాం. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఆ ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో

కలుపుకున్నపుడు, స్వయంగా ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో మనం రాష్ట్ర బంద్‌కి కూడా పిలుపునిచ్చాం. మీరు లేవనెత్తిన ప్రశ్న చాలా న్యాయమైంది, ధర్మమైంది. నిజానికి ఆలోచన ఉన్న ఎవరైనా, ఏ పార్టీ అయినా కూడా ఆ మండలాలను అక్కడ కలపడం ఈరోజు సపోర్టు చేయరు. మనం చేసుకున్న జీఓలు కావచ్చు, ఆర్డర్స్ కావచ్చు, పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు మార్చుకునే అవకాశం ఉంటుంది. చట్టసభలు ఉన్నదే అందుకు. మనం చేసుకున్న జీఓలు గానీ, తీసుకున్న నిర్ణయాలు గానీ బ్రహ్మదేవుడు ఇచ్చినవి కావనేది మాభావన కాబట్టి, తెలంగాణ విషయంలో ప్రాణహిత–చేవెళ్లకి సంబంధించి ఏవిధంగానైతే సమీక్షించుకున్నామో, ఏవిధంగానైతే దాన్ని మోడిఫై చేసుకునే ప్రయత్నం చేస్తున్నామో అదే పద్ధతిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఆలోచించవలసిన అక్కర ఉంది. నిజానికి ఎంత బాధ ఉందంటే – ఆ ఏడు మండలాలకు ఆంధ్రప్రదేశ్‌తో అసలు సంబంధమే ఉండదు. వర్షాలు పడి ఆ ప్రాజెక్టు నిండితే వాళ్లు ఎన్నో వందల కిలోమీటర్లు తిరిగి పోవలసి వస్తుంది. ఆ రాష్ట్రం వాళ్లకి ఎప్పటికైనా జ్ఞానోదయం కలగకపోతుందా, మానవత్వ కోణంలో ఆలోచించకపోతారా, ఇంత సంకుచిత రాజకీయాలే ఎజెండాగా ఉంటాయా అని మన ఎదురుచూస్తున్నాం. ఎలక్ట్రిసిటీ విషయంలో కావచ్చు, ఆ ఉద్యోగులకు జీతాలు ఇచ్చే విషయం కావచ్చు, ఆ ప్రజానీకానికి సంక్షేమ కార్యక్రమాలు అందించే విషయంలో కూడా మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తప్పకుండా మరొకసారి ఈ శాసన పరిషత్‌లో, శాసన సభలో యునానిమస్‌గా తీర్మానం చేసుకుని మానవతా కోణంలో ఆ ప్రభుత్వం ఆలోచించమని కోరుతూ ఒక తీర్మానం పంపించే ఆస్కారం ఉంది.

శ్రీ కె.ఆర్. ఆమోస్(శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, హైదరాబాదు స్టేట్‌లో ఇప్పుడున్న బేగంపేట ఎయిర్‌పోర్టు, దానికి అనుబంధంగా ఉన్న ప్రాపర్టీస్ అన్నీ కూడా దక్కన్ ఎయిర్‌వేస్ క్రింద ఉండేవి. వాటిని కేంద్ర ప్రభుత్వం ఇష్టమొచ్చినట్లుగా తీసుకుపోతోంది. ఏవియేషన్ అకాడమీ తరఫున ఆ ల్యాండుని డిఫెన్స్ వాళ్లకు ఇవ్వాలని, లేదా వేరే వాళ్లకి ధారాదత్తం చేయాలనే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే దీని మీద స్పందించి ఒక నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది, ఆ 30ఎకరాల ఆస్తి మనకు రావలసి ఉంది. ముందు దక్కన్ ఎయిర్‌వేస్ తరఫున ఉండేది, తర్వాత దాన్ని బేగంపేట ఎయిర్‌పోర్టుగా మార్చారు. కేంద్ర ప్రభుత్వం తన ఇష్టమొచ్చినట్లుగా చేస్తోంది కాబట్టి అలా గాకుండా ఆ ప్రాపర్టీస్ మన ఆధ్వర్యంలోనే ఉండాలనేది నా ఉద్దేశ్యం .

మిస్టర్ ఛైర్మన్: కెటిఆర్ గారూ, గౌరవ సభ్యుల చెప్పిన విషయాన్ని నోట్ చేసుకుని సంబంధిత మంత్రిగారికి తెలియజేయండి.

శ్రీ కె.టి.రామారావు: ఓ.కె. సార్, నోట్‌చేసుకున్నాను, సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, ప్రశ్న వేసే అవకాశం లేకపోయినా స్పెషల్ మెన్షన్ చేయడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణాలో నాలుగు షుగర్ ఫ్యాక్టరీస్ ఉన్నాయి. వీటి విషయంలో ప్రభుత్వం పాలసీ ప్రకటించినట్లుగా నేను పేపర్లలో చదివాను. నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి నిజామాబాదు జిల్లాలో బోధన్, మెట్‌పల్లి, మరియు జహీరాబాదులో మూడు ఫ్యాక్టరీస్ ఉన్నాయి. అలాగే నిజామాబాదు జిల్లాలో ఒక కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ కూడా ఉంది. గత ప్రభుత్వాలు తీసుకున్న పాలసీ నిర్ణయాలు తప్పని మనం అనేక సందర్భాలలో చెబుతూ వచ్చాం. మేము టేకోవర్ చేస్తామని వీళ్లు చెప్పడం జరిగింది మాజిల్లాకి చెందిన మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డిగారికి చాలా అనుభవం ఉంది. ఆ షుగర్ ఫ్యాక్టరీల గురించి వారికి తెలుసు. కోఆపరేటివ్ యాక్ట్ క్రింద వాటిని కన్వర్ట్ చేయాలని ఆలోచిస్తున్నామని గతంలో అన్నారు. కోఆపరేటివ్ యాక్టు క్రింద ఉన్న షుగర్ ఫ్యాక్టరీస్ ఇప్పటికే నడిచే పరిస్థితుల్లో లేవు. వాటిని ప్రభుత్వపరంగా టేకోవర్ చేస్తామన్నారు. టేకోవర్ చేసి నడిపిస్తే బాగుంటుంది. ఏవిధంగా చేసినా టెండర్లు తీసుకున్న వ్యక్తులు ఎవ్వరైతే ఉన్నారో వారికి లాభం లేకుండా చేయండి. ఇప్పుడు ప్రభుత్వం వాటిని టేకోవర్ చేసుకుంటే వాళ్ల నెత్తిన పాలు పోసిన వాళ్లవుతారు. వాళ్లకు ఎలాంటి డబ్బులు ఇవ్వొద్దు. ఇంత కాలం వాళ్లు ఎంజాయ్ చేశారు, ఇన్నాళ్లు రూల్స్ అతిక్రమించారని, ఉన్న అగ్రిమెంటును ఉల్లంఘించారనే ఆరోపణ ఉంది. మళ్లీ వాళ్లకి లాభం చేకూర్చే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటోందని పేపర్లలో వచ్చింది కాబట్టి ప్రభుత్వానికి నేనొక సూచన చేస్తున్నాను. వారికి లాభం చేకూర్చే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోకూడదని నేను కోరుతున్నాను. కోఆపరేటివ్ యాక్టు క్రింద మీరు కన్వర్ట్ చేస్తే అది నడిచే పరిస్థితిలో లేదు. గౌరవనీయులు శ్రీనివాసరెడ్డిగారు మహారాష్ట్రకి వెళ్లి షుగర్ ఫ్యాక్టరీస్ విషయంపై స్టడీ చేసి రావడం జరిగింది. అంత దూరం అవసరం లేదు సార్. ఆల్‌రెడీ నిజామాబాదు జిల్లాలో కోఆపరేటివ్ యాక్టు క్రింద నడిచే సారంగపూర్ షుగర్ ఫ్యాక్టరీ గత పది సంవత్సరాల నుంచి మూతపడి ఉంది. దాన్ని ఓపెన్‌చేయాలని అనేక సందర్భాలలో ప్రయత్నం చేశారు, కానీ సాధ్యం కాదని తెలిసింది. నిజాం కాలం నుంచి ఈ నాలుగు షుగర్ ఫ్యాక్టరీలను కోఆపరేటివ్ యాక్టు–1995 క్రింద తీసుకొస్తే అవి మూతపడే పరిస్థితి వస్తుంది. కాబట్టి ప్రభుత్వం నిర్ణయం తీసుకోబోయే ముందు నేను రెండు సూచనలు చేస్తున్నాను. ఒకటి – మీరు తీసుకునే నిర్ణయం ఇప్పుడున్న యాజమాన్యానికి

లాభం చేకూర్చే విధంగా ఉండకూడదు. రెండు– వీటిని 1995 కోఆపరేటివ్ యాక్ట్–1995 క్రింద తీసుకొస్తే అవి నడిచే పరిస్థితి ఉండదని నా అభిప్రాయం .

మిస్టర్ ఛైర్మన్: మంత్రి శ్రీనివాసరెడ్డి గారు నోట్ చేసుకున్నారు. స్పెషల్ మెన్షన్‌లో ఒక లైనో, రెండు లైన్లో చెబుతారు అది ఆనవాయితీ. మీరు మొత్తం చెబుతున్నారు.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, రెండు తెలుగు రాష్ట్రాలలో రోజు రోజుకి రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో నలుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మెదక్ జిల్లాలో ఇద్దరు, నల్గొండ జిల్లాలో ఒకరు, వరంగల్ జిల్లాలో ఒకరు ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మహత్య పరిష్కారం కాదు, మీకు ప్రభుత్వం అండగా ఉంటుందని పబ్లిక్‌లోకి ఒక మెస్సేజ్ వెళ్లేలా ఆ పార్టీ ఈ పార్టీ అనకుండా అందరమూ కలిసి ముందుకు పోదాం. ఆర్థిక సహాయం చేయడానికి జీ.ఓ. నెం.421 ఉంది, ఇచ్చే ఆర్థిక సహాయాన్ని పెంచడమా లేక మరొకటా అలోచించాలి. ఇప్పటికే 25శాతం అప్పులు మాఫీ చేశాం, 75శాతం ఇంకా మాఫీ చేయవలసి ఉంది, వన్‌టైమ్ సెటిల్‌మెంటు క్రింద చేస్తామంటూ మ్యాసివ్‌గా ప్రజల్లోకి వెళ్లి, ఆత్మహత్య పరిష్కారం కాదు, ప్రభుత్వం మిమ్ములను ఆదుకుంటుందనే ధైర్యం, భరోసా ఇచ్చే కార్యక్రమం చేపడుతుందా? చెప్పాలని కోరుతున్నాను. రోజు రోజుకి పెరుగుతున్న రైతుల ఆత్మహత్యలను ఆపే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: (సభలో ఉన్న మంత్రులను ఉద్దేశించి) వారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకుని సమాధానం పంపండి.

శ్రీ సబావత్ రాములు నాయక్: అధ్యక్షా, గిరిజనులు చిన్న చిన్న ఇండస్ట్రీస్ పెట్టుకున్నారు. ప్రొక్లెయినర్స్, ట్రాక్టర్లు, టిప్పర్లు తీసుకున్నారు. గత మూడు సంవత్సరాల నుంచి వారికి సబ్సిడీ ఇవ్వడం లేదు. యస్సీ, బిసి, మైనారిటీలకు ఇస్తున్నారు గానీ యస్టీలకు ఇవ్వడం లేదు. పెండింగులో ఉన్న సబ్సిడీని త్వరితగతిన విడుదల చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

## ప్రభుత్వ ప్రతిపాదనలు

**"2015–2016:**

**ప్రభుత్వ లెక్కల సమితి, ప్రభుత్వ అంచనాల సమితి మరియు ప్రభుత్వ రంగ**

**సంస్థల సమితి సభ్యులుగా నలుగురు సభ్యుల చొప్పున ఎన్నుకొనుట" గురించి**

MR. CHAIRMAN: Now, we will take Item No.III of the Agenda i.e. Government Motions.

SRI K. T. RAMA RAO, MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT AND INFORMATION TECHNOLOGY (ON BEHALF OF THE MINISTER FOR IRRIGATION AND LEGISLATIVE AFFAIRS): Chairman Sir, I beg to move that:

"That the Members of this House do proceed to elect 4 Members from among its Members as Members of the Committee on Public Accounts for the year 2015-16, in the manner required under Rule 263 of the Adhoc Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Council." be considered.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Members of this House do proceed to elect 4 Members from among its Members as Members of the Committee on Public Accounts for the year 2015-16, in the manner required under Rule 263 of the Adhoc Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Council." be considered.

(PAUSE)

The Motion was carried.

SRI K. T. RAMA RAO, MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT AND INFORMATION TECHNOLOGY (ON BEHALF OF THE MINISTER FOR IRRIGATION AND LEGISLATIVE AFFAIRS): Chairman Sir, I beg to move that:

"That the Members of this House do proceed to elect 4 Members from among its Members as Members of the Committee on Estimates for the year 2015-16, in the manner required under Rule 264 of the Adhoc Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Council." be considered.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Members of this House do proceed to elect 4 Members from among its Members as Members of the Committee on Estimates for the year 2015-16, in the manner required under Rule 264 of the Adhoc Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Council." be considered.

(PAUSE)

The Motion was carried.

SRI K. T. RAMA RAO, MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT AND INFORMATION TECHNOLOGY (ON BEHALF OF

THE MINISTER FOR IRRIGATION AND LEGISLATIVE AFFAIRS): Chairman Sir, I beg to move that:

"That the Members of this House do proceed to elect 4 Members from among its Members as Members of the Committee on Public Undertakings for the year 2015-16, in the manner required under Rule 265 of the Adhoc Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Council." be considered.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Members of this House do proceed to elect 4 Members from among its Members as Members of the Committee on Public Undertakings for the year 2015-16, in the manner required under Rule 265 of the Adhoc Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Council." be considered.

(PAUSE)

The Motion was carried.

**ప్రకటన**

**"2015-2016:**

**ప్రభుత్వ లెక్కల సమితి, ప్రభుత్వ అంచనాల సమితి మరియు ప్రభుత్వ రంగ సంస్థల సమితి సభ్యుల ఎన్నిక షెడ్యూల్" గురించి**

MR. CHAIRMAN: Now, I have an announcement to be made.

In accordance with the practice for conduct of Elections to the Committee of Public Accounts, Committee on Estimates and Committee on Public Undertakings for the year 2015-2016 and according to the principle of proportional representation by means of single transferable vote, I fix the following programme :

| | | |
|---|---|---|
| 1. | Last date for filing of Nominations | : up to 3.00 P.M. on 23.03.2015 |
| 2. | Date of scrutiny of Nominations | : at 5.00 P.M. on 23.03.2015 |
| 3. | Last date for withdrawal of Candidatures | : up to 3.00 P.M. on 24.03.2015 |
| 4. | Date on which a Poll shall if necessary, be held | : between 10.00 A.M. and 1.00 P.M. on 25.03.2015. |

(The House, then adjourned at 11.36 a.m. for tea break for 15 minutes)

12.00 మ.

(After tea break, the House reassembled at 12.10 p.m. with the Hon'ble Chairman in the Chair)

MR. CHAIRMAN: I request the Law Minister to move the Government's Resolution.

**ప్రభుత్వ తీర్మానం**

**"కొత్తగా ఏర్పడిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు హైదరాబాదులోని ఉమ్మడి హైకోర్టు న్యాయస్థానాన్ని తక్షణం విభజించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుట" గురించి.**

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:

2014, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని 31వ విభాగంతోపాటు భారత రాజ్యాంగలోని 214వ పరిచ్ఛేదంలోని నిబంధనల ప్రకారం కొత్తగా ఏర్పడిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సదుపాయం కలిగించడానికి తక్షణం హైదరాబాదులోని ఉమ్మడి హైకోర్టు న్యాయస్థానాన్ని విభజించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానిస్తున్నది.

MR. CHAIRMAN : The question is:

"That 2014, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని 31వ విభాగంతోపాటు భారత రాజ్యాంగలోని 214వ పరిచ్ఛేదంలోని నిబంధనల ప్రకారం కొత్తగా ఏర్పడిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సదుపాయం కలిగించడానికి తక్షణం హైదరాబాదులోని ఉమ్మడి హైకోర్టు న్యాయస్థానాన్ని విభజించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానిస్తున్నది."

(Pause)

Motion moved and the Government's Resolution was adopted.

**2015-16 సంవత్సరపు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)పై చర్చకు ఆర్థిక మంత్రి సమాధానం**

2015-16 బడ్జెట్‌పై జరిగిన సాధారణ చర్చకు ఆర్థిక శాఖా మాత్యులు సమాధానం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: 2015-16 సంవత్సరానికి గాను బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా శాసన మండలిలో అనేకమంది పెద్దలు సర్వ శ్రీ డి. శ్రీనివాస్, ఎం. రంగారెడ్డి, పొంగులేటి సుధాకర్ రెడ్డి,

ఎం. ఎస్. ప్రభాకర్ రావు, పొట్ల నాగేశ్వర రావు, అరికెల నర్సారెడ్డి, కె. దిలీప్‌కుమార్, డా.కె.నాగేశ్వర్, సయ్యద్ అల్తాఫ్ రజ్వీ, మహమ్మద్ అలీ షబ్బీర్, పాతూరి సుధాకర్ రెడ్డి, కర్నె ప్రభాకర్, ఎన్.రాజలింగం, సబావత్ రాములు నాయక్, బి.వేంకటేశ్వర్లు, బి.వెంకట్రావు, మహమ్మద్ అలీ షబ్బీర్, బలసాని లక్ష్మీనారాయణ, పూల రవీందర్, కాటేపల్లి జనార్దన రెడ్డి, ఉళ్లోళ్ల గంగాధర్ గౌడ్ మరియు ఫారూక్ హుస్సేన్ గౌరవ సభ్యులు వారి అనుభవాన్ని జోడించి అనేక గొప్ప సూచనలు, సలహాలు ఇవ్వడమే కాకుండా బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగంగా వారి సహాయ సహకారాలను అందిస్తామని చెప్పడం జరిగింది. వారందరికి కూడా ప్రభుత్వ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ డి.శ్రీనివాస్ గారు మన సభలో గౌరవ ముఖ్యమంత్రి రావాలని, అనేక సమస్యల మీద కొంత నివృత్తి కావాల్సిన అవసరం ఉందని, శాసనమండలి ప్రాధాన్యత గుర్తించాలంటే గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ సభకు రావాలన్న సందర్భంలో వారు ఈ సభకు వచ్చి కూలంకషంగా చర్చించడం జరిగినట్లుగా నేను భావిస్తున్నాను. అనేక సమస్యలు ఆ సందర్భంగా ప్రస్తావనకు వచ్చినట్లుగా, వాటికి కొంత పరిష్కారం దొరికినట్లుగా భావిస్తున్నాను.

కాబట్టి మళ్లీ నేను ఎలాబరేట్‌గా సమాధానాలు చెప్పే పద్ధతిలో కాకుండా, క్లుప్తంగా కొన్ని విషయాలు మాత్రమే చెప్పదలచుకున్నాను. ఎందుకంటే చాలా మంది సభ్యులు చాలా ప్రశ్నలు కూడా లేవనెత్తారు. అందులో పెద్దలు శ్రీ డి. శ్రీనివాస్ గారు, శ్రీ ఎం. రంగారెడ్డి గారు, శ్రీ పొట్ల నాగేశ్వర రావు గారు విలువైన ప్రశ్నలు కూడా లేవనెత్తడం జరిగింది. వాటిని నివృత్తి చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నది.

ఈ తొమ్మిది నెలల కాలంలో నాకు తెలిసి దేశంలో ఏర్పడ్డ కొత్త రాష్ట్రాలలో ఇంత తొందరగా ప్రభుత్వ పరంగా యంత్రాంగం గాడిలో పడడం, సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేయడం ఎక్కడా జరగకపోవచ్చు. అది తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సాధ్యం అయింది.

అనేక బాలారిష్టాలు, అనుమానాలు, విమర్శలు ఎదుర్కొన్నాము. తెలంగాణ రాజకీయ వ్యవస్థకు పరిపాలించుకొనే నైపుణ్యం ఉందా? చదువు రాదు, భాష రాదు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అంధకారం అయ్యేటువంటి ఆస్కారం ఉంది, తన కాళ్లమీద తాను నిలవలేదు అనేటువంటి అనేక విమర్శలు ఆనాడు ఉండే. కానీ ఈవేళ అవన్నీ పటాపంచలు చేస్తూ వాటన్నింటినీ కూడా కాలగర్భంలో కలిపి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం గొప్పగా అభివృద్ధి చెందడానికి ఆస్కారమున్న నగరం, రాష్ట్రంగా ఆ స్థాయిని సంతరించుకోవడం మనందరికి శుభసూచకం, గౌరవం అని కూడా భావిస్తున్నాను.

గతంలో ఏ సమస్యలైతే లేవనెత్తారో, అవన్నీ పటాపంచలు అవడమే కాకుండా, ఈరోజు యావత్ తెలంగాణ ప్రజానీకానికి పూర్తి విశ్వాసాన్నిస్తూ, అభివృద్ధి చెందగలిగే ఆస్కారం ఉండే రాష్ట్రంగా ఏర్పడుతున్నది. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ వస్తదా? రాదా? అనేటువంటి సందేహం ఉన్నటువంటి రోజుల్లో కళ్లముందే తెలంగాణ రాష్ట్రం సాధించుకొని, ఎంతో గౌరవంగా సాధ్యమే అని వారు భావించుకున్నారో, బంగారు తెలంగాణ నిర్మాణంలో కూడా తప్పకుండా తెలంగాణ ప్రజలకు అది సాధ్యమైతదీ అనే విశ్వాసాన్ని కల్పించడంలో సఫలమైనట్లుగా నేను భావిస్తున్నాను. నేను తొమ్మిది నెలల కాలంలో సాధించిన అతి గొప్ప విజయంగా కూడా నేను భావిస్తున్నాను.

ప్రపంచంలో ఉన్నటువంటి ఇన్‌వెస్టర్స్ ఎవరైతే ఉన్నారో, వ్యాపారవేత్తలు ఎవరైతే ఉన్నారో హైదరాబాద్ ఇప్పటికే గొప్ప నగరంగా విలసిల్లుతున్నప్పటికీ ఒక ఐటి హబ్‌గా అనేక పరిశ్రమలకి నిలయంగా ఉన్నప్పటికి, ఇంకా పరిశ్రమలు రావడానికి, ఇంకా ముందుకు పోవడానికి ఆస్కారం ఉన్నటువంటి విశ్వాసాన్ని కలిగించింది. నాకు తెలిసి ఈరోజు అనేక పెద్ద, పెద్ద కంపెనీలు కావచ్చు, మల్టీ నేషనల్ కంపెనీలు కావచ్చు ఎంక్వైరీ చేస్తున్న పరిస్థితి చూస్తున్నాము.

The beauty of Hyderabad is ఇది భౌగోళికంగానే అనువైన ప్రాంతం. ఎవరో వ్యక్తులు చేస్తేనో, ఒక పార్టీ చేస్తేనో కాదు. భౌగోళికంగా గొప్ప నగరంగా వెలిసిన ప్రాంతం కాబట్టి, దానికి తోడుగా తెలంగాణ ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి గారు అనేక రకాల నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. దానిలో ప్రధానంగా, Law and Order గొప్పగా లేకపోతే, ఆ విశ్వాసం కలిగించకపోతే అభివృద్ధికి ఆస్కారం లేదని చెప్పి మొట్టమొదటగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పడగానే రూ.300కోట్లు కేటాయించి పోలీస్ వ్యవస్థను పటిష్టం చేసిన ఘనత కూడా తెలంగాణ ప్రభుత్వానికే దక్కింది. నాకు తెలిసి ఎవరైనా ఫోన్ చేస్తే రెస్పాన్స్ వస్తుందనే విశ్వాసం ఉండేది కాదు. ఈరోజు ఫోన్ చేస్తే, ఎటువంటి ఆపద ఉన్నా, ఆ వ్యక్తి దగ్గరకు పోయి నీ ఆపద ఏమిటని అడిగేటువంటి పరిస్థితి వచ్చింది. నలభై, యాభై ఏండ్ల క్రితం నుండీ ఉన్నటువంటి డొక్కు జీపులతో పోలీస్ వ్యవస్థ నిర్వీర్యంగా ఉండేది. ఈరోజు హైదరాబాద్‌లోనే కాదు, మొత్తం తెలంగాణ వ్యాప్తంగా మనం ఎట్లైతే వేగంగా ప్రయాణం చేస్తున్నామో అలా ప్రతి పోలీస్ స్టేషన్‌కి మాడ్రన్ వాహనాలు ఇచ్చుకున్న చరిత్ర మనదే.

12.20 ప. మనం కనుక అరెస్టయి, పోలీస్ స్టేషనుకి పోతే భోజనం పెట్టేదిక్కు ఉండేది కాదు. చివరికి కేసు కోసం పోతే, స్టేషనరీ షాపుకి పోయి, పేపర్ బండిల్ తెమ్మని చెప్పే దౌర్భాగ్య పరిస్థితి ఉండేది. అక్కడ కూడా మార్పులు తెచ్చాం. Rural Police Stationకి రూ. 25,000, అలాగే ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్‌లోని పోలీస్ స్టేషనుకి రూ.50,000, మరి హైదరాబాద్ లాంటి కార్పొరేషన్‌లోని పోలీస్ స్టేషనుకి రూ.75,000, ఒక ఉద్యోగి మొదటి తారీఖు నాడు జీతం ఎలాగైతే పొందుతాడో, ఆ పద్ధతిలో allocate చేసి, ఇవ్వాళ మొత్తం పోలీసు వ్యవస్థకి జవసత్వాలు అందించినటువంటి, భరోసా ఇచ్చినటువంటి, బాధ్యతని గుర్తు చేసినటువంటి ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని మనవి చేసుకుంటున్నాను. మనం బడ్జెట్ అనగానే అధికార పార్టీ సభ్యులు మాత్రమే దానికి support చేస్తారని, అలాగే ప్రతిపక్షాలు దానిని పూర్తిగా వ్యతిరేకిస్తారని ఆ రకమైన ఆలోచన కాకుండా, ఆ narrow thinking కాకుండా, broadగా, ఎవరో ఒకరిద్దరు వ్యక్తులుండొచ్చు, కాని ఇప్పటివరకు అన్ని పక్షాలు సూచనలు, సలహాలు ఇచ్చే పద్ధతి పాటిస్తున్నాము తప్ప, ఎక్కడ కూడా కువిమర్శలకి ఆస్కారం కనబడడం లేదు. ముఖ్యమంత్రిగారు చెబుతుంటారు. మనం ruling class అనేటటువంటి మనస్తత్వం ఉండొద్దు. మనకు ఉండవలసింది serving class అనేటటువంటి nature ఉండాలి. ఇవ్వాళ after all మనకొచ్చే MLA పదవులు గాని, MLC పదవులు గాని, ప్రజలు మనకు పెట్టే భిక్షే , ప్రజల ఓట్లతో మనకు దక్కిన అవకాశం అని గుర్తుంచుకోవాలి.

నాకు తెలుసు అధ్యక్షా! పది సంవత్సరాల కాలంలో, శాసన సభలో, అనేక సందర్భాలలో చర్చలు జరుగుతున్నప్పుడు, మీరు చెబితేనే మాకు తెలుస్తుందా, మీరు సూచనలు చేస్తేనే నిర్ణయాలు తీసుకుంటామా అన్న మాటలు విన్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కాని ఈ తెలంగాణ ప్రభుత్వం అట్లాకాదు. పెద్దలు శ్రీ డి. శ్రీనివాస్‌గారు, అలాగే శ్రీ షబ్బీర్ అలీ గారి వంటి అనుభవం ఉన్నవారు ఉన్నారు. తప్పకుండా తెలంగాణ ప్రభుత్వం వారి సలహాలను positiveగా స్వీకరించే ప్రయత్నం చేస్తుందే తప్ప, ఎక్కడా కూడా వాటిని నేను విమర్శలుగా భావించను. ఏ నాడైనా అధికారంలో ఉన్నవారికి కొంత బ్రోకర్లు గాని, కొందరు పైరవీకారులు కాని, కలుస్తుంటారు. పని ఒత్తిడిలో కొన్ని వాస్తవ విషయాలు వారికి తెలియకుండా పోయే అవకాశం ఉంటుంది. కాని ప్రజా క్షేత్రంలో ప్రజలకు సంబంధించిన సమస్యలు ప్రతిపక్షాల దగ్గరకు పోయి, వాటిని మీరు లేవనెత్తండి, మీరు మా పక్షాన నిలవండి అంటారు గాబట్టి, తప్పకుండా వారు ప్రజల సమస్యల గురించి ప్రస్తావించవలసిన బాధ్యత ఉంటుంది. అలాంటి ప్రజా సమస్యలు అవి న్యాయమయినవి అయినప్పుడు, నిజమయినవి అయినప్పుడు, మా లాంటి ప్రభుత్వాల దృష్టికి వచ్చినప్పుడు, వాటిని పరిష్కరించే ఆస్కారం ఉంటది కాబట్టి, తప్పకుండా వారి బాధ్యతని వారు నిర్వర్తిస్తున్నట్లుగా నేను భావిస్తాను అధ్యక్షా.

ఈ రోజు కొద్దిమంది రైతుల ఆత్మహత్యల సమస్యను ప్రస్తావించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం అనేక సందర్భాలలో, అనేక విషయాల పైన కొంత స్పష్టత ఇచ్చినప్పటికి, మళ్లీ,మళ్లీ మీరు లేవనెత్తే ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి, ఉన్నంతలో కొంతయినా clarify చేయవలసిన అక్కర ఉందని నేను భావిస్తూ, వివరించే ప్రయత్నం చేస్తాను. అందులో ప్రధానమైన సమస్య electricity, విద్యుత్తు పంపిణీ విషయంలో ఎట్లా సాధ్యమవుతుందని ఒక అనుమానం వ్యక్తం చేసారు. మేము గతంలో చెప్పాం. తెలంగాణ ప్రభుత్వానికి commitment వుంది. తెలంగాణ ప్రభుత్వానికి conviction వుంది. 14 సంవత్సరాల ఉద్యమ చరిత్రలో ఎన్ని అవమానాలు ఎదురయినా, కనుచూపు మేరలో ఒక్కొక్కసారి దరి కనపడకపోయినా, దారి కనపడకపోయినా కూడా, అకుంఠిత దీక్షతో మేము ఎట్లయితే ప్రయత్నం చేసినామో, ఉద్యమంలో పాల్గొని, గమ్యాన్ని ముద్దాడామో, ఇక్కడ కూడా మనసుంటే మార్గముండే ఆస్కారముంటది. తెలంగాణ ప్రభుత్వం మనసున్న ప్రభుత్వం. తెలంగాణ ప్రభుత్వం సాధ్యం చెయ్యాలని తపన ఉన్న ప్రభుత్వం కాబట్టి, అదే commitmen, అదే conviction తోటి ఇవ్వాళ పరిపాలనలో కూడా ఆ ఒరవడిని కొనసాగిస్తుంది. Electricity విషయంలో 23,000 MW ఎక్కడినుంచి వస్తుంది అనడుగు తున్నారు. 4320 MW థర్మల్ విద్యుత్తు మనకు ఉన్నది. 2000 MW పై చిలుకు agreemen లో భాగంగా ఆంధ్ర ప్రాంతం నుండి వస్తుంది. దానికి ఇవ్వాళ bifurcation లో భాగంగానే 4000 MW NTPC ద్వారా పెట్టాలని మనకు రాసి ఉన్నది కాబట్టి, ఒక్క రూపాయి కూడా రాష్ట్రప్రభుత్వం పైన భారం పడే ఆస్కారం లేదు.

అదే విధంగా ఛత్తీస్‌ఘడ్ నుంచి కొనుక్కునే కరెంటు విషయంలో కూడా ప్రభుత్వపరంగా బడ్జెట్‌లో కేటాయించవలసిన అవసరం లేదు. అలాగే నెల్లూరులో PPAలు కావచ్చు, ఇవన్నీ లెక్క కడితే దాదాపు 17,000 MW వరకు ఉంటుంది. పాతది, కొత్తది కలిపితే 17,000 MW వరకు రాష్ట్రప్రభుత్వ పరంగా బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా allocate చేయవలసిన అక్కర లేదు. Allocate చేయవలసింది

ఒకే ఒక్కటి. అది సింగరేణి, Genco ద్వారా ఉత్పత్తి అయ్యేటటువంటి 6000 MW కరెంటు విషయంలో మాత్రమే అని మనవి చేసుకుంటున్నాను అధ్యక్షా. దానికొరకు రూ.36,000 కోట్లు ఖర్చయ్యే ఆస్కారం ఉంది. ఆ ముప్పై ఆరువేల కోట్లలో ఇప్పటికే మీకు తెలుసు Genco మీద ఎంత అపారమైన విశ్వాసం ఉందో, REC కావచ్చు, Power Grid Corporation కావచ్చు, వాళ్లందరు కూడా గతములో ఋణాలు ఇచ్చినయి కాబట్టి, ఆ ఋణాల సందర్భంగా పేమెంటు చాలా గొప్పగా ఉంది కాబట్టి, మన కంపెనీ మీద మంచి reputation ఉంది కాబట్టి, అలాంటి సందర్భాలలో పదిశాతం వాటా ఉంటే సరిపోయే ఆస్కారం ఉంటుంది కాబట్టి, Gencoకి ఆ పేరు ఉంది కాబట్టి, రూ.36,000 కోట్లలో పదిశాతం అంటే రూ.3,600 కోట్లు, ఏ నాడూ Genco, ఏ నాడు Transco, వారికి ప్రభుత్వ పరంగా డబ్బులు వచ్చే సాంప్రదాయం లేకపోయినా, తెలంగాణ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా 201415లో వెయ్యి కోట్ల రూపాయలని, 201516 లో రూ.2000 కోట్ల రూపాయలని, మొత్తం మూడు వేల కోట్ల రూపాయలని బడ్జెటులో పెట్టుకున్న చరిత్ర ఈ ప్రభుత్వానికి ఉన్నదని తమరిద్వారా తెలియచేస్తున్నాను. ఇంకా రెండువేలో, మూడువేల కోట్లో అవసరం ఉంటే, మేము చెప్పినం ఇవ్వాళ ఎ్భిభొ ఉత్పత్తి చేసే కరెంటు, ఈ రోజు పునాది రాయి వేసుకుంటే అది పూర్తి కావడానికి 3,4 సంవత్సరాలు పట్టే ఆస్కారం ఉంటుంది. ఇంకా మనకు 201617 మరియు 201718 సంవత్సరాల కొరకు, తక్కువ ఉంటే దానికి డబ్బులు కేటాయించుకుని, దానిని పరిపూర్తి చేసే ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. అన్నిటికంటే important అంశము ఏమిటంటే మంచిని మంచి అనే పద్ధతి ఉండాలి. చెడును చెండాడే పద్ధతి ఉండాలి. ఏ ఒక్క అగ్రిమెంటు కూడా మేము ఏ ఒక్క private contractorsతో ఒప్పందం చేసుకోలేదు.

G to G అంటే Government to Government అనే పాలసీ ప్రకారం మేము ముందుకి పోతున్నాము.ఈ రోజు BHELతో తెలంగాణ ప్రభుత్వం పారదర్శకంగా Agreement చేసుకున్న చరిత్ర ఈ రోజు తెలంగాణ ప్రభుత్వం ఏ దిశగా ఆలోచిస్తున్నది, పారదర్శకతకి అద్దం పట్టే రీతిలో, విమర్శలకి ఆస్కారం లేని రీతిలో చేసిన విధానం అందరూ appreciate చేస్తారని నేను భావిస్తున్నాను. మీకు తెలుసు అధ్యక్షా. గతంలో పనులు ఎలా జరిగేవి, కాంట్రాక్టులు ఎలా ఉండేవి, ఏమేం జరిగిందో నేను ఆ లోతుల్లోకి పోదలచుకోలేదు. ఈ విషయాన్ని స్వయంగా భారత ప్రధానమంత్రి చెప్పడం జరిగింది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, 2004 నుంచి 2014 వరకు మీరు చూడండి. కృష్ణపట్నం గాని, భూపాలపల్లిలో మూడు ప్లాంట్స్ గాని, లేకుంటే కొత్తగూడెంలో ప్లాంటు గాని, ఏ ఒక్క ప్లాంటు గాని, BHEL తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటు వారికి అప్పగించలేదు. అది Hydra గాని, Thermal గాని ఎక్కడా ప్రైవేటు వారికి ఇవ్వలేదు. గత ప్రభుత్వాలు అన్నారు. మా కంటే ముందున్న ప్రభుత్వం ఇచ్చింది కాని, కాంగ్రెసు ప్రభుత్వం కాదు. మా ప్రభుత్వ కాలంలో Gencoను నూటికి నూరు శాతం encourage చేసినాము. ఒక్క private projecకి మేము అనుమతి ఇవ్వలేదు.

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, నేను పార్టీల పేరు చెప్పలేదు. గతంలో తమరు పవర్ మినిస్టర్‌గా ఉన్నారు. నాకు తెలుసు. ఆ రోజు MP శ్రీ వినోద్‌కుమార్‌గారున్నారు. విషయంలో ఎట్లా నష్టపడ్డామో, అలాగే మీ హయాంలోనే ఆ రోజు భూపాలపల్లిలో 600+600=1200 MWకి, 600 MW already వచ్చేసింది, ఇంకో 600 ఈ సంవత్సరం రాబోతున్నది. అదే పద్ధతిలో సింగరేణి, జైపూర్‌లో 1200 MWకి ఆ నాడు పునాదిరాయి వేసాము. అది కూడా వస్తుంది. ఇంకొక 600 MW కోసం ముఖ్యమంత్రిగారు మొన్ననే పునాదిరాయి వేసారు. అది కూడా 3,4 ఏళ్లకు వచ్చే ఆస్కారం ఉంది. గతంలో మీరు చేసింది కావచ్చు, ఈ రోజు తెలంగాత ప్రభుత్వం చేస్తున్నది కావచ్చు. ముఖ్యమంత్రిగారు చెప్పారు రెప్పపాటు కూడా కరెంటు పోని పరిస్థితి వస్తుంది అని. అది నూటికి నూరు శాతం నిజం కాబోతున్నది. పుట్టబోయే పిల్లలకు కరెంటు కోతలంటే ఏమిటో తెలియని పరిస్థితి రావాలనే సంకల్పం ఏదయితే ఉన్నదో, అది మిథ్య కాదు, అందని ద్రాక్షపండు కాదు. ఎట్లయితే తెలంగాణ సాధ్యమయిందో, కరెంటు విషయంలో కూడా ఖచ్చితంగా 201718 సంవత్సరానికి surplus State in Indiaగా పేరు సంతరించుకుంటుందని నేను మనవి చేస్తున్నాను. వ్యవసాయ రంగంలో మా తపన, మీ తపన ఒకటే. మా పది సంవత్సరాల చరిత్రలో, తెలంగాణ పార్టీ పక్షాన, Floor Leaderగా ఉన్నప్పుడుగాని, లేనప్పుడు గాని, వ్యవసాయం మీద మాట్లాడింది నేనే అధ్యక్షా. మా పార్టీ నాకు patent righ ఇచ్చింది. ఎందుకు అంటే వ్యవసాయం మీద మాకు అంత మక్కువ. ఈ రోజు ఎంత కంప్యూటర్ యుగం అని చెప్పినా, అంతిమంగా అశేష ప్రజానీకాన్ని అక్కున చేర్చుకుని, అన్నం పెట్టగలిగేది వ్యవసాయ రంగమే. అందుకనే ఆ భూమి, ఏ కులమైనా కావచ్చు గాక, ఏ మతమైనా కావచ్చుగాక, గ్రామీణ ప్రాంత ప్రజానీకానికి అన్నం పెడుతుంది కాబట్టి, దానికి కావలసింది గుక్కెడు నీళ్లు మాత్రమే అని చెప్పి, తెలంగాణ రాష్ట్రం

భావిస్తుంది. అందుకని తెలంగాణ ఉద్యమంలో the tag line of Telangana movement మా నీళ్లు మాకు కావాలి, మా నిధులు మాకు కావాలి, మా నియామకాలు మాకు కావాలి. అందుకే వ్యవసాయ రంగం మీద కూడా మా మీద విమర్శలు చేస్తున్నారు. రైతుల ఆత్మహత్యలు జరగడం లేదని మేము చెప్పడం లేదు. అలా జరగడం చాలా బాధాకరం. అది ఎవరికైనా మంచిది కాదు. మేము చెప్పాం. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడదు, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు అని.

రైతుల ఆత్మహత్యలు జరగకుండా ఉండాలంటే ఏం చెయ్యాలన్నది మన ముందు ఉన్న ప్రధాన కర్తవ్యం. వ్యవసాయానికి ఇరిగేషన్‌తో సంబంధం ఉంటుంది. అలాగే కరెంటుతో కూడా సంబంధం ఉంటుంది. ఈ వేళ ఎన్నడూ పెట్టని పద్ధతిలో Plan Budget లో రూ.52,000 కోట్లల్లో, ఇరిగేషన్ గాని, అగ్రికల్చర్‌ను బంధంగా గాని, లేదా electricity generationలో గాని, 41% ఖర్చు పెట్టడానికి నిర్దేశించుకున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. వ్యవసాయాన్ని చిన్న చూపు చూసారు, తక్కువ బడ్జెటు కేటాయించారు అని కొందరు గౌరవ సభ్యులు చెప్పారు. ఈ భావన తప్పు అధ్యక్షా. ఇవ్వాళ తెలంగాణ ప్రభుత్వం 18% direct V> Agriculture లో, మిగతాది electricity, irrigation కావచ్చు. మొత్తం కలుపుకుంటే 41% కేటాయించడం జరిగింది కాబట్టి, ఇవ్వాళ తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేసింది, రైతుల ఆత్మహత్యలు ఆగాలనే ఉద్దేశంతోనే అధ్యక్షా.

అలాగే Green House cultivation. ఒక ఉదాహరణ చెబుతాను. ఆ రైతుకి ఒకటే ఎకరం ఉంది. అతని దరఖాస్తు తీసుకుని, నేను వెళ్లాను. అయ్యా, మీ ఆంధ్రా ప్రాంతంలో Green-House cultivation కి సంబంధం లేదు సుమా. మా ప్రాంతం మెట్ట ప్రాంతం కాబట్టి, నీళ్లకు కొరత ఉన్న ప్రాంతం కాబట్టి, బోర్లు వేసి, బండ పడే ప్రాంతం కాబట్టి, బండబారిపోయిన ప్రాంతం కాబట్టి, మీరు మొత్తం రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని, అక్కడ, ఇక్కడ ఒకే రకంగా చూడకుండి. ఇక్కడ Green- House cultivation ని ఎంకరేజ్ చెయ్యండి. నేను రికమండ్ చేసినా ఇవ్వలేదు. అందుకే తెలంగాణ ప్రభుత్వం మన రాష్ట్రం ఏర్పడిన తరువాత, ఒక ఎకరం జాగాలో మూడు ఎకరాలకు పెంచుకున్నాం మనం. గతంలో ఆ ఒక్క ఎకరానికి ఇచ్చిన సబ్సిడి 50% మాత్రమే. ఇవ్వాళ 75% వరకు ఇచ్చుకున్నాము. దాని కోసం బడ్జెట్‌లో రూ.250కోట్లు కేటాయించుకున్న చరిత్ర మనది.

అలాగే drip irrigation లో కూడా ఎస్సీ, ఎస్టీ మరియు మిగతా రైతాంగానికి గతంలో ఒక హెక్టారుకి, అంటే రెండున్నర ఎకరాలకి మాత్రమే ఉండేది. ఇవ్వాళ తెలంగాణ ప్రభుత్వం దానిని ఐదు హెక్టార్లకి పెంచింది. అంటే పన్నెండున్నర ఎకరాలన్న మాట. అంతేకాదు ఎస్సీ, ఎస్టీలకి వందశాతం సబ్సిడి, బీసీలు మరియు small end marginal farmers కి 90%, మిగతా వర్గాలకి 80% చొప్పున ఇంతవరకు, ఇంత గొప్ప పద్ధతిలో సబ్సిడి ఇచ్చిన పద్ధతి లేదు. అలాగే ట్రాక్టర్ కొనుక్కోవాలంటే, లోన్ తీసుకున్న తరువాత ఆ లోన్ తీరిన తరువాత ఛ్ఛిఙు ఛ్ఛీ పద్ధతి ఉండేది. కాని తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత, లోన్ తీసుకోకముందే, రైతు contribution కంటే ముందే, ప్రభుత్వ పరంగా డబ్బులు పే చేసిన ఘనత మాది. ఒకనాడు ఏదన్నా పరికరం కొనాలంటే ఫలానా కంపెనీదే కొనాలి, ఫలానా దుకాణంలోనే కొనాలి అంటూ ప్రభుత్వం నిర్దేశించేవారు. ఇవ్వాళ ఆ నిబంధన లేదు. ఏ కంపెనీది కొనాలి, ఏ షాపులో కొనాలి అని ప్రభుత్వం నిర్దేశించదు. అది రైతు ఇష్టాఇష్టాల మీదనే ఆధారపడి ఉంటుంది.

అలాగే go-down construction విషయంలో కావచ్చు, market intervention విషయంలో కావచ్చు, తమరికి తెలుసు, ఈ రోజు మొదటిసారి 3.5 లక్షల మెట్రిక్ టన్నులు, రేటు పడిపోతే, ఇంత పెద్ద ఎత్తున ప్రభుత్వం ఇటౌఛిఙు చేసిన సందర్భం లేదు. ఈ ప్రభుత్వం వ్యవసాయానికి పెద్ద పీట వేయాలని భావించింది కాబట్టి, నిధుల కేటాయింపు విషయంలో గాని, ఖర్చు విషయంలో గాని, ఎక్కడా ఇబ్బంది ఉంటుందని భావించడం లేదు. ఇంకా ఏమన్నా అవసరముంటే, ఎప్పటికప్పుడు సమీక్షించుకుని, వేరే వాటి నుంచి మళ్లించేసి వ్యవసాయాన్ని పరిపుష్టిగా ముందుకు తీసుకుపోతామని మీ ద్వారా సభకు, ప్రజానీకానికి మనవి చేస్తున్నాను.

అలాగే సంక్షేమం. నాకు తెలిసి ఇంత పెద్ద ఎత్తున డబ్బు కేటాయించిన రాష్ట్రాలు లేవు. గతంలో రెండు వందల రూపాయలు పింఛన్లు ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం దానిని వెయ్యి రూపాయలకు పెంచింది. గతంలో మొత్తం పెన్షనర్ల సంఖ్య 29 లక్షలు. నేడు ఈ ప్రభుత్వం పది జిల్లాలకు, బీడీ కార్మికులని కలుపుకుని మొత్తం 33.15 లక్షల మందికి పింఛన్లు ఇవ్వడం జరుగుతున్నది. అంతేకాదు, ఇంకా ఇవ్వబోతా ఉన్నాము. గతంలో బియ్యం కార్డు ఇవ్వాలంటే లేదు, ఫించను ఇవ్వాలంటే దానికి ఒక గడువు తేదీ పెట్టేవారు. కాని ఈ తెలంగాణ ప్రభుత్వం ఏ ఒక్క లబ్ధిదారుడు కూడా miss కాకూడదని, పెన్షన్ స్కీమ్‌ని క్లోజ్ చెయ్యలేదు. కొంత తప్పిదం జరిగితే జరిగి ఉండొచ్చు. కాని ఎక్కడ కూడా ఇబ్బంది కలగకుండా ఉండే పద్ధతిలో

చివరి లబ్ధిదారుడికి కూడా పెన్షన్ అందే విధంగా ఈ ప్రభుత్వం బాధ్యత వహిస్తుంది.

దీనిలో ఒకటి,రెండు aspects గురించి పరిశీలించవలసి ఉంది. ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. భర్తలు వదిలిపెట్టిన వారి గురించి, జోగినుల గురించి, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్‌లో కొంత పార్ట్, ఇది రెండవ aspect. వారికి ఎట్లా ఇవ్వాలన్నది పరిశీలించాలి. మూడవ aspect ఏమిటంటే ఎక్కడన్నా ఎవరికన్నా handicapped certificate రాకుండా మిగిలిపోయిన వారు వీళ్లు తప్ప, ఇంకా ఎవళ్లూ మిగలలేదు అధ్యక్షా. కొంతమంది పిల్లలు ఎదిగిన తరువాత, ఉద్యోగాలు దొరికిన తరువాత, అమ్మను, నాన్నను పట్టించుకోని భావన ఉంది అధ్యక్షా. కాలమే మారిపోయింది. మానవత్వం లేదు ఇవ్వాళ. ఏ తల్లి, ఏ తండ్రయితే కష్టపడి చదివిస్తే, ఆ కొడుకు పెద్దయిన తరువాత తమని సుఖపెడతారని అమ్మానాన్నలు కలలు కన్నారో, ఆ కలలను కల్లలు చేసే కొడుకులు అక్కడక్కడ ఉన్నారు. మీకు తెలుసు. భారత ప్రభుత్వం ఒక చట్టం చేసింది. ఆ చట్టంలో బాజాప్తాగా ఉంది. అమ్మానాన్నలకు అన్నం పెట్టని కొడుకు ఎవరయితే ఉన్నారో, బాజాప్తా వారి జీతంలో నుంచి ముక్కు పిండి వసూలు చేసే పద్ధతి ఉంది. దాన్ని మనం ఎట్ల చెయ్యాలి, ఏం చెయ్యాలి అని ముఖ్యమంత్రిగారు సభలో చెప్పారు. ఇక్కడ గౌరవ మంత్రి కెటిఆర్ గారు కూడా ఉన్నారు. తప్పకుండా ఆ విషయంలో కూడా మేము ఆలోచన చేస్తామని మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను.

12.40 ప. పింఛనులు లేని వారు ఎవరైతే ఉన్నారో వారు మనం ఊర్లోకి వెళ్లగానే దరఖాస్తులు ఇస్తారు. అందుకే తెలంగాణ ప్రభుత్వానికి సంబంధించిన మంత్రులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు గ్రామాలకు పోతున్నపుడు మళ్లీ దరఖాస్తులు ఇచ్చి కాళ్లపై పడి, అయ్యా మాకు పెన్షన్ రాలేదని చెప్పే పరిస్థితి రాకూడదనే సంకల్పం తెలంగాణ ప్రభుత్వానికి ఉంది కాబట్టి కొంచెం ఆలస్యమైనప్పటికీ ఆ సమస్యను పరిష్కారం చేసే ప్రయత్నం చేస్తాం.

అధ్యక్షా, సన్నబియ్యానికి సంబంధించి ఇదే సభలో విమర్శలు చేశారు. అది సాధ్యమవుతుందా, ఎలా ఇస్తారని విమర్శించారు. సమగ్ర కుటుంబ సర్వే చేసినపుడు ఎంతమంది ఎన్నెన్ని అన్నారు, ఎన్నెన్ని ఆరోపణలు చేశారు అధ్యక్షా. ఎన్నెన్నో పేపర్ స్టేటుమెంట్లు ఇచ్చారు, అవన్నీ గుర్తుకొస్తే నవ్వు వస్తోంది. ఇంత అవగాహన లేకుండా మాట్లాడుతారా అనిపించింది. తెలంగాణ వచ్చింది ఇక నీబియ్యం కార్డు పోతుందట, తెలంగాణ వచ్చింది నీ పెన్షన్ పోతుందని ప్రచారం చేశారు. కానీ ఎక్కడా కూడా దానికి ఆస్కారం లేకుండా, గతంలో ఉన్న లబ్ధిదారులకంటే ఎక్కువగా మొత్తం 2.81కోట్ల మందికి మొట్టమొదటిసారిగా తెల్ల రేషన్ కార్డులు అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి మాత్రమే దక్కింది. గతంలో ప్రభుత్వం బియ్యానికి రూ.948కోట్లు లేదా రూ.950కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. ఈరోజు మేము రూ.2200కోట్లు బడ్జెటులో పెట్టినా కూడా ఇంకా పెరుగుతుందనే భావన ఉంది, రూ.2600కోట్లకు వచ్చే ఆస్కారం ఉంది. నాలుగు కిలోల బియ్యం ఇస్తే, మన ముఖ్యమంత్రి గారు ఏమన్నారంటే – నాలుగు కిలోల బియ్యం ఎలా సరిపోతుంది, పెడితే కడుపునిండా పెట్టాలని చెబితే ఆమేరకు ఎక్సర్‌సైజ్ చేశాం. ఎక్కువ కిలోలు ఇవ్వాలనే సంకల్పం ఉన్నప్పటికీ కూడా ఉన్న పరిస్థితుల్లో బడ్జెట్ కేటాయింపులు కష్టం కాబట్టి ఆచితూచి అడుగు వేయాలి కాబట్టి, బాధ్యతతో నిర్ణయం తీసుకోవాలి కాబట్టి నాలుగు కిలోలకు బదులు ఆరు కిలోల బియ్యాన్ని జనవరి ఫస్ట్ నుంచి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. ఇంకా ఎక్కడైనా ఉంటే చివరి మనిషివరకు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానికి ఉంది. దీంట్లో ఉన్న బ్యూటీ ఏమంటే.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చేసిన ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్‌ని మనం ఇక్కడ అమలు చేస్తున్నామా? లేక మొత్తం ఖర్చుని రాష్ట్రప్రభుత్వమే భరిస్తోందా? ఫుడ్ సెక్యూరిటీ యాక్టు క్రింద ఆరు కేజీలు ఇవ్వాలని చెప్పారు కదా, దానికీ మీరు చెబుతున్న దానికి లింకుందా? లేక కేవలం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోందా?

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం కూడా ఫుడ్ సెక్యూరిటీ యాక్టులో పాలుపంచుకుంటుందనే మాట ఇచ్చాం. కానీ వాళ్ల సర్వే ప్రకారంగా అర్బన్ ఏరియాస్‌లో 41శాతం, రూరల్ ఏరియాస్‌లో 60.8శాతం పేదరికంలో ఉన్న ప్రజల సంఖ్యగా గుర్తించారు. On an average, 52 నుంచి 53 శాతానికి వచ్చే ఆస్కారం ఉంది. వాళ్ల ప్రకారంగా రూ.1.91కోట్ల ప్రజలకు మాత్రమే ఆహార భద్రత చట్టం క్రింద భారత ప్రభుత్వం కేజీకి మూడు రూపాయల చొప్పున ఐదు కిలోల బియ్యం మాత్రమే ఇస్తుంది. ఇవన్నీ కలిస్తే కేవలం 11 నుంచి 12లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే మన రాష్ట్రానికి వచ్చే ఆస్కారం ఉంది. కానీ తెలంగాణ ప్రభుత్వం ఆరు కేజీల చొప్పున ఇస్తే 2.81కోట్ల మందికి లెక్క వేసినా కూడా 22లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం అవుతుంది. 22లక్షల మెట్రిక్ టన్నులలో కేంద్రం నుంచి 11లక్షల మెట్రిక్ టన్నులు వస్తే, మిగతా 11లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని తెలంగాణ ప్రభుత్వమే బడ్జెటులో కేటాయింపులు చేసుకున్నదని తెలియజేస్తున్నాను.

హైదరాబాదులో పెద్దపెద్ద కుటుంబాలు ఉంటాయి. గ్రామీణ ప్రాంతాలలో వెనుకటికి తండ్రులు, కొడుకులు, మనవళ్లు కలిసి ఉండే ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. ఇప్పుడు లేవు. కానీ హైదరాబాదులో ఇప్పటికీ పది, పదిహేను మంది సభ్యులుండే కుటుంబాలున్నాయి. గతంలో కుటుంబం మొత్తానికి 20కిలోలు మాత్రమే ఇచ్చారు. కానీ ఇప్పుడు కుటుంబంలో పది మంది ఉంటే, 10x6=60 కేజీల బియ్యం ఇచ్చే ఏర్పాటు చేస్తోంది తెలంగాణ ప్రభుత్వం. తెలంగాణ వస్తే ఏమొస్తుందనే భావన ఉండేది. తెలంగాణ వస్తే ఇది వస్తుందని చెప్పాం. ప్రజలకు ఎంత విశ్వాసం, ప్రజలకి ఎంత నమ్మకం ఏర్పడిందంటే ఏది కోల్పోయామో అది ఇప్పుడు పొందుతున్నామనే భావన వారిలో వచ్చింది. ఇంత ఆస్కారం వుందా, ఇంత మంచి ఉందా, ఇంత ఎకానమీ ఉందా అనే పరిస్థితులు కల్పించడంలో మేము విజయం సాధించినట్లుగా భావిస్తున్నాం.

సన్న బియ్యం గురించి ప్రభాకరన్న ఒక మాట అడిగితే చెప్పాను. నేను తాటిచెట్ల హాస్టల్‌లో ఉన్నా. 1976లో సైదాబాదులో నేనున్న హాస్టల్ అది. అక్కడ కటోరతో అన్నం కొలిచి పెట్టేవారు. అన్నంలో తెల్లపురుగులు, రాళ్లు రప్పలుంటే వాటిని ఏరేసుకొని తినేది మేము. ఆనాడు కూడా ఎన్నో ఉద్యమాలు చేశాం. మేము గాంధీ జ్ఞాన మందిర్ నుంచి సెక్రటేరియట్ వరకు ప్రతి సంవత్సరమూ జూన్, జూలై, ఆగస్టు మాసాలలో పది నుంచి పన్నెండు ఊరేగింపులు ఉండేవి. మాకు ఒక ప్లేటు, గ్లాసు ఇస్తే వాటిని కొట్టుకుంటూ – మాకు బువ్వ పెట్టాలి అని అడుగుతూ ఊరేగింపులు చేసే వాళ్లం. కానీ ఏనాడూ కనికరించలేదు. ఎందుకో ఈ పిల్లలు వాళ్ల పిల్లలు కాదనుకున్నారా? దేశ భవిష్యత్తు పిల్లల భవిష్యత్తుతో ముడి పడి ఉందని ఉపన్యాసాలు ఇచ్చే ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు ఎందుకని పిల్లలని గొప్పగా తీర్చిదిద్దే ప్రయత్నం చేయలేదు? ఈ పిల్లలు వ్యవస్థలో వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడేలా ఎందుకు చేయలేదో ఈరోజు ప్రశ్నించుకోనక్కర్లేదు గానీ ఆ ముక్కిపోయిన బువ్వ కాదు, ఆ దొడ్డు బువ్వ కాదు, ఉడికీ ఉడకని అన్నం కాదు, ఆ పిల్లలు అమ్మానాన్నల పిల్లలే కాదు, ఆ పిల్లలు మా పిల్లలే, వాళ్ల బాగు మా రాష్ట్ర బాగుతో ముడిపడి ఉంది, ఎన్ని వందల కోట్లు ఖర్చయినా ఫర్వాలేదని సన్నబియ్యం అందించిన చరిత్ర, ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. అది కేవలం హాస్టళ్లకే పరిమితం కాలేదు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, సన్నబియ్యం కాన్సెప్ట్‌ని మేము స్వాగితించాం. మంచి కార్యక్రమం. మేమంతా హాస్టళ్లలో ఉండి వచ్చిన వాళ్లమే. అసలు కాంగ్రెస్ పార్టీ ఏమీ చేయలేదని మాట్లాడడం భావ్యం కాదు. కాస్మొటిక్ ఛార్జెస్ ఇచ్చాం, అనేక రకాలుగా హాస్టల్ విద్యార్థులకు చేయడం జరిగింది. దొడ్డుగా ఉన్నారు కాబట్టి దొడ్డు బియ్యం ఇచ్చారని వ్యంగ్యంగా మాట్లాడడం మంచిది కాదు. సన్నబియ్యం సన్నబియ్యం అని మీరు మార్కెటింగు చేసుకుంటున్నారు, అవసరం లేదు. మంచి కార్యక్రమమే. ఛత్తీస్‌ఘడ్‌లో వ్యాట్ తక్కువగా ఉంది. మన దగ్గర వ్యాట్ ఐదు శాతం ఉన్నందున బియ్యం ఛత్తీస్‌ఘడ్ నుంచి వస్తోంది. వాటి మీద దృష్టి పెట్టండి. పాత బియ్యం సప్లై జరుగుతోంది. మీరు చేస్తున్నది మంచి కార్యక్రమమే. మేమంతా హాస్టళ్లలో పెరిగిన వాళ్లమే. కానీ కాంగ్రెస్ పార్టీ ఏమీ చేయలేదని చెప్పడం భావ్యం కాదు. అంగన్‌వాడీ సెంటర్లకు కూడా సన్నబియ్యం ఇస్తామన్నారు, మంచిదే. కానీ దొడ్డుగా ఉన్నారు కాబట్టి దొడ్డు బియ్యం ఇచ్చారని వ్యంగ్యంగా మాట్లాడడం మంచిది కాదు.

శ్రీ ఈటెల రాజేందర్: మీరు మెడికల్ కాలేజీ హాస్టల్‌లో ఉండేవారు, నాకు తెలుసు. సుధాకరన్నా, ఉద్యమాలు చేసిన పార్టీలు, ఉద్యమాలు చేసిన వ్యక్తులు అధికారంలోకి వస్తే ఫలితం అలగ్ గా ఉండే ఆస్కారం ఉంటుంది. అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా సన్నబియ్యం ఇవ్వాలని కోరితే, నిన్న ముఖ్యమంత్రిగారు సానుకూలంగా స్పందించారు. డబ్బులు ముఖ్యం కాదు. ఒకసారి సంక్షేమానికి చేయాలని నిర్ణయించుకున్న తర్వాత, డబ్బు విషయం అడ్డు రాకూడదు. ముఖ్యమంత్రిగారు నిన్ననే మాట ఇచ్చారు, దాని లెక్కాపక్కా వచ్చిన తర్వాత అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా సన్నబియ్యం ఇచ్చే ఆస్కారం ఉంటుంది.

యస్సీ వెల్ఫేర్ – అన్నా, మీరు ఇవ్వలేదని చెప్పలేదు కానీ ఆశించినంత ఇవ్వలేదని అంటున్నాం, ఆశించినంత అభివృద్ధి జరగలేదని అంటున్నాం. అంబేద్కర్ గారి ఫోటో ఇక్కడ పెట్టుకుంటున్నాం. అంబేద్కర్ గారు ఏమి చెప్పారంటే – "నాదేశం దాస్య శృంఖలాలలో ఉంది, ఆ దాస్య శృంఖలాలు తెంచుకుంటే నాదేశం ఇరవై సంవత్సరాలలో కులం లేని, మతం లేని, అంతరాలు లేని గొప్ప దేశం అవుతుంది" అని ప్రవచించిన వ్యక్తి అంబేద్కర్ గారు. ఆ మహనీయుడు మనకి ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించారు. కానీ ఏమైంది? రాజ్యాంగం రాసిన అంబేద్కర్ గారిది తప్పా లేక రాజ్యాంగం మీద ప్రమాణం చేసి పాలించిన పాలకులది తప్పా? మనం ఆలోచన చేద్దాం, తప్పేమి ఉంది. బాధ్యులెవరు? యథా రాజా తథా ప్రజా అంటారు కానీ తథా ప్రజా యథా రాజా అనరు. రాజు ఎలా నిర్వహిస్తాడో, దేనికి ప్రయారిటీ ఇస్తారో అదే పద్ధతి. మా బాధంతా ఏమంటే – 67సంవత్సరాల కాలంలో ఇంకా సంక్షేమ కార్యక్రమాల గురించి ఆలోచించే దౌర్భాగ్య పరిస్థితి పాలకులకు ఎందుకు వచ్చింది?

ఎందుకు మిగిల్చాం ఈ తరాలకి, ఎందుకు మిగిలిందన్నదే మా ప్రశ్న. అయితే నేను వ్యక్తిగతంగా నమ్ముతాను, అంబేద్కర్ గారి ఆలోచన తప్పని, వారు రాసిన రాజ్యాంగం తప్పని అనను. దాన్ని అర్థం చేసుకోవడంలో, ఆచరించడంలో ఎక్కడో పొరపాటు ఉంది, ఎక్కడో పొరపాటు ఉంది. మెరిట్ ఉన్న వాళ్లే పరిపాలించాలని అంటున్నారు. Merit-less should rule this country అని నేను చిన్నప్పుడు చెప్పేవాణ్ణి. నా దృష్టిలో మెరిట్ అంటే – పేదవాళ్లంటే ఏమిటో అర్థం చేసుకోవడం. నాదృష్టిలో మెరిట్ అంటే పేదవారి ఆకలిని అర్థం చేసుకోవడం. నా దృష్టిలో మెరిట్ అంటే ప్రజలకు ఏమి కావాలో అది సమకూర్చిపెట్టడం. మన తర్వాత స్వాతంత్ర్యం పొందిన దేశాలు ఎంత అభివృద్ధి చెందాయో ఆ డేటా మీకు తెలియదా? జనాభా మాత్రమే వెనకబాటు తనానికి కారణం కాదని రుజువు చేసింది జనచైనా. మనకి 1947లో స్వాతంత్ర్యం వస్తే వాళ్లకి 1949లో వచ్చింది. వాళ్లెక్కడ ఉన్నారు, మనమెక్కడ ఉన్నాం? ఒకసారి ఆలోచించాలి. భారతదేశం చాలా ఎక్కువ జనాభా ఉన్న దేశమని చాలామంది అంటుంటారు. మరి ఎక్కువ జనాభా ఉన్న చైనా లాంటి దేశాలు కూడా అభివృద్ధి చెందాయి కదా!

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: జవహర్‌లాల్ నెహ్రూ గారు ఏమి చేశారో చెప్పరు, ఇందిరాగాంధీ గారు గరీబీ హటావో ద్వారా ఏమి చేశారో చెప్పరు, గ్రీన్ రెవల్యూషన్ ఎవరు తెచ్చారో చెప్పరు. అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం అందరికీ భగవద్గీత, ఖురాన్, బైబిల్. వైషమ్యాలున్నాయి, తారతమ్యాలున్నాయి. అయినా బరాబర్‌గా మనమంతా కలిసే ప్రయాణం చేద్దాం. ఇందిరాగాంధీగారు బ్యాంకుల జాతీయకరణ చేశారు. అనేక ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ.

శ్రీ డి.శ్రీనివాస్: అధ్యక్షా, మనం చరిత్ర చూసినట్లయితే 50సంవత్సరాల క్రింద ఉన్న పరిస్థితి 40సంవత్సరాల క్రితం లేదు. 40సంవత్సరాల క్రింద ఉన్న పరిస్థితి 30సంవత్సరాల క్రింద లేదు. ఆనాడున్న పరిస్థితి ఈనాడు లేదు. వనరులు పెరుగుతూ వచ్చాయి. ఫైనాన్సెస్ పెరిగాయి. ఇంప్రూవ్‌మెంటు, డెవలప్‌మెంటు పెరుగుతూ పోయింది. ఈరోజు సన్నబియ్యం గురించి మాట్లాడుతున్నాం. పదేళ్ల క్రింద ఎలా ఉండె? పరిస్థితిని బట్టి దానికి అనుగుణంగా మారడం జరుగుతుంది, rising to the occasion అన్నది ఒక ఇష్యూ. ఈరోజు పంచాయతీ రాజ్ మినిస్టర్ గారు ఉదారంగా పైసలు ఇస్తున్నారు. వనరులు వచ్చాయి ఆవిధంగా. 1993-94లో అంటే 20సంవత్సరాల క్రితం నేను ఆర్‌డబ్ల్యుయస్ మినిస్టర్‌గా ఉన్నాను, నా సొంత నియోజకవర్గానికి ఇవ్వడానికి కూడా డబ్బులు లేవు. ఆ తర్వాత 2004లో మళ్లీ మినిస్టర్ అయ్యాను, పుష్కలంగా ఇచ్చాను. పరిస్థితుల దృష్ట్యా దాన్ని సద్వినియోగం చేసుకోవడమన్నది ముఖ్యం. ఆ రకంగా ప్రభుత్వాలు స్పందించుకుంటూ ముందుకు పోయాయి. ఈరోజున్న పరిస్థితి మీరు సద్వినియోగం చేసుకుంటున్నారు, we appreciate. కానీ ఊరకే పదేపదే చెప్పుకుంటూ పోతే బాగుండదు. 1994 కంటె ముందు ప్రభుత్వంలో ఉన్నపుడు చేయలేనివి 2004 తర్వాత కాంగ్రెస్ పార్టీ చేసింది.It all depends on the situation. మీరు అధికారంలోకి వచ్చారు, సంతోషం. ప్రజలు మీకు అధికారం ఇచ్చారు. ఇప్పుడున్న పరిస్థితిని, ఇప్పుడున్న అనుకూలతని, అందుబాటులో ఉన్నటువంటి నిధులని బట్టే కదా మీరు చేయగలుగుతారు? రిసోర్సెస్ పెరిగిపోయాయి కనుక మీరు చేయగులుగుతున్నారు. Please do it, our support will be there.

శ్రీ అరికెల నర్సారెడ్డి: సార్, ఈటల రాజేందర్‌గారు ఉద్యమకారుడు. చక్కగా ప్రజెంటేషన్ చేయగలుగుతున్నారు. ఇది రెండవ బడ్జెట్. అందరినీ ఆకట్టుకునేటట్లుగా చెప్పగలుగుతున్నారు. మాకేమీ అభ్యంతరం లేదు. సార్, బహిరంగసభకి, అసెంబ్లీకి, కౌన్సిల్‌కి కొంత తేడా ఉండాలి. మీరు అసెంబ్లీలో ఏమి చెప్పినా మిమ్మల్ని వాళ్లు మాట్లాడనీయరు, లొల్లి చేస్తరు. కానీ కౌన్సిల్ అన్నది పెద్దల సభ. ఇక్కడ విలువలున్నాయి. ఇక్కడ తక్కువ సభ్యులున్నారు. ఓవరాల్‌గా పది మంది మాట్లాడారు. ఆయా రాజకీయ పార్టీల నుంచి ఒకరు, ఇద్దరూ మాట్లాడారు. ఆ పది మంది స్పెసిఫిక్‌గా ఏమి మాట్లాడారో రికార్డు చేసుకునే పరిస్థితి ఉందా? మంత్రులు గానీ, అధికారులు కానీ ఆ పది మంది స్పెసిఫిక్‌గా మాట్లాడింది రికార్డు చేసుకున్నారా? ఆ పది మంది మాట్లాడిన దానిపై రిప్లై ఇచ్చిన తర్వాత ఓరల్‌గా ఒక పదిహేను నిముషాల పాటు గొప్పగా మీ ప్రభుత్వం గురించి చెప్పండి, మాకేమీ అభ్యంతరం లేదు. పోయిన బడ్జెటు చూశాం, ఈ బడ్జెటు చూశాం , గవర్నర్ ప్రసంగం చూశాం. మంచిగా మాట్లాడుతున్నారని మేము అంటాం కాబట్టి మొత్తం అదే మాట్లాడి మాచేత చప్పట్లు కొట్టించుకునే విధంగా స్పీచులు ఇవ్వడం సరైనది కాదు. ఈ బడ్జెట్‌కి సంబంధించి మేము స్పెసిఫిక్‌గా కొన్ని పాయింట్స్ రెయిజ్ చేశాం, వాటికి సమాధానం చెప్పకుండా ఈవిధంగా ఉపన్యాసాలు చేసుకుంటూ పోతే ఎలా?

శ్రీ ఈటెల రాజేందర్: (తన చేతిలో ఉన్న పత్రాలను చూపిస్తూ) ఇదిగో, నాగేశ్వర్‌గారు చేసిన సూచనలు నోట్ చేసుకున్నాం, ఇవి రంగారెడ్డిగారు చేసిన సూచనలు. నేను ఇంతకు ముందే యల్ఓపి గారిని కలిసి పర్మిషన్ తీసుకున్నాను, 45నిముషాల సమయం

తీసుకుంటానని చెప్పాను. ఇక్కడ ఉండే పెద్దలను ఇబ్బంది పెట్టాలని నాకు లేదు. నా బాధంతా ఏమంటే – ఇది పెద్దల సభ కాబట్టి, మీరు అనేక మంది పెద్దలకు మేము మాట్లాడింది చెప్పే అస్కారం ఉంది కాబట్టి, తెలంగాణ ప్రభుత్వం ఇలా చెబుతోందని మీరు చెబితే ప్రజలు వింటారు. వద్దంటే కూర్చుంటా. మామూలు వాళ్లు చెబితే వినరు. శీనన్న వెళ్లి మాగురించి చెబితే వింటరు, మాకు కొంచెం అప్రిషియేషన్ వస్తుంది. మా నర్సన్న పోయి చెబితే వింటరు, మాకు ఒక అప్రిషియేషన్ వస్తుంది. అలా చెప్పడానికే ప్రయత్నం చేస్తున్నాం తప్ప వేరొకటి కాదు. 15నిముషాలకు కుదించుకోమంటే కుదించుకుంటాను. గంటల తరబడి ఉపన్యాసాలు ఇచ్చే పరిస్థితుల్లో ఇప్పుడు లేను. ఆల్‌రెడీ పది సంవత్సరాల నుండి మాట్లాడుతూనే ఉన్నాం.ఆ సభలో మూడున్నర గంటల పాటు ఏకధాటిగా మాట్లాడిన సందర్భాలున్నాయి. ఇప్పుడు గా సోకు లేదు. ఉన్నంతలో మీకు మంచి విషయాలు చెబితే, గుర్తు చేస్తే, మీరు బయటికి వెళ్లి ప్రజలకు చెబుతారని ఆశిస్తున్నా. ప్రజలకి పాలకుల మీద విశ్వాసానికి సంబంధించిన విషయం కదా ఇది!

1.00 ని. మిస్టర్ ఛైర్మన్ః బడ్జెట్‌కి సంబంధించి ఏ కేటాయింపులైతే మాకు సరిపోలేదని సభ్యులు లేవనెత్తారో వాటి మీద మాట్లాడండి.

శ్రీ ఈటెల రాజేందర్ః అధ్యక్షా, భారతదేశంలోనే మొట్టమొదటి కార్యక్రమం ఇది. దళితులకి మూడెకరాల భూమి ఇస్తే వారి కాళ్ల మీద వారు నిలబడతారని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. క్రితంసారి దానికి సంబంధించి వెయ్యికోట్లు కేటాయిస్తే ఖర్చు కాలేదు. ఈ సంవత్సరం దానిని పెంచుకునేటువంటి ఆస్కారం ఉంది. అది నిరతరంగా కొనసాగే ప్రక్రియ. గౌరవ ముఖ్యమంత్రి గారి భాషలో చెప్పాలంటే, ఈ నాలుగేండ్ల కాలంలో కనీసం లక్ష కుటుంబాలకు ఇచ్చినా నా జీవితం ధన్యం అవుతుందని అన్నారు. ఈ రాష్ట్రంలో మొత్తం ఏడు లక్షలమంది ఎస్సీలు ఉంటే, అందరికీ ఇవ్వాలనే ఆశయం కాదు మాది. కనీసం ఒక లక్షమందికి ఇచ్చినా నా జీవితం ధన్యమవుతుంది తమ్ముడు అని చెబుతారు. మొదట్లో తెలంగాణ వస్తుందా? రాదా? అనే అనుమానం ఉండేది. కానీ, మొత్తానికి రాష్ట్రం వచ్చింది. రాష్ట్రం వచ్చిన తరువాత ఇంకా ఎన్నికలు జరుగలేదు. మొత్తం సీట్లు సంపాదించి అధికారంలోకి వస్తామా అనే సంశయం ఉండింది. ఏమో అన్నా ఎలా ఉంటుందో అని అన్నాను. దానికి వారు ఒక మాటన్నారు. పూర్తి మెజారిటీ వస్తేనే ప్రభుత్వాన్ని నడిపిద్దాము, లేకపోతే మనం నడిపేయ వద్దని అన్నారు.

కెసిఆర్ గారిగా ఈరోజు ఉన్న పేరు రేపు ఎంత పెద్దపదవి వచ్చినా, నీకు ఆ పేరైతే రాదన్నా, ఇది మాత్రం పక్కా అని, ఇప్పుడు అనుభవిస్తున్న పేరే చాలా పెద్దదని చెప్పాను. ఏ అట్లైట్ల తమ్మి మనం మంచిగచెయ్యాలి కదా అన్నారు. కానీ, మనం ఎంత మంచిగా చేసినా కూడా ఎవరో, ఒకరు విమర్శించే వారు ఉంటారని మేము ఆనాడే అనుకున్నాము. కానీ, తెలంగాణ ఉద్యమంలో పోరాడినప్పుడు నాలుగుకోట్లమంది ఏకబిగిన ఒక్కటై, ఒక్క గొంతుకై పని చేశారు. అట్లాంటి పరిస్థితి రాదని మాకు కూడా తెలుసు. ఈరోజు బుగ్గ కార్లో తిరిగితే మాకు పెద్ద పదవులు వచ్చాయని మేమేం ఫీల్ కావడం లేదు. ఆనాడు ఉద్యమంలో ఉన్ననాడు, ఏ గౌరవంతో అయితే బ్రతికామో, అంత గౌరవం అనుభవిస్తున్నట్లు ఏమీ లేదు. బాధ్యతలున్నాయి, బాధలున్నాయి, సమస్యలున్నాయి, సమస్యల సుడిగుండాలున్నాయి. అందులో నుండి బయట పడాలంటే తక్కువ టెన్షన్ ఉంటుందా? మా గౌరవ సభ్యులు డి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, ఇంతకుముందు అధికారంలో ఉండి ఉంటే తెలిసేదని అన్నారు. ఇప్పుడు మేము అధికారంలో ఉన్నాము కాబట్టి మాకు అది తెలుస్తోంది. అందుగురించి కొద్దిగా జాగ్రత్తగా పని చేసే ప్రయత్నం చేస్తాము. మేమేమి సత్య సాయిబాబాలము కాదు. అన్ని కూడా చేస్తామని చెప్పడం లేదు. ఉన్నంతలో మంచి చేసే ప్రయత్నమైతే చేస్తాము.

భూమి కొనుగోలుతోపాటుగా మొదటిసారిగా మనోళ్లు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే సంకల్పంతో ఒకపారిశ్రామిక పాలసీ తెచ్చాము. అందులోకి నేను పోను. కానీ, ఎస్సీలకు ఇచ్చేదాంట్లో మాత్రం, నేననుకుంటా దేశంలో మరెక్కడా లేదు కావచ్చు, ఒకపరిశ్రమ స్థాపిస్తే, 15శాతం కాంట్రిబూషన్, 35శాతం సబ్సిడీ, 50శాతం బ్యాంకులోను పెట్టాము. 50శాతం బ్యాంకు లోను ఏదైతే ఉందో, లోనుకు పోవాలంటే మావాళ్లకు సెక్యూరిటీ పెట్టేటువంటి ఆస్కారం లేదు. బ్యాంకులు కేవలం సెక్యూరిటీల మీదనే ఆధారపడి లోన్సు మంజూరు చేస్తున్నాయి. మధ్యవర్తిగా సంతకం పెట్టేవారు ఉంటేమాత్రమే లోన్స్ ఇస్తున్నాయి. ఇది వారు తేలేరు, వారికి లోన్స్ రావు. అది అందని ద్రాక్షపండే అవుతుందనే సంకల్పంతో ఆ బ్యాంకు ఇచ్చేటువంటి 50శాతంలో కూడా 25శాతం ఋణాన్ని ప్రభుత్వమే సీడ్ మనీ క్రింద పెట్టివ్వాలన్న గుణాత్మకమైన మార్పు చేసింది. దానికి లిమిట్ లేదు.

కాంగ్రెస్ ప్రభుత్వం పదవిలో ఉన్నప్పుడు పావలా వడ్డీ ఇచ్చారు. పెద్దలు శ్రీమతి గీతారెడ్డి గారు పరిశ్రమల మంత్రిగా ఉన్నప్పుడు కొంత చేశారు. దానిని మేము కొనసాగిస్తున్నాము.2015-2016 సం. పు వార్షిక ఆదాయ- వ్యయ పట్టిక (బడ్జెటు)పై సాధారణ చర్చకు

ఆర్థిక మంత్రిసమాధానం.2015-2016 సం. పు వార్షిక ఆదాయ- వ్యయు పట్టిక (బడ్జెటు)పై సాధారణ చర్చెకు ఆర్థిక మంత్రిచసమాధానం. అట్లనే ఈరోజు వ్యాట్ ఎగ్జెంప్షన్ అట్లనే విద్యుత్ సబ్సిడీలో కూడా ఇంకొక 0.25శాతం ఇవ్వడం జరిగింది. అన్నింటికంటే చాలా కీలకమైనది ఏమంటే, State Level Bankers' Committee(SLBC) ఏదైతే ఉంటుందో, ఇప్పటివరకు అలాంటి కీలక కమిటీల్లో మనవాళ్లకు స్థానం లేదు. కానీ, తెలంగాణ ప్రభుత్వంలో వాళ్ల రాత వారు నిర్ణయించు కోవాలని, వాళ్ల ప్రణాళికలు వారు చేసుకోవాలనే గొప్ప సంకల్పంతో ఆ వర్గాల వారిని ఖీఔఆఇ లాంటి వాటిలో చేర్చాలనే గుణాత్మకమైన మార్పు తీసుకువచ్చాం.

అలానే నైపుణ్యాల అభివృద్ధి విషయంలో కావచ్చు, ఆ పిల్లలు బయటి దేశాలకు వెళుతున్నప్పుడు వారికి సహాయ-సహకారాలు అందించే విషయంలో కావచ్చు. ఇలాంటి విషయంలో గుణాత్మకమైన మార్పు మాత్రం వచ్చింది.

అలానే ఎస్టీల విషయంలో ఇంకొంచెం ముందుకుపోయి, తండాలను గ్రామ పంచాయతీలుగా చేసే విషయం అమలు కాబోతుంది. తండాలకు నీళ్లిచ్చే పథకం కూడా అమలు కాబోతుంది. మొట్టమొదటిసారిగా ఈరోజు 34లక్షల మంది ఎస్టీలుంటే, దానిలో 21లక్షల పైచిలుకు లంబాడివారే ఉంటారు. గతంలో వారిని ఎన్నడూ కూడా ఆదరించిన పాపాన పోలేదు. మనం ఉండేటువంటి మంత్రుల, ఎమ్మెల్యే క్వార్టర్లు అన్నీ కూడా బంజారా హిల్స్‌లోనే ఉన్నాయి. కానీ, బంజారాలు మాత్రం మాయమయిపోయారు. కాబట్టి, మొన్న ఆ బంజారా హిల్స్‌లో మా బంజారాలకు ఒక ఎకరం స్థలం ఇచ్చి, రెండుకోట్ల రూపాయలు మంజూరు చేసి, ఈరోజు సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలని ప్రభుత్వ పరంగా జరపాలని చెప్పి కోటి రూపాయలను బడ్జెట్‌లో మొట్టమొదటిసారిగా పెట్టుకున్న చరిత్ర కూడా తెలంగాణ ప్రభుత్వానికే దక్కింది. అట్లనే ఆదివాసీల కొరకు ఒక భవన్, దానికి నిధులు కేటాయించుకున్నాము. ఇదివరకే జోడేఘాట్‌లో కొమురం భీం పనులు మొదలయ్యాయి.

వెనుకబడిన తరగతుల వారి విషయంలో కూడా చాలా మంది దగ్గర డిమాండు ఏమని వస్తుందంటే, ఎస్సీ/ఎస్టీల కంటే...

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : ఎస్సీ/ఎస్టీల నిధులు గానీ, మైనారిటీల నిధులు గానీ, ఖర్చు కాకపోతే వాటిని carry forward చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు మన సభలో హామీ ఇచ్చారు. దయచేసి అది గుర్తించి గత బడ్జెట్‌లో కేటాయించబడి ఖర్చు కాకుండా మిగిలిన నిధులు ఈబడ్జెట్‌లో పెడితే గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చినటువంటి మాటకు కట్టుబడి ఉన్నట్లు ఉంటుంది.

శ్రీ ఈటెల రాజేందర్ : గౌరవ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు చెప్పింది నిజం. గౌరవ ముఖ్యమంత్రి చెప్పి ఉన్నారు. ఈసారి ఒక మెట్టు ఎక్కి, రూ.8వేల కోట్లు ఎస్సీల గురించి, రూ.5వేల కోట్ల లోపు ఎస్టీల కొరకు కేటాయించాము. ఇవి రెండు కూడా సెంట్రల్ పూల్ సిస్టమ్‌తో ఒకే దగ్గర పెట్టి అక్కడి నుండే వివిధ శాఖలకు విడుదల చేయాలనే ఆలోచన ఇదివరకే వచ్చింది.

గౌరవ సభ్యులందరూ ఒక్కటి గుర్తు పెట్టుకోండి నేను శాసనసభలో చెప్పాను, ఇక్కడ కూడా చెబుతున్నాను. తెలంగాణ బలహీన వర్గాల రాష్ట్రం, 85శాతం అణగారిన వర్గాలకు నిలయం. గౌరవ ముఖ్యమంత్రి గారు నన్ను ఆర్థిక శాఖా మంత్రిగా చేశారు. ఎందుకు పెట్టినట్లు అంటే ఈ వర్గాల యొక్క సంక్షేమం చూస్తారనే కదా పెట్టారు. అందుకనే గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచనల్ని తప్పకుండా పాటించే ప్రయత్నం చేస్తాను. ఎక్కడైనా కొద్దిగా ఇబ్బంది వచ్చిన రోజున మీలాంటి వారి సలహాలు తీసుకుంటాను. వాటిని అమలు చేసే ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు (మైకు లేకుండా) : దళితులకు అన్యాయం జరుగుతుందని తెలియజేస్తున్నాను సార్.

శ్రీ ఈటెల రాజేందర్ : మాట్లాడుతుంటే, మధ్యలో ఇన్నిసార్లు వస్తే ఎలా.

మిస్టర్ ఛైర్మన్ : ప్రతి దానికి దళితపదం వాడకూడదు, అది పద్ధతి కాదు. ఒక సీనియర్ నాయకుడిగా మీరు అన్నింటికీ దళిత పదం వాడకూడదు.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, బీసిల సంక్షేమాన్ని తీసుకుంటే, ఎస్సీ/ఎస్టీల కంటే దారుణమైన జీవితం గడిపిన కులాలున్నాయి. వారిలో సంచార జాతులంటారు. అందులో దాదాపు 30 నుండి 35 కులాల వరకు ఉన్నాయి. వారు ఏం కోరుతున్నారంటే, అయ్యా తెలంగాణ ఉద్యమంలో మేము భాగస్వాములమయ్యాము, తెలంగాణ వచ్చింది, అందరి బ్రతుకులు బాగుపడుతున్నాయి, మరి మా బ్రతుకులు కూడా బాగుపడాలి కదా అని వారు అడుగుతున్నారు. తెలంగాణాలో మేము కూడా మంచిగా బ్రతకాలనే భావన ఉందని అంటున్నారు.

ఎస్సీ/ఎస్టీలకి, మైనారిటీలకు ఈ కళ్యాణలక్ష్మి ఏదైతే అమలు చేస్తున్నామో, ఈ 2014 అక్టోబరు మాసం నుండి అమలు చేస్తున్నాము కాబట్టి కొంత సరైన లెక్క రాలేదు. పెండ్లిల్లు ఎక్కువ ఎండాకాలం అవుతాయి. కాబట్టి, ఇప్పటినుండి ఒక సంవత్సరం గనుక

మనం ఆవరేజీ తీస్తే, నేననుకుంటా 2015-16 బడ్జెట్ ఇయర్‌లో కొంత లెక్క వస్తే, దాని ఖర్చు ఎలా ఉందో లెక్కగట్టుకొని ఆ లెక్కమీద ఆధారపడి మనం ఏమైనా సహాయం చేయడానికి ఆస్కారం ఉంటే ఆ వర్గాలకు కూడా సహాయం చేసే ఆస్కారం ఉంటుందని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పి ఉన్నారు. అందుకనే మేము తొందర పడడం లేదు.

నిధులు ఎన్ని ఉన్నాయి, మనం ఎక్కడి వరకు తీసుకుపోవచ్చనే ఆలోచన చేసుకోకపోతే రేపు నవ్వే వాడి ముందు జారిపడే ప్రమాదం ఉంది. కాబట్టి, దయచేసి కొద్దిగా జిమ్మేదారి తనం ఉండాలి, కొద్దిగా బాధ్యతగా ఉండాలని, ఏదైనా నిర్ణయం అంటూ తీసుకుంటే ఆచి, తూచి తీసుకోవాలి. అమలు చేసే సత్తా కూడా ఉండాలి కాబట్టి, వారిమీద ప్రేమ ఉన్నప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం వారిని గుర్తించినప్పటికీ కూడా మేము కొంత ఆచి, తూచి అడుగువేయాల్సి వస్తుంది. కాబట్టి ఆ వర్గాలకు కొంత చేసే ఆస్కారం ఉంటుందని తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా వసతి గృహాలు, సంక్షేమ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు. ఈ మూడింట్లో గొప్ప ఫలితం ఎక్కడ వస్తుందంటే, సంక్షేమ పాఠశాలల్లోనే వస్తుంది. ఆ వసతి గృహాల్లో ఎవరు ఉండటం లేదు. కొన్ని చెబితే మళ్లీ విమర్శ అవుతుంది. సర్వరోగ నివారిణి ప్రైవేటీకరణ. ఎవరికిచ్చాము. కార్పోరేట్ కళాశాలలకు నిధులిచ్చాము. నీ పాఠశాలలను నీవు బాగు చేసుకునే ప్రయత్నం చేయలేదు. నీ దావఖానను నీవు బాగుచేసుకునే ప్రయత్నం చేయలేదు. నీ వసతి గృహాలను నీవు బాగు చేసుకునే ప్రయత్నం చేయలేదు. దానికి ప్రయత్నం ఏమి చేశామంటే, Shortcut Methods. Shortcut Methodsతో ఈరోజు కార్పోరేటు కళాశాలలకి వేల కోట్ల రూపాయలు తగిలేస్తున్న మాట వాస్తవమా? కాదా? ఇవే నిధులు గనుక నీ కంట్రోల్లో పెట్టుకొని, దానిని సంస్కరించుకొనే ప్రయత్నం చేస్తే ఈరోజు ఇంత అనార్థాలకు దారితీసే పరిస్థితి రాదు కదా. ఇదంటే మీకు బాధ అయితది. మీ ఆలోచన తప్పు అనడం లేదు. కానీ, ఆ ఆలోచన ఎటు దారి తీసిందో ఒక్కసారి ఆలోచించమని తెలుపుతున్నాను.

అందుకే, అందుకే ఈరోజు బిసిల విషయంలో కూడా ఎస్సీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో సంక్షేమ వసతి గృహాలు ఎలాగైతే కొనసాగుతున్నాయో మహాత్మా జ్యోతీరావుపూలే ఆధ్వర్యంలో బిసి పిల్లలకు కూడా కొన్ని సంక్షేమ వసతి గృహాలున్నాయి. వాటిని బలపరచాలి. ఆ పిల్లల కాళ్లమీద వారు బ్రతికే జ్ఞానాన్ని, సత్తాని అందించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఈరోజు రూ.2100కోట్ల విషయం కాదు. రాబోయే కాలంలో, తీసుకునే నిర్ణయాల మీద తప్పకుండా ఆ వర్గాలను కూడా ఆదుకుంటావము. అంతిమంగా ఒక విషయం చెప్పదలచుకున్నాను, సంక్షేమం ఎంత ముఖ్యమో, సంక్షేమం కంటే విద్య కూడా అంతే ముఖ్యం. రేపు వారిని బ్రతికించేది అదే.

మా ప్రభుత్వంలో 90శాతం తెల్ల రేషన్ కార్డులు ఇచ్చారని చెప్పారు. తెల్లరేషన్ కార్డులు అభివృద్ధికి సూచిక కాదు. అది పురోగమనం కాదు, తిరోగమనానికి మాత్రమే సూచిక. ఈరోజు సంక్షేమం మీద నిధులు తగ్గించుకోవడం కాదు. సంక్షేమానికి నిధులు అవసరం లేని వ్యవస్థను సృష్టించడమే తెలంగాణ ప్రభుత్వం యొక్క కర్తవ్యంగా భావిస్తున్నావము. అంతిమంగా వాళ్లను వారు బాగుచేసుకొని, వాళ్ల కాళ్లమీద వారు నిలబడే విధంగా వారికి సత్తాని, విజ్ఞానాన్ని అందించడం ప్రధానం. కానీ, ఆధారపడేటువంటి వ్యవస్థను అందించడం ప్రధాన కర్తవ్యం కాదు.

కాబట్టి, ఖచ్చితంగా ఈరోజు ఆ పిల్లలకి కేజీ నుండి పిజీ వరకు అని ఏదైతే అన్నామో ఇవన్నీ కూడా స్టడీ చేసి సరైన సమయంలో ఖచ్చితంగా మొట్టమొదటి విడుతగా అది నియోజక వర్గానికి ఒకటి వస్తుందా, ఎలా వస్తుందో చూసుకొని పునాది మాత్రం 2015-16 సంవత్సరంలోనే వేసి, ఈ పిల్లలకి గొప్ప పాఠశాలలు, కళాశాలలు నిర్మాణం చేసే ప్రయత్నం చేస్తాము. అలానే ఎస్సీ/ఎస్టీ, బిసి, మైనారిటీల కోసం ఉన్నటువంటి స్టడీ సర్కిల్స్ సరిగా పని చేయడం లేదు. పెద్దఎత్తున వాటిని పట్టించుకొన్న పాపాన పోలేదు. కాబట్టి వాటికి నిధులు కేటాయించి గాడిలో పెట్టే విషయంలో ప్రభుత్వం ఖచ్చితంగా కృత నిశ్చయంతో ఉందని మాత్రం మనవి చేస్తున్నాను. వాటికి నిధులకు కొదవలేదు.

గతంలోని ప్రభుత్వం ఏదైతే గ్రీన్ ఛానల్ గుర్తించిందో, ఈ ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో ఉండాలని భావిస్తోంది. దాని ప్రాధాన్యత దానికి ఉంటుందని చెప్పి మనవి చేస్తున్నాను.

మైనారిటీ విషయంలో మా షబ్బీర్ భాయి హర్షిస్తారు కావచ్చు. ఉమ్మడి రాష్ట్రంలో ఎంత ఖర్చు పెట్టారు, ఈరోజు తెలంగాణలోని పది జిల్లాలకు నిధులు ఎంత కేటాయించారు. దానిలో పోయిన సంవత్సరం కొంత ఖర్చు కాకపోయినప్పటికీ కూడా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్ని అనౌన్స్‌మెంట్స్ చేసి ఉంటారో షబ్బీర్ అలీ గారు చూసే ఉంటారు. మేము మైనారిటీలు అనే భావన రాకూడదని, మైనారిటీలకు మా ప్రభుత్వం ఉందనే భరోసా ఇవ్వాలని చూస్తున్నాము. గతంలో వారి సమస్యలు ఎంతవరకూ చర్చలకే

పరిమితమయ్యాయి తప్ప, అవి ప్రాక్టికల్‌గా పరిష్కారం కాలేదు. కాబట్టి, తెలంగాణ ప్రభుత్వం ఆ చర్చలకు, ఆ మాటలకు పరిమితం చేయకుండా ఆచరణలో పెట్టేటువంటి పద్ధతిలో నిన్న హామీలివ్వడం జరిగింది. నాకు తెలిసి 2015-16 సంవత్సరంలో మైనారిటీల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో ఉందని చెప్పడమే కాకుండా వారి షాదీ ముబారక్‌లో కొన్ని ఇబ్బందులున్నట్లుగా మా దృష్టికి వచ్చింది. వాటిని కూడా సరళీకరించి అందరికీ అందించేటువంటి ప్రయత్నం చేయడమే కాకుండా, ఆ పిల్లలకు కూడా చదువు చాలా ముఖ్యం అని ఆలోచిస్తున్నాము.

SRI SYED ALTAF HYDER RAZVI: Sir, as regards Minorities, even when I was speaking on Governor's address as also on the Budget for the year 2015-16, I emphasized on the recruitment in the Minorities Welfare Department. You have given a very good budget and I really appreciate for the same. When compared to the previous budget of united State, only for the TEN Districts of Telangana, you have allocated more than 1100 Crores. I appreciate the Government for doing such an excellent job. At the same time, I request the Hon'ble Finance Minister, through you Sir that the cadre strength has to be sanctioned and then the proposals have to go to Finance Department. If the Hon'ble Minister gives specific assurance that the recruitments will be done, only then, all these schemes could be implemented and thereby, the Government will get a good name.

Another thing I want to enlighten is about the Prime Minister's 15-Point program. This has never been implemented in its proper perspective, even by the previous Government. Our party has been persistently demanding for ONE IAS officer to monitor the implementation of this program and in this regard, I need the assurance from the Hon'ble Minister for Finance. Also we used to have the DDRC meeting under the Chairmanship of the District in-charge Minister, where all the HoDs used to participate. These Committees have an important role to play, so as to deliberate on various issues. Now that summer is fast approaching, I request the Government through you Sir that the DDRC be constituted expeditiously.

During the previous year, a sum of Rs.53 Crore was allocated for Wakf Board. However, that amount was not released. I request the Hon'ble Finance Minister to inform the status as to what happened thereafter? Lot of Wakf properties have been identified in the State and the Hon'ble Chief Minister on several occasions assured the august House that the Wakf properties in the State will be protected and developed. There will be big revenue if the Government release some funds under grant-in-aid, so as to develop the properties that are identified and with this development, there will be lot of revenue generation for the Wakf Board. So, I need the clarifications on these items.

శ్రీ ఈటెల రాజేందర్ః అధ్యక్షా, వారు అడిగిన దానిలో, కొన్నింటికీ గౌరవ ముఖ్యమంత్రి గారు శాసనసభలో హామీలివ్వడం జరిగింది. ఒకటి గ్రీన్ ఛానల్ క్రింద నిధులు వెచ్చించే పద్ధతి గానీ, రెండవది వారి పిల్లలకి Pre metric scholarshipËని కొంత పెంచుకునేటువంటి కార్యక్రమం గాని, ఎలాగైతే ఎస్సీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో సంక్షేమ పాఠశాలలు నడుస్తున్నాయో వాటి లాగానే జిల్లాల్లో వారి పాఠశాలలు ఏర్పాటు చేసేటువంటి విషయాల లాంటివి గౌరవ ముఖ్యమంత్రి గారు ఇదివరకే ప్రకటించారు. అలాగే ఇప్పుడు గౌరవ సభ్యులు శ్రీ అల్తాఫ్ రజ్వీ గారు ప్రస్తావించిన అంశాలు కూడా నాకు నేనుగా ప్రకటించలేను. కానీ, వారు కోరిన వాటిలో గౌరవ ముఖ్యమంత్రి గారు 90 నుండి 95శాతం హామీలివ్వడం జరిగింది.

1.20 మ. అధ్యక్షా, ఉర్దూ మీడియం స్కూల్స్‌లో SC,ST system లో Rule of Reservation క్రింద భర్తీ అవడం లేదు కాబట్టి, exemption కోసం అడిగినాము. Wakf Boardలో employees ఎవరూ permanent అయిన వారు లేరు. 20, 25 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు కాని, ఎవరూ పర్మనెంట్ కాలేదు. నేను కూడా వారి తరఫున ధర్నాకి వెళ్లి, పాల్గొన్నాను కాబట్టి, వారిలో qualify అయిన వారిని, system లో fit అయ్యే వారిని తీసుకుని, మిగతా వారిని కూడా సర్దుబాటు చేస్తాం. ఎందుకంటే ఇవ్వాళ అమలు చెయ్యాలంటే staff లేకపోతే సాధ్యం కాదు కాబట్లి, అది చేస్తామని ముఖ్యమంత్రిగారు కూడా హామీ ఇవ్వడం జరిగింది. నాకు తెలిసినంత వరకు చాలా హామీలు అమలు చేసారు. ఇంకా ఏవయినా మిగిలిపోయి ఉంటే, గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుపోయి, ఆ సమస్య పరిష్కారం కోసం నా వంతు ప్రయత్నం చేస్తాను. ఇంకా తెలంగాణ రాష్ట్రంలో District Review Committeeలు లేవు. వచ్చినప్పుడు ఆ సిస్టం ఎలా ఉంటుందో చూద్దాం. త్వరలోనే జిల్లాకు ఒక మంత్రిని in-chargeగా పెడతాము.

అలాగే విద్యా విషయంలో కూడా నేను ఎక్కువగా చెప్పే అవసరం లేదు. ప్రభుత్వం అంతిమంగా విద్య మాత్రమే సకల సమస్యలకు పరిష్కారం అని చెప్పి, నమ్ముతుంది. దానికి ఈ సముచితంగా నిధులు కేటాయించడం జరిగింది. రూ.11,000కోట్ల పైచిలుకు మనం కేటాయించుకున్నాము. వైద్య రంగంలో కూడా గతంలో మేము ఒక

మాట అనే వాళ్లం. సొమ్ము మాది, సోకు మీది అని. సొమ్ము తెలంగాణాది, సోకేమో ఆంధ్రాకి పోతున్నది. ఇక్కడ కూడా మన hospitals strengthen చెయ్యకుండా, మళ్లీ shortcut లో ఆరోగ్య శ్రీ అనే పథకం పెట్టి, వేల కోట్ల రూపాయలు కార్పొరేట్ హాస్పిటల్స్‌కి దారాదత్తం చేసినాం. అలా అనేక అక్రమాలు జరిగినయి. C.M. - Relief Fund నుంచి వందల కోట్ల రూపాయలు తరలిపోయాయని మీకు తెలుసు. కాబట్టి ఈ వైద్య విషయంలో మండల కేంద్రంలో ఆరు పడకల ఆసుపత్రులు ఏవైతే ఉన్నాయో, వాటిని ముప్పై పడకల ఆసుపత్రిగా, అలాగే ముప్పై ఉన్నచోట వాటిని యాభైకి, ప్రతి జిల్లా కేంద్రంలో NIMS స్థాయికి తగ్గకుండా ఉండే విధంగా Super Specialty Hospital స్థాయికి పెంచడం జరుగుతుంది. First time Osmania General Hospital, Gandhi Hospital , Koti Hospital, ఇట్లాంటి వాటికి రూ.584 కోట్లు కేటాయించి, వాటిని గొప్పగా తీర్చి దిద్దుకోవాలనే సంకల్పం కూడా చేసుకున్నాం కాబట్టి, రాబోయే కాలంలో ప్రైవేటు పరమైన వైద్యం కాకుండా, ప్రభుత్వ పరమైన వైద్యాన్ని తు.చ. తప్పకుండా strengthen చేసుకునే ప్రయత్నం తప్పకుండా చేసుకుంటాం. నిధుల కేటాయింపులు కూడా గొప్పగా చేసుకుంటాం అని చెప్పి, తమరి ద్వారా మనవి చేసుకుంటున్నాను.

రోడ్ల విషయంలో కూడా శీనన్న ఒక మాట అన్నారు ఆ నాటి డబ్బులు వేరు, ఈ నాటి డబ్బులు వేరు అని. డబ్బులు మాత్రమే కాదు అధ్యక్షా. ఒకనాడు దరఖాస్తు పట్టుకుని పోతే, అధికార పార్టీ వారికి వెంటనే సంతకం పెట్టేది, ప్రతిపక్షం వారికి తిప్పుకొని, తిప్పుకుని ఇబ్బంది పెట్టేవారు. సమైక్య రాష్ట్రం మొత్తంలో కూడా నాకు తెలిసి, ఇన్ని వేల కోట్ల రూపాయల ఎ. . లు ఇచ్చిన సందర్భం లేదు. మాకు తెలంగాణ ప్రాంతం మొత్తం ఒక యూనిట్. యావత్తు ప్రజలు మా వారు. అది కామారెడ్డయినా, ఎల్లారెడ్డయినా మాకేం తేడా లేదు. నాకు తెలిసి శ్రీ మహ్మమద్ అలీ షబ్బీర్ గారి నియోజకవర్గంలో కూడా ఇవ్వాళ పంచాయతీరాజ్ శాఖ మరియు రోడ్లు, భవనాల శాఖ ద్వారా కూడా రోడ్లు వేస్తున్నారు. ఎందుకు చెబుతున్నానంటే పాలకులకి broad గా ఉండే పద్ధతి ఉండాలి. అధికార పార్టీ అయినా, ప్రతిపక్ష పార్టీ అయినా సమభావం ఉండాలి.

శ్రీ డి. శ్రీనివాస్ః అధ్యక్షా, మా ప్రజాప్రతినిధులని గౌరవిస్తున్నారా? ఇంత అన్యాయంగా మా పార్టీలో వచ్చి జాయిన్ కండి అని చెబుతున్నారు. చాలా బ్రహ్మాండంగా చెబుతవు రాజేందర్. నేను పూర్తి వివరాలకు పోదలచుకోలేదు. ఎందుకంటే ముఖ్య మంత్రిగారు హామీ ఇచ్చారు. We respect him. ఆ రకంగా జరుగుతుందని ఆశిస్తున్నాము. దయచేసి మీరు ground reality మాట్లాడండి. మీరు ఏ రకంగా చెబుతున్నారో, ఆ రకంగా ఉండే ప్రయత్నం చెయ్యండి. We all appreciate it. ఊరికె చెప్పుకుంటే లాభం లేదు.

శ్రీ ఈటెల రాజేందర్ ః అధ్యక్షా, నాకు తెలిసి ఈ సభలో మాట్లాడుతున్నా కదా, రికార్డ్ ఉంటుంది. ఒక్క నియోజక వర్గంలో కూడా, అది అధికార పార్టీ కావచ్చు, ప్రతిపక్ష పార్టీ కావచ్చు, దరఖాస్తులు ఇవ్వకుండా అన్ని కూడా జిల్లాల వారీగా రిపోర్టులు తెచ్చుకుని, శాంక్షన్ ఇచ్చిన చరిత్ర ఈ ప్రభుత్వానికి ఉందని మనవి చేస్తున్నాను. ఉదాహరణ చెప్పుకోవాలంటే చిన్నారెడ్డిగారికి పంచాయతీ రాజ్ శాఖ నుంచి రూ.25కోట్లు ఇచ్చినాము, రేవంత్ రెడ్డిగారికి, రోజూ మమ్మల్నీ తిడతాడు, రూ.20.30 కోట్లు ఇచ్చినాము. మాకు పార్టీలతో నిమిత్తం లేదు. రేవంత్ రెడ్డికి ఇరవై కోట్లు, చిన్నారెడ్డిగారికి ఇరవైనాలుగు కోట్లు. మా చిత్తం అంతా తెలంగాణ ప్రజలు మాత్రమే. నేను అందుకనే అన్నా. మా యూనిట్ నియోజకవర్గం కాదు. మా యూనిట్ అంటే మొత్తం తెలంగాణ రాష్ట్రం. మాకు పార్టీలతో సంబంధం లేదు.

శ్రీ కె. తారకరామారావు ః అధ్యక్షా, పెద్దలు LOP గారు అడిగారు కాబట్టి వారి మీద గౌరవంతో ఒక్క విషయాన్ని సభ దృష్టికి, వారి దృష్టికి తీసుకువస్తాను. వారు ఒక మంచి మాట చెప్పారు. గతంలో వారు గ్రామీణాభివృద్ధి శాఖను చూసారు. గ్రామీణ నీటి సరఫరాను కూడా చూసారు. పిండికొద్దీ రొట్టె అన్నట్లు resources ని బట్టి మేము ప్రయత్నం చేసామని వారు చెప్పారు. సంతోషం. ఇప్పుడు resources ఎక్కువైనయి. కాబట్టి గవర్నమెంటు ఎక్కువ పనిచేస్తుంది అని పరోక్షంగా వారు ఒక జ్రూఫ్తి ఒప్పుకున్నారు. మాకు ఒక compliment కూడా ఇచ్చారు. దానికి కూడా సంతోషం. అయితే వారి దృష్టికి నేను తీసుకురాదలుచుకున్న అంశం ఏమిటంటే తెలంగాణ వ్యాప్తంగా, పంచాయతీరాజ్ శాఖలో గ్రామీణ రహదారుల renewals కాని, కొత్త రోడ్లు గాని, programme తీసుకున్నప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు మాకు విధిగా సూచించింది ఒక్కటే. గ్రామీణ రహదారులు ఒక రోడ్ life ఐదు సంవత్సరాలు. బి.టి. రోడ్డు అంటే దాని జూజీబ్బ ఐదు సంవత్సరాలు. వారు మాకు చెప్పింది ఏమంటే ఐదేళ్లకు పూర్వం, అంటే 2009 లో ఈ రాష్ట్రంలో, తొమ్మిది గ్రామీణ జిల్లాలలో ఎక్కడెక్కడైతే బి.టి. రోడ్లు ఉన్నాయో, వాటిని అన్నిటిని కూడా అవి కామారెడ్డిలో కావచ్చు, లేక డిచ్‌పల్లిలో కావచ్చు, లేక ఇంకొక చోట, ఎక్కడైనా కానివ్వండి, రాష్ట్రంలో నూరు గ్రామీణ నియోజకవర్గాలు ఏవైతే ఉన్నాయో, ఎక్కడెక్కడైతే ఈ రహదారులు 2009 కి పూర్వం వేయబడి ఉన్నాయో, వాటిని గుర్తించి నా దగ్గరకు

లిస్టు తీసుకుని రండి అన్నారు. మేము అదే రకంగా తయారుచేసి, తీసుకుపోయాము. వెనువెంటనే గతంలో పదకొండు లక్షలకు ఒక కిలోమీటరు రెన్యువల్ ఉంటే, దానిని ఈ సారి పెరిగిన రేట్లకు అనుగుణంగా పదమూడు లక్షలు చేసినారు అధ్యక్షా. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 12,009 కిలోమీటర్లు. ఇది ఈ నియోజక వర్గం, ఆ నియోజక వర్గం అని మేము భేషజాలకి పోలేదు. అందుకే ఆర్థికమంత్రిగారు చెప్పినట్లు రాష్ట్రం యూనిట్‌గా అభివృద్ధి పథంలోకి పోతున్నాము.

అదే విధంగా మిషన్ కాకతీయ. మొత్తం 46,000 చెరువులు. అందులో కూడా 20% ఈ సంవత్సరం తీసుకోవాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ప్రతి నియోజకవర్గం నుంచి తీసుకోవడం జరుగుతుంది. ఉదాహరణకు వారి నియోజక వర్గం ఎల్లారెడ్డి నియోజక వర్గంలో 840 చెరువులు ఉన్నయి. ఈ సంవత్సరం అందులో ఇరవై శాతం తీసుకుంటాం. నా నియోజక వర్గంలో 256 చెరువులు ఉన్నాయి. అందులో ఈ సంవత్సరం ఇరవై శాతం తీసుకుంటాము. కాబట్టి చూసేటప్పుడు ఏం కనబడుతుందంటే ఎల్లారెడ్డిలో రెండువందలు తీసుకున్నారు, సిరిసిల్లలో తొంబయ్యే తీసుకున్నారు అనిపించవచ్చు. నాకేదో అన్యాయం జరిగినట్లు కాదు. ఉన్న చెరువులు, ఉన్న రోడ్లని బట్టి అక్కడ వచ్చే amount ని బట్టి తప్ప, ఇంకో రకంగా కాదు. వివక్ష అనేది ఉండదు. LOP గారు అన్నారు కొంతమందికి ఏదో అన్యాయం జరుగుతున్నదని. వారికి ఒక విషయం గుర్తు చేస్తున్నాను. వారు, వారి పార్టీ దశాబ్దాల పాటు ఈ దేశాన్ని ఏలారు. ఈ రోజు ఈ దేశంలో ప్రభుత్వాలు నడుపుతున్నారంటే అందులో అక్కడక్కడా ఇలాంటి కార్యక్రమాలు జరుగుతా ఉన్నాయంటే, నేను వారికొక సామెత గుర్తు చేస్తున్నాను. నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష అంటారు. మరి గత ప్రభుత్వాలలో వారు చేసిన కొన్నికొన్ని కార్యక్రమాలు, in-charge వ్యవస్థని తీసుకు వచ్చింది వారు అధ్యక్షా. ఒక మంత్రిని పెట్టి, ప్రతిపక్ష సభ్యులు ఉన్నచోట వారికి సగం మాత్రమే నిధులు ఇచ్చి, ఇది వారు ప్రవేశ పెట్టిన సంస్కృతి అధ్యక్షా. మేము కొన్ని కార్యక్రమాలు కొనసాగిస్తే, దానికి కూడా మమ్మల్ని నిందించితే సబబు కాదు. Overall గా ఒక broad vision తో, ప్రతిపక్షం, అధికార పార్టీ అనే తేడా లేకుండా మేము రాష్ట్రం మొత్తాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని, అభివృద్ధి పథంలో ముందుకు పోతున్నాము.

శ్రీ డి. శ్రీనివాస్ ః అధ్యక్షా, ఒక విషయం. మా నిజామాబాద్ విషయానికి వస్తే, దీంట్లో different kinds of works ఉన్నాయి. ఇప్పుడు in-charge Minister ని పెట్టింది మా కంటే ముందు టిడిపి వాళ్లు. దాన్ని నేను తప్పు పట్టడం లేదు. ఎందుకంటే ఒక రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, వారికి సంబంధించిన వాళ్ల interests ని కాపాడాలి అనే భావనతోటి in-charge Minister పద్ధతి పెట్టారు. I don't find any fault in this. ఎందుకంటే వాళ్లు మేము రూలింగ్ చేస్తున్నాము, రూలింగ్‌లో ఉన్నాం, పనులు రావట్లేదు అన్న భావన కలగకుండ ఉండడం కోసం. సరే దాన్ని మీరు continue చేస్తున్నా. దానికి మేమేం అభ్యంతరం చెప్పడం లేదు. కాని నేను చెప్పేది ఏమిటంటే మీరు ఏదయితే State as a Unit అని మాట్లాడుతున్నారో, ఇప్పుడు జిల్లా పరిషత్తు నిధులున్నాయి. Z.P. Members ఏ పార్టీ వారున్నా, మేము వారికి స్వేచ్ఛనిచ్చాము. అలాగే వాళ్లు కూడా ఇచ్చారు. ఎన్నడు ఈ రకంగా జరగలేదు. ఒక పెద్దమనిషిగా నేను అనకూడదు కాని, తెలంగాణ ద్రోహులకి మీరు టికెట్ ఇచ్చి, ఎమ్మెల్యేలను చేసారు. తెలంగాణా వాదులకి నష్టం చేస్తున్నారు, వారి కడుపు కొడుతున్నారు. ఇంత అన్యాయమా? 90% of the issues దేశంలో సాంప్రదాయాన్ని బట్టి నడుస్తాయి. Rules are only guidelines. ఎవరినైనా తప్పు పట్టడానికి పనికివస్తాయి. కాబట్టి దయచేసి ఆ సాంప్రదాయాన్ని పాటించండి. కనుక చిన్నచిన్న వారితోని, మహిళలతోని, బలహీన వర్గాల వారిని దృష్టిలో పెట్టుకుని ఆలోచన చెయ్యండి.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిః అధ్యక్షా, గౌరవ LOP గారు చెప్పినట్లు ఒకరినొకరు గౌరవించుకోవలసిన అవసరం ఉంది. పార్టీలు అధికారంలోకివస్తాయి, ప్రతిపక్షంలో ఉంటయి. కాని శాసనసభ్యులైనా, మంత్రులైనా, శాసనమండలి సభ్యులైనా, స్థానిక సంస్థల ప్రతినిధులైనా, ఒకరినొకరు గౌరవించుకుని, ఎవరి బాధ్యతలు వారు నిర్వర్తించాలి. ఎవరి హక్కులు వారికి ఉంటాయి. ఎవరూ బాధపడవలసిన అవసరం లేదు. ఇది అందరు కూడా పాటించాలి. అందరు కూడా చెయ్యాలి. తరువాత వారు ఒక మాట అన్నారు. రాష్ట్రం మొత్తాన్ని ఒక యూనిట్‌గా తీసుకోవాలని. రోడ్లు, భవనాల శాఖలో 10,500 Km. బిటి రోడ్లని రెన్యువల్ చెయ్యాలి at the rate of Rs.24 lakhs. పంచాయతీరాజ్ శాఖ నామ్స్ వేరే ఉంటాయి. 149 మండలాలకు జిల్లా హెడ్‌క్వార్టర్స్‌ని అనుసంధానం చేయ్యాలి. 2930 కిలో మీటర్లు. అన్ని జిల్లాలకు నిధులు ఇచ్చారు. అదే విధంగా రోడ్లు వెడల్పు చేయడం కోసం, కిలోమీటరుకు కోటి ఇరవై లక్షల చొప్పున నిధులు అన్ని జిల్లాలకు ఇవ్వడం జరిగింది. ఏ పార్టీ అన్నది చూడలేదు. కాబట్టి పార్టీ ఏదైనా, వ్యక్తిని గౌరవిస్తాం. సాంప్రదాయాలు గౌరవిస్తాం. అందులో ఇది పెద్దల సభ. ఇట్లాంటి సూచనలు వస్తేనే, నేర్చుకునేవారు నేర్చుకుంటారు. ప్రతిది నాకు తెలుసు అన్నవాడు మూర్ఖుడు.

రాజేందర్ గారు చెప్పినదానిలో ఉద్దేశమేమిటంటే మేము రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకున్నాము, నియోజకవర్గాల వారీగా తీసుకోలేదు. అని చెప్పే ప్రయత్నంలో నేను కొంత వివరణ ఇచ్చాను.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, రాజేందర్ గారితో గాని, రామారావుగారితో గాని, వారు చెప్పిన విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను. ఎందుకంటే constituency concept రాదు కనుక. మీరు వేలాది కోట్ల రూపాయల దగ్గర yardstick పెట్టి, State as a Unit అంటారు, లక్షల్లో ఉండే చిన్నోళ్ల వెంబడి పడి, అక్కడ harassment ఎందుకు? అక్కడ as a unit ఎవరు representative ఉంటే వారికి ఇవ్వండి అధికారం. Local bodies ని గౌరవించి, వారికి అధికారం ఇవ్వండి. పెద్దోళ్ల చిన్నోళ్లకి గౌరవం ఇవ్వాలి. అది కరెక్టు సంప్రదాయం. అప్పుడే వ్యవహారం కరెక్టుగా నడుస్తుంది. కనుక మీరు ఇంత మంచి పరిపాలన ఇచ్చుకుంటూ, ఇంతక్లెయిమ్ చేసుకుంటూ, ఇలా చేస్తే, కింది లెవెల్లో ఏ మెస్సేజ్ పోతుందో ఆలోచన చెసుకోండి. ఈ సబ్జెక్టుమీద ఇక నేను మాట్లాడను. ఇప్పటికే చాలా అయింది. కెసిఆర్ గారి ముందు కూడా మాట్లాడాను. He was kind enough to respond properly, I think concerned Ministers ఇద్దరు ఉన్నారు. జిల్లా మంత్రి, సంబంధిత మంత్రి ఇక్కడే ఉన్నారు. మీరు react కాకుండా, మా నియోజక వర్గాలలో జరుగుతున్నది చెబుతుంటే పట్టించుకోకుండా, మేము ఇన్ని సార్లు చెప్పుకోవలసిన పరిస్థితి వస్తే, అది నేను మీకే వదిలేస్తున్నాను. కాని రాజేందర్ గారు చెప్పినది I accept the concept is good ఒక system మీద, ఒక principle మీద పోవడమన్నది we too appreciate.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, రోశయ్య గారు అప్పుడు ముఖ్యమంత్రిగా ఉండె. బొత్స సత్యనారాయణ గారు పంచాయతి రాజ్ మంత్రిగా ఉండె. రూ.132 కోట్ల G.O. వచ్చింది. entire Telangana రూ.7.50 కోట్లు మాత్రమే వచ్చింది. అప్పుడు సమతా బ్లాక్ ముందు నేను, మా హరీష్‌రావుగారు, పద్మా దేవేందర్‌రెడ్డి గారు ముగ్గురం కలిసి ధర్నా చేసాము. ముఖ్యమంత్రిగారు మమ్మల్ని పిలిచారు. మీకు అన్యాయం జరిగిన మాట నిజమే. ఏడున్నర కోట్లే మీకు వచ్చాయి, నూట ఇరవై ఐదు కోట్లు ఏకపక్షంగా పోయినయి అని చెప్పి, మీకు ఇస్తానని చివరికి ఎవరికి ఇచ్చారో తెలుసా అధ్యక్షా? జగ్గారెడ్డి గారికి రూ.140 కోట్లు ఇచ్చారు. తెలంగాణకు ఇస్తానని చెప్పి, జగ్గారెడ్డిగారికి ఇచ్చారు.

That is the history. అందుకే బాదయితది. శీనన్నతో వందశాతం ఏకీభవిస్తా. శీనన్న చెప్పింది వందశాతం మా ముఖ్యమంత్రిగారు అంగీకరించారు. పోచారం అన్న కూడా వంద శాతం వాటిని అమలు చేస్తారు. కెటిఆర్ గారు కూడా కేర్ తీసుకుంటారు. అందులో ఇక అనుమానం లేదు. ఎట్టి పరిస్థితులలో కూడా ఆపడం జరగదు.నర్సారెడ్డిని ఆపలేదు శీనన్నని ఆపుతామా?

1.40 మ. అధ్యక్షా, రోడ్లు, భవనాల శాఖకి రూ.11వేల కోట్ల మంజూరీ ఇస్తే రూ.4982కోట్లు ఆల్‌రెడీ బడ్జెటులో పెట్టుకున్నాం. ఇప్పటికీ దాని రిజల్ట్ రాలేదు కానీ సంవత్సర కాలంలో ఇది పూర్తవుతుందనే విశ్వాసం ఉంది.

గతంలో అంగన్‌వాడీ సెంటర్లు కోటి ఆశలతో పెట్టబడ్డాయి. అందులో ఉపాధ్యాయులుగా, ఆయాలుగా పని చేస్తున్న వారున్నారు. ఉపాధ్యాయులకి నెలకి రూ.4200లుంటే, ఆయాలకి రూ.2450లు ఉండేది. అలాంటిది ఎవరూ డిమాండ్ చేయకపోయినా, ధర్నాలు లేకపోయినా మా అంతట మేమే స్పందించి అంగన్‌వాడీ టీచర్స్‌కి నెలకి రూ.7000, ఆయాలకి రూ.4500లకు పెంచిన ఘనత ఈ తెలంగాణ ప్రభుత్వానికే దక్కింది. గతంలో ఎన్నోసార్లు ధర్నాలు చేసి, ఎన్ని దెబ్బలు తిన్నా పట్టించుకోలేదు. గుర్రాలతో అంగన్‌వాడీ కార్యకర్తలను తొక్కించిన చరిత్రకి, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అనుభవానికి ఎంత గుణాత్మకమైన మార్పు ఉందో అర్థం చేసుకోవాలి.

యంపిటిసిలు, జడ్‌పిటిసిలు, సర్పంచులకి గతంలో ఏమీ ఉండేది కాదు. రిజర్వేషన్ వచ్చిన తర్వాత మామూలు కూలీ చేసుకునే మహిళ కూడా ఈరోజు సర్పంచు అవుతోంది. మామూలు కూలీ చేసుకునే వాళ్లు యంపిటిసిలు అవుతున్నారు. ఒకసారి యంపిటిసి అయినా, సర్పంచు అయినా కూలీ పని పోతుంది, ఆ పని చేయలేరు. ఒక హీరో హోండా కొనుక్కోవాలి, దానికి రోజుకి లీటరు పెట్రోలు ఖర్చు, లీటరుకి రూ.70ల చొప్పున నెలకి సుమారుగా రూ.2వేలు ఖర్చు అవుతుంది సర్పంచుకి. సర్పంచులు, యంపిటిసిలు కాగానే హోదాకి తగినట్లుగా తెల్ల బట్టలు వేసుకోవాలి. వాటికి గంజి వేయనిదే కుదరదు. దానికి వెయ్యి లేదా పదిహేను వందల రూపాయలు ఖర్చు చేయాలి. ఎవరు ఊరికి వచ్చినా – మాకి ఏమీ లేదా? సర్పంచు గారూ మాకు బువ్వ పెట్టరా? అని అడుగుతారు. నిజానికి ఒక కూలీ చేసుకునే కుటుంబం నుంచి సర్పంచో, యంపిటిసినో అయితే, వాళ్లు ఎంత వేదన అనుభవించారో మాకు తెలుసు. మేము పెంచిన జీతం కూడా సరిపోతుందని నేను అనడం లేదు. కానీ ఉన్నంతలో వారిని గౌరవంగా ఉంచాలి. గ్రామాలలో సర్పంచులు గౌరవంగా బతకాలని, ఈ స్థానిక సంస్థలపై విశ్వాసం కల్పించాలని, స్వర్గీయ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ గారు ఏ 73, 74 ఆర్టికిల్స్‌కి రాజ్యాంగ సవరణ చేసి స్థానిక సంస్థలకి అధికారాలు బదలాయించాలనే గొప్ప కాన్సెప్ట్ ఉందో అది

నిర్వీర్యమైపోయి ప్రజలకు శత్రువులుగా మారుతున్న సందర్భంలో, ఆ రాజకీయ వ్యవస్థ మీద విశ్వాసం కల్పించాలనే ఉద్దేశ్యంతో డబ్బులకు వెరవకుండా అందరికీ గౌరవ వేతనాలు పెంచడమన్నది ఒక విప్లవాత్మకమైన మార్పుగా మేము భావిస్తున్నాం.

కాకతీయులు చెరువులకు సంబంధించి శిలా శాసనం చేశారని చెప్పాను. మిషన్ కాకతీయకి ఊరికే పేరు పెట్టాలని పెట్టలేదు. ఎందుకు ఆ పేరు పెట్టామో మొన్న ఆ సభలో చెప్పాను, ఇక్కడ కూడా చెబుతాను. "సామ్రాజ్య కాంక్షతో నా దేశాన్ని కబళించు గాక, నన్ను చంపవచ్చు గాక, బందీగా పట్టుకోవచ్చు గాక, నా దేవాలయాలను ధ్వంసం చేయవచ్చు గాక, కానీ మీరు దాడి చేస్తే నా చెరువులను మాత్రం ధ్వంసం చేయకూడదు" అని ఆనాడు కాకతీయులు ఏదైతే శిలా శాసనం చేశారో దానిని స్ఫూర్తిగా తీసుకుని, దాని ప్రాధాన్యతని గుర్తించి, ఈరోజు మిషన్ కాకతీయ పేరు పెట్టుకున్నాం. అదెలా జరుగుతోందో మీకు తెలుసు. ఐదు సంవత్సరాల కాలంలో గొప్పగా అది అమలు జరుగుతుందనే విశ్వాసం ఉన్నది. దానికి డబ్బుల కొరత ఏమీ లేదు. దానికి బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి కూడా ముందుకు వచ్చాయి.

ఇక వాటర్ గ్రిడ్ విషయానికి వస్తే – అందరికీ తెలిసిన విషయమే, most of the diseases are water borne diseases. వర్షా కాలం వచ్చిందంటే ఆదిలాబాదు అడవుల్లో, వరంగల్ అడవుల్లో, భద్రాచలం ప్రాంతాలలో వందల మంది వైరల్ ఫీవర్స్‌తో చచ్చిపోతున్నారు. అవన్నీ water borne diseases. ఇంత గొప్పగా ఎదిగామని చెప్పుకుంటున్నా, రాకెట్ యుగంలో ఉన్నామని చెప్పుకుంటున్నా, ఈనాటికీ ప్రజలకి రక్షిత మంచినీటిని అందించ లేకపోతున్న దౌర్భాగ్య పరిస్థితి ఉన్నందుకు సిగ్గు పడాల్సిందే. దాన్ని రూపుమాపాల్సిందే. కాబట్టి ఆ సమస్యని పరిష్కరించాలనే గొప్ప సంకల్పంతో కొత్త రాష్ట్రమైనా డబ్బుల పరిస్థితి కొంత ఇబ్బంది ఉన్నప్పటికీ, రూ.35వేల కోట్లు, లేదా రూ.40వేల కోట్లు అవుతుందో తెలియదు కానీ మొత్తం ఇంటింటికీ నల్లాల ద్వారా రక్షిత మంచినీటిని ఇవ్వాలని, తెలంగాణ ఆడబిడ్డలు బిందెలు పట్టుకుని బజారుల్లో తిరిగే పరిస్థితి లేకుండా, బోరు కొడితే కడుపులో పేగులు బయటకి వస్తాయనే భావన లేకుండా ఉండాలని, వాటర్‌గ్రిడ్ కోసం రూ.40వేల కోట్లు అంచనా వేసుకున్నాం. దీంట్లో గొప్పతనం ఏమంటే – పోయిన సంవత్సరం రూ.2వేల కోట్లు కేటాయించాం, ఈ సంవత్సరం రూ.4వేల కోట్లు కేటాయించాం. ఈ రూ.6వేల కోట్లకు తోడుగా నాబార్డు మరొక రూ.3వేల కోట్లు ఇవ్వడానికి ముందుకు వచ్చింది. హడ్కో రూ.10వేల కోట్లు ఇవ్వడానికి ముందుకొచ్చింది. మొత్తం రూ.19వేల కోట్లు ఇప్పటికే వచ్చాయి. అయితే నాబార్డు, హడ్కో రుణం రూ.13వేల కోట్లను మేము బడ్జెటులో చూపించలేదు. మీరు చెప్పే ఇష్యూస్ చాలా ఉన్నాయి, బడ్జెటు తక్కువగా ఉందని ఏదైతే మీరు మాట్లాడుతున్నారో, బడ్జెటులో లేకుండా కూడా ఈ స్కీము కోసం ఇప్పటికే రూ.13వేల కోట్లకి టైఅప్ చేసుకున్నామని సభకి తెలియజేస్తున్నాను. ఇది వంద శాతం అవుతుందని ఆశిస్తున్నాం, మా ఆశయాన్ని మీరు అభినందిస్తారని ఆశిస్తున్నాం. దీంట్లో కూడా కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్లుగా ఇది అయితదా పోతదా అనే అపనమ్మకాన్ని కలిగించ నవసరం లేదని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇక అసలు బడ్జెటు – రెవెన్యూ రిసీట్స్, రెవెన్యూ ఎక్స్‌పెండిచర్. వీటి గురించి చెప్పమంటే చెబుతాను.

మిస్టర్ ఛైర్మన్: సభలో చాలా పెద్ద వయసు వాళ్లున్నారు, వారి వయసుని, ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని త్వరగా ముగించేలా ప్రయత్నించండి.

శ్రీ ఈటల రాజేందర్: 2014-15లో మీరు ఏదైతే బడ్జెట్ ప్రొజక్షన్స్ చూపించారో అది ఫుల్‌ఫిల్ కాదని ఆరోజు అందరూ ప్రశ్నించారు. అది ఫుల్‌ఫిల్ కానప్పుడు, ఆ టార్గెట్ రీచ్ కానప్పుడు, మళ్లీ ఈవిధంగా 2015-16కి ఇంత గొప్ప బడ్జెట్ పెట్టడానికి ఎలా ప్రయత్నం చేస్తున్నారన్నారు. 2014-15సంవత్సరానికి సంబంధించి ఇప్పుడు లోతుగా పోనక్కర్లేదు. అధికారులు లేక, కొత్త కొత్తగా ఏర్పడిన రాష్ట్రం, ఎన్ని ఇబ్బందులు పడ్డామో మీకు తెలుసు. ఉన్నంతలో 60శాతం పైబడి ఆదాయం సమకూర్చుకున్నాం, 60శాతం పైబడి ఖర్చులు పెట్టాం. నవంబర్ మాసానికి ఆ బడ్జెట్‌ని పూర్తి చేసుకున్నాం. డిసెంబర్ నుంచి మళ్లీ మాకు బడ్జెట్ పనులు ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరిలో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అవుతాయి కాబట్టి ఆయా డిపార్టుమెంట్ల ఉన్నతాధికారులతో, మంత్రులతో, ఆర్థికవేత్తలతో, మా ఫైనాన్స్ డిపార్టుమెంటు తరఫున 20, 25 రోజుల పాటు సమావేశాలు ఏర్పాటు చేసుకుని ఏ డిపార్టుమెంటులో ఏ హెడ్ క్రింద ఎంత కేటాయించాలో, ప్లాన్ ఎంత, నాన్ ప్లాన్ ఎంతో తెలుసుకోవలసిన అవసరం ఉంటుంది కాబట్టి ఆవిధంగా చేశాం. నవంబర్ మాసం తర్వాత వెంటనే రూపొందించే ఆస్కారం ఉంటుంది కాబట్టి, అప్పుడు ఇప్పుడూ కూడా మాకు లెక్క వచ్చిందీ లేదు, లెక్క పోయిందీ లేదు కాబట్టి , ఇదమిద్దంగా దీన్ని ఎందుకు మార్చుకోవాలి, ఇదొక special circumstance కదా, రాష్ట్రాలలో పాత ప్రభుత్వాలు పోయి కొత్త ప్రభుత్వాలు వచ్చినపుడు గత ఐదు సంవత్సరాల ఖర్చు గానీ, ఆదాయం గానీ బేరీజు వేసుకునే ఆస్కారం ఉంటుంది కానీ మనకు

ఆ చరిత్ర లేదు. 2014-15లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నపుడు తెలంగాణాలోని పది జిల్లాలకు వచ్చిన ఆదాయం ఎంత, వ్యయం ఎంత అనే ఊహాత్మకమైన లెక్కలు వేసుకున్నాం కాబట్టి అంత accurate గా ఉండే ఆస్కారం లేదు కాబట్టి, special circumstances కాబట్టి ఎందుకు మనం నామోషీపడాలని రివైజ్డ్ ఎస్టిమేట్స్ లేకుండానే 2015-16 బడ్జెట్‌కి రూపకల్పన చేసుకున్నాం.

2016-17 బడ్జెట్ పెట్టుకున్నపుడు తప్పకుండా 2015-16 సంవత్సరంలో actual expenditure ఎంత ఉందో ఆ కాలంలో పొందుపరుస్తాం. ఆ సంవత్సరంలో budget estimates, revised estimates, budget projections గానీ ఈ నాలుగు columnsలో వివరాలను పొందుపరిచే ఆస్కారం ఉంది. ఈ ప్రొజెక్షన్స్ పూర్తిగా నిర్ధారణకి వచ్చిన తర్వాత మాత్రమే, రాష్ట్ర ఆదాయం, ఖర్చు బేరీజు వేసుకున్న తర్వాతే ప్రకటించాం. ఒకటే ఒకటి ఎమౌంట్ - నాన్ ట్యాక్స్ రెవెన్యూలో మాత్రం రూ.13500కోట్లు మేము పెట్టుకున్నాం. ల్యాండ్ రెగ్యులరైజేషన్ కావచ్చు, భూముల అమ్మకం కావచ్చు, అందలో రూ.13వేల కోట్లు ఎక్కువగా పెట్టుకున్నాం. అవెందుకు పోయిన సంవత్సరం రాలేదో మొన్న చెప్పాం. తెలంగాణ జిల్లాల నుంచి ఉపాధి లేక పొట్ట చేత పట్టుకుని 50ఏళ్లుగా హైదరాబాదుకి వచ్చి ఏ గుట్టలలోనైతే ఉంటున్నారో, ఏ గుడిసెల్లోనైతే ఉంటున్నారు వాళ్ల స్థలాను రెగ్యులరైజ్ చేయాలని సంకల్పించాం. ఇప్పటికే 3.36లక్షల దరఖాస్తులు వచ్చాయి, దీంట్లో 2.5లక్షల దరఖాస్తులకి క్లియరెన్స్ ఇచ్చే ఆస్కారం ఉంది. ప్రభుత్వ భూములలో ఉంటున్న వారికి ఇచ్చే ఆస్కారం ఉంటుంది. ఇదమిద్దంగా లెక్క కట్టాం, నిజానికి ఆ రెండు లక్షల మందికి పట్టాలు ఇస్తే రూ.25వేల కోట్ల నుంచి రూ.30వేల కోట్ల వరకు ఆ ప్రజలకి లాభం జరిగే ఆస్కారం ఉంది. బడ్జెట్ కేటాయింపులు చేయడం వల్లే వారికి లాభం జరుగుతుందనే కాన్సెప్ట్ గాకుండా బడ్జెటులో పెట్టకుండా కూడా ఏవిధంగా ప్రజలకు లాభం చేకూర్చే ఆస్కారం ఉందో దాన్ని ఎవ్వరూ లెక్కించలేరు, ఎవ్వరూ కూడా ఊహించలేరు.

యస్సీ, యస్టీ సబ్‌ప్లాన్ గురించి అడిగారు. వారికి ప్రయోజనాలను పాస్ ఆన్ చేయడం లేదని అంటున్నారు. కడు పేదరికంలో ఉన్న యస్సీ, యస్టీ బడుగు బలహీన వర్గాలకు రూ.30వేల కోట్లను ఏ ప్రభుత్వం అందిస్తోందో ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. 57ఏళ్ల సమైక్య రాష్ట్రంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత గొప్ప నిర్ణయం ప్రకటించలేదు. ఆ ఘనత ఈ తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందని మనవి చేస్తున్నాను. నేను ఈరోజు రాజకీయాలకు పోనుగానీ, పేద ప్రజల గుడిసెలు కూల్చేసి ఆ స్థలాన్ని ఉన్న వాళ్లకి ఇచ్చిన సందర్భాలున్నాయి. పేదల గుడిసెలు కూల్చేసి అనేక రకాల కమిటీ హాళ్లు కట్టిన సందర్భాలున్నాయి. ల్యాండ్ రెగ్యులరైజేషన్ చేసే ముందు, ల్యాండు అమ్ముకునే ముందు ఈ పేదలకు పట్టాలు సాధ్యం చేయాలనే గొప్ప సంకల్పంతో వారికి ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా, ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత 2.5లక్షల మందికి పట్టాలు కూడా ఇవ్వబోతున్నామని మనవి చేస్తున్నాను. ఇప్పటికే వెయ్యి కోట్ల ఆదాయం వచ్చింది కాబట్టి మిగతాది కూడా వస్తుందని ఆశిస్తున్నాం. రాకపోయినా చేయగలిగిందేమీ లేదు. పని జరుగుతోందనే విశ్వాసాన్ని తెలంగాణ ప్రజలకి కల్పించాలే తప్ప వాళ్ల జావగారే పద్ధతిలో మాట్లాడుతూ, ఏదో జరుగుతోందనే ఆందోళన కలిగించే పద్ధతిని రాజకీయ పార్టీలు మానుకోవాలి. ఈ సభ ద్వారా ఒక మంచి మెస్సేజ్ పోవాలనే భావనతో రూ.1.15లక్షల కోట్ల బడ్జెటుని ప్రవేశపెట్టాం . కాబట్టి తప్పకుండా అర్థం చేసుకుని, ఈ బడ్జెట్‌ని మీరందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను, జై తెలంగాణ !

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః సార్, బేసిక్‌గా నాలుగైదు పాయింట్స్ ఉన్నాయి. EAST - Evaluation Authority for State of Telangana ఆలోచన ఉన్నదా? ఎందుకంటే గత ప్రభుత్వాలను కాగ్ అక్షింతలు వేసింది, మానీటరింగ్ మెకానిజం ఉండాలని చెప్పింది. అది అఫీషియల్‌గా ఎప్పుడు చేస్తున్నారు?

రైతుల ఆత్మహత్యలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. వ్యవసాయ రంగం గురించి గొప్పగా చెప్పారు. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ గురించి ఇందులో మెన్షన్ చేయలేదు. ప్రభుత్వం జోక్యం చేసుకుని బ్యాలెన్స్ చేయవలసిన అవసరం ఉంది. 25శాతం లేవీలో బియ్యం సేకరించే పద్ధతికి కేంద్ర ప్రభుత్వం మంగళం చెప్పింది. ముఖ్యమంత్రిగారు దీనిపై లెటర్ కూడా రాశారు. విపరీతంగా దళారులు ప్రవేశించే అవకాశం ఉంది. వ్యవసాయ రంగంలో గిట్టుబాటు ధరలు లేని పరిస్థితులున్నాయి, దానికి అవసరమైన మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ గురించి చెప్పవలసిన అవసరం ఉంది. విద్యుత్‌కి సంబంధించి ఇటీవల ఎలక్ట్రిసిటీ యాక్టు, 2003కి అమెండ్‌మెంటు చేసి కేంద్ర ప్రభుత్వం అనేక సూచనలు చేసింది. Renewable Energy Generation పది శాతం ఉండాలని చెప్పారు. మీరు 6800మెగావాట్ల టార్గెట్ పెట్టుకుంటే, అందులో పది శాతం అంటే దాదాపు 800, 900 మెగావాట్లు జనరేట్ చేయడానికి

మీదగ్గర నిధులు ఎక్కడి నుంచి వస్తాయి? నూతన సవరణల ప్రకారం ఏవిధంగా Renewable Energy Generation చేస్తారు?

భద్రాచలానికి ఒక రూపాయి కూడా బడ్జెటులో పెట్టలేదు. యాదగిరిగుట్టకి రూ.100కోట్లు పెట్టారు. గత బడ్జెటులో హామీ ఇచ్చారు కానీ రూపాయి కూడా రాలేదు. పుష్కరాలు వస్తున్నాయి. దేవుడి కళ్యాణం జరగబోతోంది, ముఖ్యమంత్రి కెసిఆర్‌గారు తలంబ్రాలు తీసుకొని వస్తున్న సందర్భంగా ఇక్కడ సభలో నిధుల గురించి గౌరవ మంత్రిగారు ప్రకటన చేయాలని కోరుతున్నాను. యుటిలైజేషన్ సర్టిఫికేట్లు ఇవ్వలేకపోయినందున కేంద్ర ప్రభుత్వ నిధులు మురిగిపోతున్నాయి, దాదాపు రూ.11960 కోట్లు వాడుకోలేకపోయారని వాళ్లు బ్లేమ్ చేస్తున్నారు. రూ.555కోట్లు మున్సిపాలిటీలలో మురిగిపోయే పరిస్థితి ఉంది. జిహెచ్‌యంసి, 68మున్సిపాలిటీలకు వచ్చే నిధులలో రూ.894.75కోట్లు మురిగిపోయే పరిస్థితి ఉంది. 13వ ఆర్థిక సంఘం కాల పరిమితి ముగింపుకి వస్తోంది. ఈ నిధులను రాబట్టుకోవడానికి మీదగ్గర ఉన్న మెకానిజం ఏమిటి? వచ్చే నిధులను రాబట్టుకోండి. రూ.555కోట్లు వచ్చే ఆస్కారం ఉంది. విద్యుత్ ఛార్జీలు పెంచడానికి సమాయత్తం అవుతున్నట్లుగా ఉన్నారు. పన్ను పోటున్న తెలంగాణాని చూడదలుచుకోలేదు. పన్నులు లేని తెలంగాణాని చూడాలి. ఆల్‌రెడీ రూ.65వేల కోట్ల అప్పులు తెచ్చారు, డెవలప్‌మెంటుకోసం అప్పులు చేయాలి, బ్యాలెన్స్ చేసుకోవాలి. కానీ పన్నులు వేసే కార్యక్రమం లేకుండా చేయవలసిన అవసరం ఉంది.

తాగునీటికి సంబంధించిన కంటిన్‌జెన్సీ ప్లాన్‌ని జనవరిలోనే ఎనౌన్స్ చేస్తే బాగుంటుంది. మా ఖమ్మం ప్రాంతానికి నామమాత్రంగా రూ.23కోట్లు ఇచ్చారు. To meet the acute drinking water problem, మీరు ఇచ్చిన రూ.263కోట్లు సరిపోవు, పెంచాల్సిన అవసరం ఉంది. బిసి సబ్‌ప్లాన్ గురించి ఆలోచన ఉందా? నోడల్ ఏజన్సీగా స్పెషల్ ఫైనాన్స్ సెక్రటరీని వేయవలసిన అవసరం ఉంది. గతంలో యస్సీలకి 55.5శాతం, యస్టీలకు 11.34శాతం చేశారు. క్యారీ ఫార్‌వర్డ్ చేస్తూ నోడల్ ఏజన్సీగా స్పెషల్ ఫైనాన్స్ సెక్రటరీని వేయాలి. హాస్పిటల్స్‌కి కూడా నిధులు పెంచవలసిన అవసరం ఉంది. సమయం తక్కువ ఉంది, చెప్పాల్సిన అంశాలు అనేకం ఉన్నాయి.

1.07లక్షల ఉద్యోగాల ఖాళీలున్నాయి. ఈరోజు నిరుద్యోగులు ఉస్మానియా యూనివర్శిటీ నుంచి వస్తున్నారు. పరుగెత్తించి పాలు తాగించేకంటే నిలబెట్టి నీళ్లు తాగించండి. తెలంగాణ రాష్ట్రసాధనలో ఉద్యోగుల కంట్రిబ్యూషన్ కూడా ఉంది. ఫిట్‌మెంటు ఇచ్చారు సంతోషం, కానీ అరియర్స్‌కి సంబంధించి మీరు బాండ్స్ ఇస్తామంటున్నారు, దాంతో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలలో ఆందోళన నెలకొంది. అరియర్స్‌ను ముందు చెప్పినట్లుగా వారి వారి జిపియఫ్ అకౌంటులో క్రెడిట్ చేయవలసిన అవసరం ఉంది. భద్రాచలానికి నిధులను ప్రకటించండని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

2.00 మ. డా. కె. నాగేశ్వర్ (పట్టభద్రుల నియోజకవర్గం – మహబూబ్ నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్): ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. సమాన పనికి సమాన వేతనం ఉండకపోవడం సిగ్గుచేటని మీ(ఆర్థిక మంత్రి) ఉపన్యాసంలోనే అన్నారు. అందువల్ల వారికి కూడా పిఆర్‌సి అమలు చేస్తున్నారా, లేదా. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ మరియు ప్రభుత్వరంగ ఉద్యోగులకు పిఆర్‌సి అమలుచేస్తున్నారా అని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఎందుకంటే, టిఆర్‌ఎస్ శాసనసభా పక్ష నాయకుడిగా, విపక్షనేతగా శ్రీ ఈటల రాజేందర్ గారు చెప్పినటువంటి హామీ ఆర్థిక మంత్రిగా అమలవుతుందా. మీ ట్యాగ్‌లైన్‌లో నీటితోపాటు నియమాకాలు కూడా ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు లక్ష ఉద్యోగాలు రెండు సంవత్సరాల్లో ప్రకటిస్తామని అన్నారు. దీనిపై ఒక సమగ్ర విధానం చెప్పండి. క్రితంసారి బడ్జెట్‌లో స్కిల్ మిషన్ గురించి మంత్రి వర్యులు శ్రీ కె.తారక రామారావు గారు చాలా గొప్పగా చెప్పారు. దీనిపైనా కూడా ప్రభుత్వం స్పందించాలి.

చివరిగా గత బడ్జెట్‌పైన గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడినప్పుడు నేను అడగడం జరిగింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం మనందరికీ పుట్టినిల్లు. దానికి 2018లో సెంటినరీ సెలబ్రేషన్స్ ఉన్నాయని చెబితే గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా ఘనంగా చేద్దాం, మీరు చూడండని చెప్పారు. ఇంకా మూడు సంవత్సరాలు మాత్రమే ఉంది. దీనిని ఒక అవకాశంగా తీసుకొని ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని ఒక ప్రపంచ స్థాయి ప్రమాణాలు కల విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దే ఒక ప్రణాళికను ప్రకటించమని కోరుతున్నాను.

శ్రీ పొట్ల నాగేశ్వర రావు : అధ్యక్షా, బంగారు తెలంగాణ అనేటువంటి దానిని ప్రభుత్వం వారి పేటెంట్‌గా తీసుకున్నారు. అసలు బంగారు తెలంగాణ అనే దానికి భాష్యం ఏమైనా ఇస్తారా, ఆ విజన్ డాక్యుమెంట్ ఏమైనా మీదగ్గర ఉందా. ఇలా చేస్తేనే బంగారు తెలంగాణ అనేటటువంటి విజన్ డాక్యుమెంట్ ఏమైనా మీరు ఈ సభకు ఈ

సంవత్సరంలో గాని, ఎప్పుడైనా గాని ఇస్తారా, ఇంతవరకే చేసి ఇదే బంగారు తెలంగాణ అంటే రేపు ప్రజలు ఒప్పుకోవాలి.

శ్రీ ఈటల రాజేందర్ః అధ్యక్షా, బంగారు తెలంగాణ మీద ఒక గంట ఉపన్యాసం ఇస్తాను. మీకు వినే ఓపిక ఉందా. మీరు సమయం కుదించుకో అంటున్నారు. స్పెసిఫిక్‌గా ఇప్పుడు ఈ బడ్జెట్‌లో సమస్యలేమైనా ఉండి, వాటి పరిష్కారం కావాలంటే సూచనలివ్వండి, దానికి జవాబు చెబుతా. గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి భద్రాచలానికి నిధులిస్తారా అని అడిగారు. అలా అడగాలి గాని, పాలసీ విషయాల మీద ఒక డాక్యుమెంట్ అంటే, ఎట్లయితది. ఇప్పుడు ఉన్న పరిస్థితిలో అడగండి.

శ్రీ పోట్ల నాగేశ్వర రావుః మీ ఇష్టం సార్, మీ విజ్ఞతకు వదిలేస్తున్నాను. ప్రక్క రాష్ట్రంలో రైతు ఆత్మహత్య చేసుకుంటే లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ ఐదు లక్షల రూపాయలు ప్రకటించారు. గౌరవ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు నలుగురు రైతుల ఆత్మహత్యలు మీ దృష్టికి తీసుకువచ్చారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతులకి పరిహారాన్ని ఏమైనా ఇవ్వదలచుకున్నారా చెప్పండి.

అలాగే గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ సంవత్సరం డిఎస్‌సి లేదని చెప్పారు. రేషనలైజేషన్ చేయాల్సిన అవసరం ఉంది, దాని తరువాతే డిఎస్‌సి ప్రకటిస్తామని అన్నారు. దానిపై నిరుద్యోగులకి కొంచెం వివరణ ఇవ్వాలని కోరుతున్నాను. విద్యుత్ ఉత్పత్తిలో కొంచెం హెచ్చుతగ్గులు వచ్చే ప్రమాదం ఉంది. మీరు డిమాండ్ అండ్ సప్లై అనే తియరీని అమలు చేయకుండా రేపు ఈ ప్రభుత్వం 23వేల మెగావాట్లు విజయవంతంగా సాధించాలంటే, ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళికలు అవసరముంది. ఆ ప్రణాళికలు ఎలా ఉన్నాయనేది తెలపాలని కోరుతున్నాను.

అలాగే వ్యవసాయం (-)10శాతం గ్రోత్ రేటుకి పడిపోయింది. గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు వ్యవసాయం మీద 55శాతం ఆధారపడి ఉన్నారు. అంటే దాదాపు రెండు కోట్లమంది వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. వాళ్లు సాధించినటువంటిది జిఎస్‌డిపిలో ముప్పైవేల కోట్లు. ముప్పైవేల కోట్లు సాధిస్తే, వాళ్ల per capita పదిహేను వేలు వచ్చింది. ఈరోజు లక్ష రూపాయలు per capita ఉన్న తెలంగాణ రాష్ట్రంలో, రూరల్ వర్కింగ్ ఫోర్స్ 15వేలు ఉంటే అది చాలా imbalance ఉందని ఆర్థిక మంత్రి గారికి గుర్తు చేయదలచుకున్నాను.

అలాగే ఎస్సీ సబ్ ప్లాన్‌కి రూ.8,800కోట్లు కేటాయించారు. ఇందులో divisible quantum ఎంత? Non-divisible quantum ఎంత? రూ.8,800కోట్లలో, రూ.7,830కోట్లు non divisible portion లోకి వెళ్లిపోయింది. ఎస్సీ సబ్ ప్లాన్‌లో కేవలం రూ.970కోట్ల నిధులు మిగిలాయి. ఎన్ని భూములు కొంటారు. ఈవేళ భూమి లేనటువంటి ఎస్సీ కుటుంబాలు రెండు, మూడు లక్షలున్నాయి. వారికి దాదాపుగా పది లక్షల ఎకరాలు కావాలి. ఈరకంగా మీరు వారికి భూములు కొనడానికి రూ.970కోట్లు ఖర్చుపెడితే మూడెకరాల చొప్పున కుటుంబానికి నలభై సంవత్సరాలకి గాని మీరివ్వగలరు. దీనిమీద గౌరవ మంత్రి గారు వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

**సన్నబియ్యం ః** అది పెద్ద స్లోగన్ అయిపోయింది. కానీ, సన్నబియ్యం పండించడానికి పురుగుల మందులు ఎక్కువ వాడాలనేటువంటిది ఆర్థిక మంత్రి గారికి తెలుసో, తెలియదో నాకు తెలియదు. మన డైరీ డెవలప్‌మెంట్ దగ్గరున్నటువంటి పాల పౌడర్‌ని ఈ కార్పోరేషన్ మార్కెటింగ్ చేయలేకపోతోంది. ఎందుకు మార్కెటింగ్ చేయలేకపోతున్నారని అడిగితే, పురుగు మందుల అవశేషాలు గేదెల పాలల్లో నుండి మన పొడిలోకి కూడా దిగినాయి. కాబట్టి యురోపియన్ దేశాలు మన పాల పొడిని కొనమని చెప్పేశాయి. మీ సన్నబియ్యంలో కూడా పురుగుమందుల అవశేషాలున్నాయి. మీరు సన్నబియ్యం ఇస్తే పిల్లలు రుచికంగా తింటారు మంచిదే. ఇంకా వ్యవసాయంలో ఆర్ అండ్ డి అభివృద్ధి చేయండి. మీరిచ్చే సన్న బియ్యం కంటే ఇంకా సన్నబియ్యం వస్తాయి. మనం గతంలో ముతక బియ్యం కూడా తిన్నాము. ఈ పురుగు మందుల అవశేషాలు ఎక్కువగా ఉన్నటువంటి సన్నబియ్యం ఇచ్చినందువల్ల వచ్చేటువంటి ప్రమాదాన్ని కూడా కొంత గుర్తించమని కోరుతున్నాను. నేను సన్నబియ్యం ఇవ్వద్దని అనట్లేదు. ఈ ప్రమాదాన్ని గుర్తించే బాధ్యత కూడా ప్రభుత్వానిదని తెలియజేస్తున్నాను.

ఏసిడిపి నిధులున్నాయి. త్వరలో బయటకు వెళ్లే వాళ్లం ఏడుగురు సభ్యులమున్నాము. మీరు రూ.75లక్షలిచ్చారు. మార్చి 31అయిపోతుంది, మిగిలిన రూ.75లక్షలు మా ప్రజలకి ఎప్పుడివ్వాలి. మా ప్రజలు కూడా ఎదురుచూస్తారు కదా. అట్లాగే మీరందరూ సమానమే, చాలామట్టుకు గతం అంతా తప్పే జరిగింది అని చెప్పినప్పుడు మేము వింటున్నాము. ఈ తెలంగాణ ప్రజాప్రతినిధుల పట్ల మాకు ఏమాత్రం వివక్ష లేదు అనడానికి మా కోటిన్నర మమ్మల్ని ఇచ్చుకోనివ్వండి.

రోడ్లు, భవనాల శాఖలో నిధుల గురించి ఆలోచించకుండా, రోడ్లు వేశామని చెబుతున్నారు. ఖమ్మం నుండి సూర్యాపేట వస్తుంటే

మధ్యలో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల రోడ్లు ఉన్నాయి. అదేయకుండా ఇటు ఖమ్మం నుండి, అటు సూర్యాపేట నుండి రోడ్లు వేస్తే కుదురుద్దా సార్. అది యూనిఫాంగా ఫాలో అవ్వాల్సిందే. It is your bounded duty. అన్నింటిలో కూడా transparency తీసుకురండి. ప్రజాస్వామ్యాన్ని బ్రతకనివ్వండి, multi party systemని గౌరవించండి, మిగతా పార్టీలు బ్రతక గలిగేటువంటి వాతావరణాన్ని ఈ రాష్ట్రంలో సృష్టించమని కోరుకుంటున్నాము.

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, ముఖ్యంగా మన రాష్ట్రానికి ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు వస్తే గాని మనకు గత్యంతరం లేదని టిఆర్ఎస్ పార్టీతో సహా అన్ని పార్టీల వారు మాట్లాడడం జరిగింది. నేను నా ప్రసంగంలో కూడా మాట్లాడడం జరిగింది. ప్రభుత్వం తరపున రిప్లై వస్తుందని మేము ఆశించాము. కానీ, ఆ అంశాన్ని ఎక్కడా తీసుకున్నట్లు వారి రిప్లైలో కనబడలేదు. అసలు ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును మూసివేసే ఆలోచన ప్రభుత్వానికేమైనా ఉన్నదా? ఎందుకంటే, రిప్లైలో ఆర్థిక మంత్రి గారు మాట్లాడలేదు. బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వలేదు. అలాగే గౌరవ ముఖ్యమంత్రి గారు శాసనసభలో మాట్లాడిన విషయాలు గమనిస్తే, వారన్నది ఏమంటే, దీనికి advance mobilizations ఇచ్చేశారు, ఇది అసలు కరెక్ట్ లేదు, ఏవిధంగా చూశారో దీనిని, అసలు లిఫ్టులు కరెక్ట్ లేవని అర్థం వచ్చేట్లుగా మాట్లాడినట్లుగా నాకు అర్థం అయింది. అందుకని నేను అడుగుతున్నాను. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును ఎత్తివేసే ఆలోచన మీకేమైనా ఉందా? లేదంటే జాతీయ హోదా కల్పిస్తేనే చేసేటువంటి ఆలోచన ఉన్నదా? దాని నిర్మాణానికి దాదాపుగా రూ.45వేలు ఖర్చవుతుందని అంచనా వేశారు. మీరు ప్రతిసారీ రూ.1500కోట్లు, 1500కోట్లు పెట్టుకుంటూ పోతే అది 20 సంవత్సరాలకు గాని 50 సంవత్సరాలకి గాని పూర్తి కాదు.

సమైక్యాంధ్రాలో తెలంగాణాకు అన్యాయం జరిగింది కడప జిల్లాలోని విశ్వవిద్యాలయానికి రూ.100కోట్లు కేటాయించుకున్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయాలనికి రూ.25కోట్లు మాత్రమే కేటాయించారు. దీనికి కూడా రూ.100కోట్లు కేటాయించాలని అనేక సందర్భాల్లో అందరం కూడా మాట్లాడడం జరిగింది. ప్రత్యేకంగా టిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఎక్కువగా మాట్లాడడం జరిగింది. గత బడ్జెట్ సమావేశాల్లో కూడా నేను ఈ ప్రస్తావనను తీసుకురావడం జరిగింది. ఇప్పుడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఏమైనా సవరణ చేసేటువంటి అవకాశం ఉంటే తెలంగాణ విశ్వవిద్యాలయానికి రూ.100కోట్లు కేటాయించాలని కోరుతున్నాను.

తెలంగాణాలో నాలుగు షుగర్ ఫ్యాక్టరీలున్నాయి. గత ప్రభుత్వంలో షుగర్ ఫ్యాక్టరీలన్నీ మూతపడిపోయాయని, తెలంగాణ ప్రభుత్వం వస్తే ఖచ్చితంగా వాటిని స్వాధీనపరచుకుంటామని గౌరవ ముఖ్యమంత్రి గారు దాదాపు వంద సమావేశాల్లో మాట్లాడడం జరిగింది. వాటిని స్వాధీనపరచుకొని సంబంధిత ఫ్యాక్టరీ వారికి డబ్బులివ్వాలని అనుకుంటున్నారా, ఏమిటనేది వివరణ ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తెలంగాణాలోని ఉద్యోగస్తులు పూర్తిస్థాయిలో ఉద్యమంలో పాల్గొనడం జరిగింది. తెలంగాణ రావడంలో వారు కూడా ముఖ్యపాత్ర పోషించారు కాబట్టి వారికి 43శాతం ఫిట్‌మెంట్ ఇవ్వడం జరిగిందన్నారు. కానీ, ఉద్యమం చేయని వారికి ఆ ప్రభుత్వం కూడా 43శాతం ఫిట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం పెంచింది కాబట్టి, ఆ ప్రభుత్వం పెంచిందని ప్రభుత్వం చెబుతుంది. ఆ ప్రభుత్వం మిమ్మల్ని ఆదర్శంగా తీసుకుందని నేను ఏకీభవిస్తున్నాను. అయితే, ఆ ప్రభుత్వం వారు ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60సంవత్సరాలు పెంచడం జరిగింది. మరి మీ ప్రభుత్వం దానిని ఎందుకు ఆదర్శంగా తీసుకోవడం లేదు. తెలంగాణ ఉద్యోగస్తులు ఉద్యమం పోటీపడి చేసినప్పటికీ అక్కడి రాష్ట్రం వారు 58 నుండి 60 సంవత్సరాలు చేస్తే ఈ ప్రభుత్వం దానిని 60 సంవత్సరాలుగా ఎందుకు చేయడం లేదు. అందుకని మన రాష్ట్రంలో కూడా ఉద్యోగస్తుల పదవీ విరమణ వయస్సు 60 సంవత్సరాలు చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : బడ్జెట్‌కి సంబంధించిన క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, ఉద్యోగస్తుల పిఆర్‌సి బకాయిలు వారి జిపిఎఫ్ ఖాతాలో జమ చేస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు ఇదివరకే ప్రకటించడం జరిగింది. నిజంగానే జిపిఎఫ్ ఖాతాలో జమచేస్తారని అనుకున్నాము. కానీ, ఈరోజు బకాయిలకు బాండ్స్ విడుదల చేస్తున్నామని అంటున్నారు. కానీ, ఉద్యోగస్తులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఎందుకంటే, మా ప్రభుత్వంతో మేము ఎలా చెప్పుకోవాలని కొందరు గౌరవ సభ్యులు అనుకుంటున్నారు. కనీసం మీరైనా చెప్పండి, ఇది కరెక్ట్ కాదు, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని మాకు చెబితే మేము చెప్పడం జరుగుతుంది. దయచేసి పిఆర్‌సి బకాయిలు బాండ్ల రూపంలో కాకుండా ఉదోగస్తుల జీపిఎఫ్ ఖాతాలో జమచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ యం.రంగారెడ్డి (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, మన రాష్ట్రంలో దాదాపు 65లక్షల మంది రైతు కూలీలున్నారు. వారి గురించి ఈ బడ్జెట్‌లో ఎక్కడా కూడా మెన్షన్ చేయలేదు. కోటీ ఇరవై లక్షల

మంది unorganized sectors లో కూలీలుగా పని చేస్తున్నారు. వారి గురించి కూడా ఎక్కడా ప్రస్తావించలేదు.

ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు నుండి దాదాపుగా 40 నుండి 50టిఎమ్‌సిల నీరు మంచినీటికి మరియు పరిశ్రమలకు అవసరం పడుతుంది. ఆ నీరొస్తేనే మనకు పరిశ్రమలు వస్తాయి. ఆ ప్రాజెక్టును ఒక వీధి పంచాయతీ క్రింద చేశారు. రెండు రాష్ట్రాల ఛీఫ్ ఇంజనీర్లు, గౌరవ ముఖ్యమంత్రులు కేంద్ర కార్యదర్శి, కేంద్ర మంత్రివర్యులు కలిసి అగ్రిమెంట్ చేశారు. కానీ మొన్న ఏమైందంటే అక్కడి ముంపు గ్రామాల వారు ఒప్పుకుంటలేరు, దాని డిజైన్ మార్చాలని అంటున్నారు. దానిలో చాలా లొసుగులున్నాయి. మనకు గనుక ఆ ప్రాజెక్టు రాకపోతే ఇంకా ఇంత పెద్ద పోరాటం చేసి కూడా వృథా అవుతుంది.

దళితుల గురించి మనం ఎంతైతే ఊదరగొట్టి చెప్పామో, ఇది రొటీన్లో జరిగేదనని అంటున్నారు. కానీ, ఇది రొటీన్లో జరిగేది కాదు. మొత్తం సమాజంలో వారు మార్పు చెందాలని చైనా లాగా వర్క్‌ఫోర్స్ ఉపయోగపడాలని, వారి ఆర్థిక వనరులు మెరుగుపడాలని కోరుకుంటున్నాను.

రెండు బెడ్‌రూములు ఇస్తానన్న దానిని కూడా సరిగా అడ్రస్ చేయలేదు. నిరుద్యోగులను అడ్రస్ చేయలేదు. ఇప్పుడైనా బాగా చేస్తారని కోరుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః అధ్యక్షా, ఉపాధి గురించి గల్ఫ్ దేశాలకు వెళ్లినటువంటి తెలంగాణ బిడ్డలు లక్షల సంఖ్యలో ఉన్నారు. వారికి కొన్ని చోట్ల మంచి కంపెనీలు దొరికాయి, కొన్నిచోట్ల మంచి కంపెనీలు దొరకకవారు కొంత ఇబ్బందులో ఉన్నారు. సమైక్యాంధ్రాలో ఉన్నప్పుడు వారికి అన్యాయం జరిగిందన్నారు. ఇప్పుడు మనకు తెలంగాణ రాష్ట్రం వచ్చింది. అక్కడ వారికి ఏదైనా ఇబ్బంది ఉంటే, ఎవరైనా చనిపోతే వారిని తీసుకురావడం గాని, ఎవరైనా నష్టపోతే వారికి నష్టపరిహారం గాని, ఆ బిడ్డలకు ఇక్కడ ఉపాధి కల్పించడం గాని, ఏదైనా చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. కొంతమంది ఏజెంట్లు మోసాలు చేస్తున్నారు. ఈ విషయాలు గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ముఖ్యంగా నిజామాబాద్ మరియు కరీంనగర్ జిల్లావాళ్లే ఎక్కువగా ఉన్నారు. దీనిమీద మీ పాలసీ డెసిషన్ ఏముందో తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

SRI SYED ALTAF HYDER RAZVI: Sir, regarding implementation of housing scheme i.e. Two-bedded room, only 3,316 units have been proposed while considerable number of applications are pending with the Government. As you know it very well, the housing has become a big problem for the poor people living particularly in the slum areas in urban areas. Therefore, considering the seriousness of the issue and the huge number of applications that are pending with the government, I request the Hon'ble Minister for Finance to increase the number of units of houses so that all those pending applications can be considered and provided the required houses to the indigent persons. Moreover, there is a housing scheme called JAY being implemented by the Government of India under which a sum of Rs.49,000/- is being given as subsidy while the state is implementing its own housing scheme. If both the schemes are clubbed together, the subsidy component can be enhanced and thereby a large number of needy persons can be covered in the housing scheme.

2.20 మ.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావుః మన రాష్ట్రంలో రెవెన్యూ ఎక్కువ మొత్తంలో హైదరాబాద్ నుండే వస్తుంది. హైదరాబాద్‌లో సెట్‌విన్ అని ఒక పాత సంస్థ ఉంది. దానిలో ఎస్సీలు, మైనారిటీల పిల్లలు, ఇంకా ఇతరత్రా బీదపిల్లలు కంప్యూటర్, టెయిలరింగ్ లాంటి వొకేషనల్ శిక్షణ తీసుకుంటారు. గత బడ్జెట్‌లో దానికి దాదాపు రెండు కోట్లు కేటాయించినట్లు ఉంది. కానీ, ఈసారి బడ్జెట్‌లో దాని ప్రస్తావన లేదు. మరి దానిని ఏమైనా మూసేస్తున్నారా ఏమిటి అనేది ప్రభుత్వం సమాధానమివ్వాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ః అధ్యక్షా, అందరి సభ్యుల్లో కొన్ని కామన్ మరియు కొన్ని ప్రత్యేకమైన విషయాలు కూడా ఉన్నాయి. సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు మార్కెట్ ఇంటర్‌వెన్షన్‌కి పోయినసారి రూ.400కోట్లు పెట్టారు, కానీ ఈసారి రూ.75కోట్లు మాత్రమే పెట్టారని అడిగారు. రూ.75కోట్లు కాదు, రూ.100కోట్లు కేటాయించడం జరిగింది. మాకు అనుభవంలో ఏమంటే, మార్క్‌ఫెడ్ నుండి కొంత ఫైనాన్స్ వస్తుంది. అవసరమని అనిపిస్తే ఇంకా పెంచుకుంటాము. నిధుల కొరత అనేది ఉండదు. ఈ సంవత్సరం దాదాపు మూడున్నర లక్షల మొక్కజొన్నలు సేకరించడం జరిగింది. బియ్యం విషయంలో కూడా కేంద్రం 75శాతం లెవీని ఎత్తివేసింది. మిగతా 25శాతాన్ని కూడా ఎత్తివేయద్దని మొన్నకూడా గౌరవ ముఖ్యమంత్రి గారు కేంద్రానికి లేఖ వ్రాయడం జరిగింది. కానీ, వారు ఎందుకో మొత్తం ఎత్తివేసే మూడులో ఉన్నట్లుంది. ఒకవేళ మొత్తం ఎత్తేసినా కూడా ఐకెపి సెంటర్ల ద్వారా నూటికి నూరు శాతం ప్యాడీ కొనుగోలు చేసుకొని ప్రతి సంవత్సరానికి 22లక్షల టన్నుల బియ్యాన్ని రైస్ మిల్లర్ల ద్వారా తీసుకుంటున్నాము. అందులో అనుమానం అవసరం లేదు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం వారు కొత్తగా ఒక పాలసీని అమెండ్‌మెంట్ చేయడం జరిగింది. అదేమంటే, కొత్త ప్లాంటులో కోల్ బేస్‌తో గాని, లిగ్నైట్ బేస్‌తో గాని ఏదైనా ప్రొడ్యూస్ చేసినప్పుడు 10శాతం బ్యాలన్సింగ్ కొరకు రెనెవెబుల్ ఎనర్జీ జనరేషన్ ఉండాలి. ఇది తప్పనిసరి. అంటే దాదాపు 800మెగా వాట్ల నుండి 900మెగా వాట్ల ప్లాను కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రాలు అందజేయాలి. దానికి నిధులు ఎక్కడినుండి కేటాయిస్తున్నారో తెలపాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ ః అధ్యక్షా, దానిమీద సమాచారమైతే ఇప్పటికిప్పుడు లేదు గాని ఐదువందల మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు ఇప్పటికే అగ్రిమెంట్ అవుతుంది. ఇంకొక రెండువేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కోసం ఇదివరకే నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాము. నాకు తెలిసి కేంద్రం వారు ఆశించిన దానికంటే తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువనే ఉంటుందని అనుకుంటున్నాను. ఇంకేమైన సమాచారం ఉంటే సేకరించుకొని తరువాత తెలియజేస్తాను. ఇప్పుడే మా అధికారులు పంపించిన సమాచారం మేరకు మన రాష్ట్రంలోని డిస్కమ్‌లు, కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెనెవెబుల్ విద్యుత్ కొనుగోలు కొరకై కట్టుబడే ఉన్నాయి. దానికి దాదాపు రూ.30కోట్లు కేటాయించడం జరిగిందని చెబుతున్నారు.

గౌరవ ముఖ్యమంత్రి గారు అధికారికంగా శ్రీరామునికి తలంబ్రాల సమర్పణ కోసం భద్రాచలానికి వస్తున్నారు. అక్కడ ముఖ్యమంత్రి గారితో భద్రాద్రి రామునికి ఎంత అవసరముందో అంత అనౌన్స్ చేయించుకో. ఇంకా కొందరు సభ్యులు పన్నులు వేసే కార్యక్రమం ఉందా అని అడిగారు, ఇప్పటివరకు అయితే అలాంటి కార్యక్రమం ఏమీ లేదు. మా తెలంగాణ ప్రజల్ని ఇబ్బంది పెట్టే ఆలోచనలో లేము. ఉన్నంతలో పన్నులు కట్టకుండా ఎగ్గొట్టే వారు ఎవరైతే ఉన్నారో అలాంటి వారి దగ్గర నుండి పన్నులు వసూలు చేసేందుకు వారిని ఎడ్యుకేట్ చేస్తాము. అలాగే ఎక్కడా కూడా మంచినీళ్లకు నిధులు లేకుండా ఇబ్బంది అవుతుందనే పరిస్థితులు రానివ్వము.

ఉద్యోగుల విషయానికి వస్తే, రాష్ట్రం విడిపోయిన తరువాత కమల్‌నాథన్ కమిటీ కేవలం నామ మాత్రంగా కొంత పర్సంటేజీ ప్రకారం ఉద్యోగుల విభజన చేశారు తప్ప, పూర్తిగా ఉద్యోగుల విభజన జరగలేదు. అది పూర్తిగా అయిపోతే, కాంట్రాక్టు ఉద్యోగుల సమస్య తీర్చి, కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్స్ ఇచ్చుకునేటువంటి ఆస్కారం ఉంది. సింగరేణి సంస్థ అయినటువంటి పబ్లిక్ సెక్టార్‌ని విస్తరించాలనే భావన ఉంది కాబట్టి, వాటిలో కొంత ఉద్యోగాలు వచ్చేటువంటి ఆస్కారం ఉంది. తెలంగాణ ఉద్యమమే ఉద్యోగాల విషయంలో కూడా నడిచింది. కాబట్టి, తప్పకుండా ఆలస్యం చేసేటువంటి ఆస్కారం ఏమీ లేదు. ఇప్పటికే డా. చక్రపాణి గారి ఆధ్వర్యంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. వారు ఇప్పటికే ఉద్యోగాల విషయంలో పని ప్రారంభించారు. ఇప్పటికే కొంతమంది ఇంజనీర్లు అవసరమై ఆర్‌డబ్ల్యూఎస్ మరియు పంచాయతీరాజ్ క్రింద అలాగే కొంతమందిని పోలీస్ శాఖలో తీసుకోవడం జరిగింది. మిగతావి కూడా చేయాల్సిన అవసరం ఉంది. చేస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఎక్కడా కూడా నిర్లక్ష్యం చేసే పరిస్థితి ఉత్పన్నం కాదు. సభ్యులు డా.నాగేశ్వర్ గారు అడిగినట్లుగా కాంట్రాక్టు ఉద్యోగస్తులను క్రమబద్ధీకరించాలి. ఆద్యులు ఎవరైతే ఉన్నారో వారు ఎవరనేది నేను చెప్పాల్సిన అవసరం లేదు. అది రూపుమాపాలి. అది ప్రభుత్వ కర్తవ్యం కూడాను. త్వరలోనే దానిని కూడా పూర్తి చేస్తాము. అవుట్ సోర్సింగ్ మరియు కాంట్రాక్టు వ్యవస్థకు వ్యత్యాసం ఉంది. కాంట్రాక్టు విషయంలో రోస్టర్ పాయింట్స్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ లాంటివి ఉంటాయి, మెరిట్ ప్రకారంగా తీసుకోబడి ఉంటాయి. అంటే ప్రభుత్వ నిబంధనలకు లోబడి రిక్రూట్‌మెంట్ చేయబడినవి ఏవైతే ఉన్నాయో, అవి చాలా సులభంగా ప్రాసెస్ చేసుకోవచ్చు.

అవుట్‌సోర్సింగ్ విషయంలో ఎక్కడా కూడా అలాంటివి పాటించే ఆస్కారం లేదు. అవుట్‌సోర్సింగ్‌లో ఒక కాంట్రాక్టర్ వస్తాడు. ఆ కాంట్రాక్టరు తన ఇష్టాఇష్టాల మీద, నిబంధనలకు విరుద్ధంగా అన్ని ఉల్లంఘనలు చేసి వారిని ప్రభుత్వంలో చేర్చడం జరిగింది. కాబట్టి, ఎట్లపడితే అట్లా, ఏది పడితే అది చేసుకునేటువంటి ఆస్కారం లేదు. రేపు లీగల్ కాంప్లికేషన్స్ వచ్చేటువంటి ఆస్కారం ఉంటుంది. కాబట్టి, కాంట్రాక్టు ద్వారా వచ్చిన వారికి ఎలా భద్రతా కల్పించాలో, వారికి న్యాయం ఎలా చేయాలో తెలంగాణ ప్రభుత్వం తప్పకుండా ఆలోచన చేస్తుందనే విశ్వాసం ఉంది. రెగ్యులరైజేషన్ చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నాము.

ఉస్మానియా విశ్వవిద్యాలయానికి, తెలంగాణ విశ్వ విద్యాలయానికి కూడా గతంలో కంటే ఇప్పుడు ఎక్కువ నిధులు కేటాయించుకున్నాము. గతంలో యోగి వేమన మరియు తెలంగాణ విశ్వవిద్యాలయం రెండూ ఒకేసారి వచ్చాయి. యోగి వేమన విశ్వ విద్యాలయానికి బ్రహ్మాండంగా రూ. 120 కోట్లు కేటాయించుకున్నారు, మన తెలంగాణ విశ్వవిద్యాలయానికి మట్టికొట్టారు అది అందరికీ తెలుసు. 2014-15లో రూ. 290 కోట్లు కేటాయించుకుంటే, ఈ

దఫా రూ. 419 కోట్లు కేటాయించుకున్నాము. అలాగే ఉస్మానియా సెంటినరీ సెలబ్రేషన్స్‌కి నిధుల కేటాయింపు బడ్జెట్‌లో లేకపోయినా, నిధుల ఖర్చు బాధ్యత ప్రభుత్వానిదని మనవి చేస్తూ, ఇంకా ఏమైనా విశ్వ విద్యాలయాలకు కొరత ఏమైనా ఉంటే సందర్భాన్ని, అవసరాన్ని బట్టి మార్చుకొని నిధులు కేటుయించుకొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

సభ్యులు శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు గారు బంగారు తెలంగాణ అంటే నిర్వచించండి, దానికి డ్యాక్యుమెంట్ ఏమన్నా ఉంటే తెలియజేయండని అడిగారు. తప్పకుండా మా బంగారు తెలంగాణ అనే డ్యాక్యుమెంట్‌ని ప్రాక్టీస్‌లో ఆవిష్కరించబోతున్నాము. అది కాకతీయ మిషన్ రూపంలో కావచ్చు, వాటర్ గ్రిడ్ రూపంలో కావచ్చు, ఆసరా పథకం రూపంలో కావచ్చు ఇలాంటివన్నీ కూడా మా ప్రాక్టీస్‌లోనే ఆవిష్కరించే ప్రయత్నం చేస్తాము. వాటన్నింటినీ కంపైల్ చేసి తెలంగాణ ప్రభుత్వం ఏమి చేయబోతోందో చెప్పేటువంటి ప్రయత్నం తప్పకుండా చేస్తామని మనవి చేస్తున్నాను.

అదేవిధంగా రైతుల పరిహారం గురించి అడిగారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఏ ప్రాక్టీస్‌లో ఉందో, ఎంతైతే చెల్లించారో అది కొనసాగిస్తాము. వేరే వారితో పోల్చుకోవడం అనేది లేదు. అంగన్ వాడీ టీచర్ల విషయం గాని, సర్పంచ్‌ల విషయం గానీ పోల్చుకోవాల్సిన అవసరం లేదు. పర్మనెంట్‌గా రైతుల ఆత్మహత్యలు ఆపడం కోసం మా చర్యలుంటాయి. అవి తగ్గాలని మనసార కోరుకుంటున్నాము. ఎక్కడైనా ఇంకా కొనసాగుతున్న క్రమంలో ప్రభుత్వం ఏమి చేయాలనేది ఆలోచించి తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నాను.

డిఎస్‌సి విషయంలో కొంత రేషనలైజేషన్ చేసుకునేది ఉంది. కేజి నుండి పీజి అనే దానిని కూడా నిర్వచించుకుంటున్నాము. ఇంగ్లీష్ మాధ్యమానికి ఎక్కువ మోజు పెరిగింది, తల్లిదండ్రులు ఎక్కువ ఇష్ట పడుతున్నారు. కాబట్టి, ప్రస్తుతమున్న ఉపాధ్యాయులు కాంపిటీషన్స్‌లో నెగ్గి వచ్చారు. ఇంత గొప్ప క్వాలిటీ ఉన్న ఉపాధ్యాయులు దొరికే ఆస్కారం లేదు. రేషనలైజేషన్ జరిగిన తరువాత తప్పకుండా ఆ రంగంలో కూడా డిఎస్‌సి వేసుకొని ఉద్యోగ నియమాకాలు చేసుకుంటామని మనవి చేసుకుంటున్నాను.

విద్యుత్‌ను ఎలా బ్యాలన్స్ చేస్తారని మాట్లాడడం జరిగింది. నాకున్న జ్ఞానాన్ని బట్టి సాంకేతికంగా పెద్ద అనుభవం లేదు కానీ, దీనిలో ఒక 500మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే స్టేషన్ ఉంది. అలాగే ఈరోజుల్లో అన్నీ నూతన సాంకేతికతలు వచ్చాయి. కాబట్టి, ఉదాహరణకు మనకు 24 వేల మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి జరిగితే దానిలో అవసరాన్ని బట్టి 3/4 వరకు తగ్గించుకునేటువంటి ఆస్కారం ఉంది. 24వేల మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం ఉంటే, ఆర్‌పిఎమ్‌ను మేనేజ్ చేసుకొని దానిని ఆర్పకుండా 6వేల మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసుకునే ఆస్కారం కూడా ఉంటుందని నిపుణులు తెలియజేస్తున్నారు. ఒకవేళ లిఫ్టులు గనుక మొదలైతే 6వేల మెగావాట్ల విద్యుత్తు అవసరం ఉంటుంది. ఆగమాగమై అనాలోచితంగా అర్థం లేకుండా తీసుకున్న నిర్ణయం కాదు. ఈరోజు మనకు 6320మెగావాట్ల విద్యుత్తు అవసరం. కానీ మనదగ్గర 4320మెగావాట్లు ఉంది, ఇంకా రెండువేల మెగావాట్ల విద్యుత్తు కొరత ఉంది. రేపు లిఫ్టులు పని చేస్తే వాటికి ఆరువేల మెగావాట్ల విద్యుత్తు అవసరం అవుతుంది. అది కూడా కలుపుకుంటే మొత్తం దాదాపు 12వేల మెగావాట్ల విద్యుత్తు అవసరం పడుతుంది. 12 వేల పైచిలుకే కాకుండా, ప్రతి సంవత్సరం డిమాండు పెరుగుతోంది. దాదాపు 15 వేల మెగావాట్ల విద్యుత్తు ప్రతి నిత్యం అవసరం వచ్చే ఆస్కారం ఉంది. కాబట్టి, 6 వేల మెగావాట్ల విద్యుత్తుకైనా, 15 వేల మెగావాట్ల విద్యుత్తు అవసరానికైనా ఎక్కడా విద్యుత్తు ఉత్పత్తి ఆగకుండా విద్యుత్తు ఉత్పత్తి చేసుకుంటూ అందరికీ సరిపోయే విధంగా అందిస్తామని తెలియజేస్తున్నాను. అందుకని సభ్యులు విద్యుత్తు సరిపోతుందా, లేదా అనే ప్రశ్న ఉత్పన్నం కాదనే మేము భావిస్తున్నాము.

ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్‌లో రూ.7118.65కోట్లు, నాన్ డివిజబుల్ క్రింద రూ.970.59కోట్లు మొత్తం కలిపి దాదాపుగా రూ.8,088కోట్లు కేటాయించుకున్నాము. అలాగే సన్న బియ్యం విషయంలో కూడా వారు ఆరోగ్యపరమైన విషయాన్ని లేవనెత్తడం జరిగింది. ఖచ్చితంగా కొంత ఇడలు వచ్చే ఆస్కారం ఉంటే ఉండవచ్చు. కానీ, మనందరం తింటున్నది సన్నబియ్యమే. ఎందుకంటే, దంపుడు బియ్యం తిన్నప్పుడు బికాంప్లెక్స్ ఎక్కువగా ఉంటుందని అనుకున్న విషయం మనందరికీ తెలుసు. తవుడులో బికాంప్లెక్స్ ఎక్కువగా ఉంటుందని మనకు తెలుసు. అదేవిధంగా చిన్నపిల్లలకు బికాంప్లెక్ ఎక్కువగా అవసరం కాబట్టి చూడడానికి అందంగా లేకున్నా గానీ, సన్నబియ్యం సేకరణప్పుడు పాలిష్ తక్కువగా ఉన్నటువంటి బియ్యాన్ని సేకరించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ ఒక్కటి పాటిస్తున్నాము గాని, సభ్యులు లేవనెత్తినటువంటి సమస్య మీద కొద్దిగా ఆలోచన చేస్తాను. కానీ, దాని పేరిట సన్నబియ్యం రద్దుచేసుకునేటువంటి పరిస్థితి అయితే ఉత్పన్నం కాదు.

ఏసిడిపి విషయంలో మా మంత్రిగారు చెప్పారు, మీరు నేర్పిన విద్యనే కదా నీరజాక్షఅన్నట్లుగా, అది సత్యం. ఆయా నియోజకవర్గంలో

వారి నోరు నొక్కేటువంటి కార్యక్రమంలో భాగంగా ఒక రాజకీయ పరమైన సంకుచిత ఆలోచనతో చేసినట్లుగా నేను భావిస్తున్నాను. ఇది గొప్ప ఆలోచన అని అనడం లేదు. ఆ నిధులు నాకు నేనుగా అనౌన్స్ చేసే ఆస్కారం లేదు. ఇప్పటికే మీరు రూ.75లక్షలు వాడుకున్నారు. ఇంకా రూ.75లక్షలు ఏవైతే ఉన్నాయో, వాటిని మార్చి 31లోగా ఖర్చు కావాలి కదా, మేము ప్రజలకు ఇవ్వాలి కదా అని ఏదైతే అన్నారో వాటిని కూడా ల్యాప్స్ కాకుండా మా అధికారులకు చెప్పి ఏదైనా అకౌంటులో భద్రపరచమని ఆదేశిస్తాను. గౌరవ ముఖ్యమంత్రి నుండి ఆదేశాలు రాగానే సంబంధిత సభ్యులకు విడుదల చేస్తే ఇప్పుడు కాకపోయినా కూడా రేపైనా ఖర్చు చేసుకునే ఆస్కారం ఉంటుంది. రూ.75లక్షల ప్రపోర్షనేట్ ఏదైతే ఉన్నదో దానిని సబ్మిట్ చేసి పెట్టండి. ఆ నిధులు 31 మార్చి తరువాత కూడా ఉంటవి. వట్టిగా సాంక్షన్ తీసుకుంటే సరిపోతుంది. గ్రౌండ్ కాకపోయినా కూడా గ్రౌండు మార్చి 31వరకు కూడా చేసుకునే ఆస్కారం ఉంటుంది. కాబట్టి దానికి ఏమీ డోకా లేదని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

2.40 మ. శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు ః అధ్యక్షా, remaining proposals 29వ తేదీ లోపు ఇవ్వవచ్చు కదా?

శ్రీ ఈటల రాజేందర్ ః రేపటి లోగా ఇచ్చెయ్యండి. ప్రాణహిత-చేవెళ్ల గురించి గౌరవ సభ్యులు అడిగారు. వ్యాప్కోస్ సంస్థ మొత్తం సర్వే చేసి, ఒక రిపోర్టు ఇచ్చింది. అదే వ్యాప్కోస్ సంస్థని మళ్లీ ఆదేశించాము, ఇంకా దీని కన్నా best method ఏదైనా ఉందా అని. కేంద్రం దీనిని జాతీయప్రాజెక్టుగా గుర్తించే ఆస్కారం లేదు. కేంద్రం పరిస్థితి చూస్తా ఉంటే వాళ్లు ఉన్న Plan Budget నే ఐదు లక్షల డెబ్బై వేల కోట్ల నుంచి నాలుగు లక్షల అరవై వేల కోట్ల కి తగ్గించుకున్నారు. కొన్ని పథకాలనైతే మొత్తం ఎత్తివేసారు. తమకు తెలుసు ఈ రోజు అంగన్‌వాడీల విషయంలో రూ.17,800 కోట్లు ఉంటే ఎనిమిది వేల కోట్ల రూపాయలకు తగ్గించుకున్నారు. Model Schools ఉంటే వాటికి ఒక రూపాయి కూడా పెట్టమని, ఎత్తివేసారు. ఈ పరిస్థితులలో కేంద్రం మీద ఆధారపడేకంటే కూడా దానిమీద లొట్టపిట్ట కోసం నక్క ఆశపడినట్లు కాకుండా, తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుని re-design చేసుకుని, ఎట్లా చెయ్యాలనే విషయంలో ఇప్పటికే ఒక conclusionకి వచ్చాము. సందర్భం వచ్చినప్పుడు తప్పకుండా చెబుతాము. దానికి గతాని కంటే రూ.1700 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టాలని, ఈ బడ్జెట్‌లో పెట్టుకోవడం జరిగింది. కొంత cost తగ్గే ఆస్కారం ఉంది. ఇంకా ఎక్కువ నీళ్లు availabilityకి కూడా ఆస్కారం ఉంది. Re-survey జరుగుతున్నది, ప్రాణహిత చేవెళ్ల మా Priority Project. మీకు అనుమానాలు ఎక్కువ. నర్సన్నా, మాయల ఫకీరు ప్రాణం చిలుకలో ఉన్నట్లుగా, మీ ఆలోచనలు ఎక్కడనుంచి రావాలో అక్కడినుంచి వస్తాయి. మీ ప్రాణం చంద్రబాబు నాయుడు దగ్గర ఉంటుంది. మీ ఆలోచనలు అక్కడే ఉంటాయి. ఈ confusion అంతా అక్కడే ఉంటుంది. తెలంగాణ కళ్లతో చూడండి, తెలంగాణ మెదడుతో ఆలోచించండి. తెలంగాణ contextలో ఆలోచన చెయ్యండి. (సభలో అలజడి ఏర్పడింది).

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి ః అధ్యక్షా, పట్టిసీమ ఎవరినడిగి permission తీసుకున్నారు? ఒక విషయం మాట్లాడేటప్పుడు equal గా మాట్లాడండి. పోలవరం ఎత్తు పెంచే కార్యక్రమం గురించి మీరు ఇంతవరకు statement ఇవ్వలేదు. మా మండలాలు మొత్తం ముంచేసారు. ఢిల్లీ దాకా పొయ్యారు. అసలు పర్మిషనే లేదు. ఖమ్మం సగం జిల్లా మునిగేపోయే పరిస్థితి ఉంది.

శ్రీ ఈటల రాజేందర్ ః అధ్యక్షా, ఇన్ని సార్లు intervention అయితే ఏముంటదన్నా? అల్‌రెడీ మూడు అవుతున్నది.

శ్రీ అరికెల నర్సారెడ్డి ః అధ్యక్షా, ఒకవేళ ప్రభుత్వం తరఫున సుధాకర రెడ్డిగారు రిప్లై ఇస్తానంటే నాకేం అభ్యంతరం లేదు. ఒకవేళ వారు match fixing చేసుకుంటే నాకేం అభ్యంతరం లేదు. నేను అడిగేది ప్రాణహిత చేవెళ్ల ఉంచాలనుకుంటున్నారా, ముంచెయ్యాలనుకుంటున్నారా, అని నేను అడిగితే, దాన్ని తీసుకుపోయి పోలవరంతో ముడిపెడతారు. అసలు దానికి దీనికి ఏమి సంబంధం అధ్యక్షా?

శ్రీ ఈటల రాజేందర్ ః నర్సన్నా, నువ్వు నిజాంబాద్ బిడ్డవే. తెలంగాణ contextలో ఆలోచన చెయ్యి.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిః అధ్యక్షా, వారు ప్రాణహితచేవెళ్ల గురించి పదేపదే అడుగుతున్నారు. మొన్న కూడా వారు మాట్లాడారు. ఈ ప్రాజెక్టు గురించి రాష్ట్రప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉంది. దానికోసం రూ.1510కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఇప్పటికే ఛీఫ్ ఇంజనీర్లతోని, జిల్లా అధికారులతోటి, నాలుగుసార్లు రివ్యూ చేశాం. మన జిల్లాలో 20, 21, 22 మూడు ప్యాకేజీలున్నాయి. Package No. 20. Nearing completion of 21, 22 ప్యాకేజీలలో ఆరువందల ఎకరాల ఫారెస్ట్ లాండ్ involve అయి ఉంది. 450 ఎకరాల పట్టా భూములున్నాయి. వీటి గురించి ఇప్పటికే ఫారెస్టు క్లియరెన్సుకోసం ప్రతిపాదనలు ఢిల్లీకి పంపాము. ఆ అనుమతులు అందినవెంటనే ఎక్కడైతే పనులు మొదలుపెట్టలేదో, అక్కడ పనులు మొదలుపెట్టడం జరుగుతుంది. Forest

clearanceతో నిమిత్తం లేని ప్రాంతాలలో works అయిపోయినయి. Forest మరియు పట్టా లాండ్స్ ఉన్నచోట మటుకు పనులు ఆగి ఉన్నాయి. ఎట్టి పరిస్థితులలో, ఎవరూ, ఏమీ అనుమానపడవలసిన పని లేదు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పూర్తిచేసుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని మనవిచేస్తున్నాను. మన జిల్లాకు రావలసిన మూడు లక్షల ఏభై వేల ఎకరాలు తప్పనిసరిగా సాగులోనికి తీసుకువస్తాము. అంతేకాకుండా ముఖ్యమంత్రిగారు ఇచ్చినటువంటి హామీ కూడా ఒకటి ఉంది. కొంచెం ఆలస్యం కావచ్చునేమో కాని, వెనుకకు పోయే ప్రసక్తి లేదు. నియోజకవర్గానికి లక్ష ఎకరాలు అన్నారు. తప్పనిసరిగా ఆ విధంగా జరుగుతుంది. జరిగి తీరుతుంది. తెలంగాణ సస్యశ్యామలంగా మారుతుంది.

శ్రీ ఈటల రాజేందర్ః అధ్యక్షా, దాని కంటే ఎక్కువ గ్యారెంటీ ఉన్న point ఒకటి చూసారు. అది కాళేశ్వరం దగ్గర ఉంది. ఇటు గోదావరి వచ్చి చేరుతుంది, మానేరు వచ్చి చేరుతుంది, అటు ప్రాణహిత వచ్చి చేరుతుంది. దానికంటే కొంచెం డబ్బు తక్కువ ఖర్చు అయ్యే ఆస్కారం ఉంది కాబట్టి, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ఏదయితే ఉందో, ప్రాణహిత నుండి ఎల్లంపల్లి. అది చాలా ముఖ్యమైనది. దయచేసి అనుమానాలు రేకెత్తించకండి. తెలంగాణ ప్రభుత్వాన్ని శంకించే ప్రయత్నం చెయ్యకండి.

అధ్యక్షా, ఉద్యోగుల పదవీ విరమణ వయసు 58 నుంచి 60 సంవత్సరాల ప్రతిపాదన ఏదీ లేదు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని అడ్డగోలుగా అమ్ముకున్న వాళ్లెవరో మీకు తెలుసు. దానిగురించి ఇప్పుడు మాట్లాడుకుంటే మళ్లీ చర్చ జరుగుతుంది. దయచేసి వద్దు. దుర్మార్గమైన ఆలోచన ఏమిటంటే, ఏదయితే ఒప్పుకున్నారో, అది కూడా ఇవ్వలేదు. ఇరవై రెండు వందల చిల్లర ఏదయితే వారు చెల్లించాలో, అది పే చెయ్యకుండా మనని ముందు మూడువందల చిల్లర పే చెయ్యమంటున్నారు. మనం ఏమంటున్నాం, ముందు నువ్వు ఇరవైరెండు వందల చిల్లర ఇవ్వమంటున్నాము. ఇంతవరకు ఇవ్వలేదు. అయినా, మొన్ననే ఆ మూడు వందల చిల్లర ఏదయితే ఉందో, దానికి గాను పదకొండు వందల కోట్ల పైచిలుకు ఆల్‌రెడీ రిలీజ్ చేసాము. ఇంత పారదర్శకంగా, ఇంత క్విక్‌గా, ఇంత రైతు ఓరియంటెడ్‌గా ఈ ప్రభుత్వం ఎట్లా పనిచేస్తున్నదో ఒకసారి అర్థం చేసుకోమని కోరుతున్నాము. మీరయితే జీవితంలో ఇవ్వకపోదురు. సాధ్యమయ్యేది కాదు. మీకేమో నియమాలు ఎక్కువ, చట్టాలు ఎక్కువ, G.O.లు ఎక్కువ, మాకు మానవత్వం ఎక్కువ. మీకు మాకు తేడా గది. అలాగే రంగన్నగారు అడిగారు. తప్పకుండా కార్మిక వర్గ శ్రేయస్సు కావలసిందే. వారి హక్కులు, జీతభత్యాలు వారి క్షేమం అన్నీ కావలసిందే. వాళ్లందరూ అణగారిన వర్గానికి సంబంధించిన వారు. తెలంగాణ బలహీన వర్గాల ప్రభుత్వం అన్నప్పుడు, నా లాంటి వాడు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు, తప్పకుండా ఆ వర్గానికి కూడా న్యాయం జరిగే ఆస్కారం ఉంటుంది. ఇవ్వాళ Housing విషయంలో రూ. వెయ్యికోట్లు పెట్టుకున్నాము.

ఇది టోకెన్‌గా పెట్టుకున్నాం. Programme launch అయి, అవసరముంటే ఖర్చు కాకుండా ఉన్న శాఖల నుంచి డబ్బుని తీసుకొచ్చి, ఆ కార్యక్రమం చేస్తాము. నిరుద్యోగుల విషయం గాని, గల్ఫ్ బాధితుల విషయంలో వందశాతం వారితో ఏకీభవిస్తున్నాను. కేరళ ప్రభుత్వం ఐదారు కోట్ల రూపాయలతో ఒక నిధి ఏర్పాటు చేసిందని తెలిసింది. ఈ బడ్జెట్‌లో మేము పెట్టకపోయినా, మీకు హామీ ఇస్తున్నాము. ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో positive గా ఉన్నారు. definite గా కొంత amount పెట్టుకుని, దీనిని streamline చేస్తాము. ఈ దొంగ వీసాలు, బ్రోకర్లు మధ్యవర్తులు ఇదంతా కూడా ఆగిపోవాలి. ఇది తెలంగాణ దుఃఖం కాబట్టి, మీతో ఏకీభవిస్తా. ఖచ్చితంగా దానిని పరిష్కరించే ప్రయత్నం చేస్తామని చెప్పి, మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను. దీని పట్ల మీకెంత ఉందో, మాకు కూడా అంత concern ఉంది. జైలులో మగ్గుతున్న వారిని బయటకు తీసుకువస్తాం. దానిపట్ల మన పంచాయతీరాజ్ మంత్రి గారికి ఎక్కువ అవగాహన ఉంది. ఎందుకంటే డబ్బులు కట్టి, బయటకు తీసుకువచ్చారు. ప్రభాకరన్న SETWIN గురించి మాట్లాడారు. డబ్బు కేటాయించబడింది. పోయినసారి రెండున్నర కోట్లు ఉంటే, ఈ సారి అయిదు కోట్లు పెట్టుకున్నాము. సెట్విన్ అంటే ఒక్క బస్సులే కాదు. నైపుణ్యాల అభివృద్ధి పేరు మీద శిక్షణ కూడా ఇస్తుంటారు. గతాని కంటే డబ్బులు పెంచుకున్నాము. చివరగా ఇంకొక మాట చెప్పదలచుకున్నాను. ఎస్సీలకు గాని, ఎస్టీలకుగాని, బీసీలకుగాని, లేదా ఓసీల లో ఉన్న పేదలకు గాని, Skill development is the most important aspect. ఒక expert Plumber, I.T. ఉద్యోగి కంటే మంచిగా సంపాదించే పరిస్థితి ఉంది. Even దుబాయికి పంపేటప్పుడు, ఒక మంచి electrician గా, మంచి AC Mechanic గా, ఒకమంచి Plumber గా, పంపితే ఎట్లా ఉంటుందో తెలుసు కాబట్టి, ఇవ్వాళ మేము దీని మీద గతంలో ఎవరూ చేయని విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో మూడుసార్లు సమావేశం అయినాము. దీనికి మేము ఏమనుకుంటున్నామంటే శిక్షణ ఇవ్వడమే కాదు, ఆ శిక్షణా కాలంలో వారికి జీతం ఇచ్చే ఏర్పాటు

కూడా ఇవ్వాలని ఆలోచిస్తున్నాము. వారికి గౌరవ వేతనంగా నాలుగువేలు, ఐదు వేల రూపాయలు ఇవ్వాలనుకుంటున్నాము. భోజనం, వసతితో పాటు వారికి interest కలగడం కోసం, జీతం కూడా ఇవ్వాలని భావిస్తున్నాము. త్వరలో Center for Good Governance క్రింద first batch start కాబోతున్నది. అట్లనే మిగతా వాటిలో కూడా start చెయ్యబోతున్నాము. నేను ముఖ్యమంత్రిగారి తరఫున, ప్రభుత్వం తరఫున assurance ఇస్తున్నాను. ఈ Scheme కి, అది NAC కావచ్చు, SETWIN కావచ్చు, ఇంకా ఇతరత్రా కావచ్చు, డబ్బులకు కొదువ లేకుండా, Green Channel విధానంలో డబ్బు ఖర్చు పెట్టే బాధ్యత ప్రభుత్వానిది మాత్రమే. అది ఎంత ఖర్చు పెడితే అంత ఫలితమొచ్చే ఆస్కారముంది. ఆ రకంగా అనేక కుటుంబాలు బాగుపడే ఆస్కారముంది కాబట్టి, తప్పకుండా మీరెట్ల ఉన్నారో, ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో ఉంది. ఈ సమస్య పరిష్కారమవుతుందని భావిస్తూ, అధ్యక్షా, ఇప్పటికే మూడు అయింది కాబట్టి, ఇంకా further clarifications కాకుండా, దయచేసి దీనిని unanimous గా సపోర్ట్ చెయ్యాలని కోరుతూ, శలవు తీసుకుంటున్నా జై తెలంగాణ.

بھائی صاحب! 1,000 کروڑ already بجٹ میں رکھے گئے تھے۔ پر خرچ ہونے کے بعد ضرورت پڑے تو دوسری پارٹیوں سے لا کر خرچ کر سکتے ہیں۔ پیسہ دینے کی کوئی بات نہیں ہے۔ یہ آگے جانے کا ہے۔

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet again at 10.00 a.m. on Thursday, the19th March, 2015.

(The House, then adjourned at 2.55p.m. to meet again at 10.00 a.m. on Thursday, the19th March, 2015)

*****

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and printed at the Assembly Press, Public Garden’s, Hyderabad.”**